





# పెన్ పవర్

తెలుగు దిన పత్రిక PEN POWER TELUGU DAILY ప్రశ్నించడం మన హక్కు







సంపుటి : 11 సంచిక : 238 పేజీలు : 12 సంపాదకులు : జి.ఎ.రావు ( ఆనంద్ గంట్యాడ) ప్రచురణ : కాకినాడ సోమవారం 5 మే 2025 వెల : 5/-రూ॥

VOLUME : 11 ISSUE :238 PAGES : 12 EDITOR : G. A. RAO ( ANAND GANTYADA ) PUBLISHED : KAKINADA MON 5 MAY 2025 PRICE : 5/- RS

Simultaneously Published form Kakinada,Visakhapatnam, Ongole Circulated by Srikakulam,Vizianagaram, Eluru,Vijayawada,Guntur, Nelloru,Chittur,YSR Kadapa, Kurnool, Anantapur


## శ్రీ మహంకాళి అమ్మవారికి సారె సమర్పించిన మంత్రి నారా లోకేశ్

- కంఠంరాజ కొండూరు మహంకాళీ ఆలయ పునఃప్రతిష్ఠ ఉత్సవానికి హాజరైన మంత్రి లోకేశ్
- అమ్మవారికి ప్రత్యేక పూజలు... పసుపు, కుంకుమ, గాజులు సమర్పణ
- విఘ్నేశ్వర, సుబ్రహ్మణ్యేశ్వర ఉపాలయాల సందర్శన
- బకింగ్‌హాం కాలువ పరిశీలన, గుర్రపు డెక్క తొలగింపునకు ఆదేశం



**పెన్ పవర్ డెస్క్:**రాష్ట్ర ఐటీ, విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ నేడు మంగళగిరి నియోజకవర్గంలో పర్యటించారు. దుగ్గిరాల మండలం కంఠంరాజ కొండూరు గ్రామంలోని శ్రీ మహంకాళీ అమ్మవారి దేవస్థానం పునఃప్రతిష్ఠ మహోత్సవానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. గ్రామానికి చేరుకున్న మంత్రి లోకేశ్ కు ఆలయ అధికారులు, స్థానిక తెలుగుదేశం పార్టీ నాయకులు మంగళవాయిద్యాలతో స్వాగతం పలికారు. ఈ సందర్భంగా మంత్రి లోకేశ్ తొలుత అమ్మవారిని దర్శించుకుని, ప్రత్యేక పూజలు నిర్వహించారు. అమ్మవారికి పసుపు, కుంకుమ, గాజులు, సారెను సమర్పించారు. అనంతరం ఆలయ అర్చకులు మంత్రికి వేద ఆశీర్వచనాలు అందించి, జ్ఞాపికను బహూకరించారు. ఆలయ ప్రాంగణంలో నూతనంగా ప్రతిష్ఠించిన శ్రీ విఘ్నేశ్వర స్వామి, శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి ఉపాలయాలను కూడా మంత్రి సందర్శించి, అక్కడ ప్రత్యేక పూజలు జరిపారు. మంత్రి రాక సందర్భంగా పెద్ద సంఖ్యలో స్థానిక

వివరాలు 2లో..

# ఏపీలో అకాల వర్ష బీభత్సం...

# ఇద్దరు మృతి







- ఆదివారం ఏపీలో పలుచోట్ల భారీ వర్షాలు, ఈదురుగాలులు
- బాపట్ల జిల్లాలో వేర్వేరు చోట్ల పిడుగుపాటుకు ఇద్దరి మృతి
- విజయవాడ, తిరుపతి సహా అనేక ప్రాంతాల్లో జనజీవనం అస్తవ్యస్తం
- కృష్ణా జిల్లాలో వరి, మొక్కజొన్న, అరటి పంటలకు తీవ్ర నష్టం
- మే 7 వరకు కోస్తా, రాయలసీమలో వర్షాలు కొనసాగుతాయని ఐఎండీ హెచ్చరిక

**పెన్ పవర్ డెస్క్:**ఆంధ్రప్రదేశ్‌లో ఆదివారం అకాల వర్షాలు బీభత్సం సృష్టించాయి. రాష్ట్రంలోని పలు ప్రాంతాల్లో ఈదురుగా లులతో కూడిన కుండపోత వర్షం కురవడంతో జనజీవనం అస్తవ్యస్తమైంది. ఈ ప్రకృతి వైపరీత్యం కారణంగా బాపట్ల జిల్లాలో ఇద్దరు వ్యక్తులు ప్రాణాలు కోల్పోయారు. పంటలకు తీవ్ర నష్టం వాటిల్లడంతో రైతులు ఆందోళన చెందుతున్నారు.

**పిడుగుపాటుకు ఇద్దరి బలి**

బాపట్ల జిల్లాలో వేర్వేరు ప్రాంతాల్లో పిడుగుపాటుకు గురై ఇద్దరు వ్యక్తులు మరణించినట్లు అధికారులు ధృవీకరించారు. ఆకస్మిక వర్షం, ఉరుములతో పాటు పిడుగులు పడటంతో ఈ విషాద ఘటనలు చోటుచేసు కున్నాయి. మృతుల వివరాలు తెలియాల్సి ఉంది.



**విజయవాడ, తిరుపతి అతలాకుతలం**

భారీ వర్షం కారణంగా విజయవాడ నగరం అతలాకుతలమైంది. మొఘల్‌రాజపురం, పటమట వంటి అనేక ప్రాంతాల్లో రోడ్లు జలమయమయ్యాయి. పండిట్ నెహ్రూ బస్ స్టాండ్‌లోకి వరద నీరు చేరడంతో ప్రయాణికులు ఇబ్బందులు పడ్డారు. లోతట్టు ప్రాంతాలు నీట మునిగి, వాహనాల రాకపో కలకు తీవ్ర అంతరాయం ఏర్పడింది. ఇంద్రకీలాద్రి ఘాట్ రోడ్డును అధికారులు ముందుజాగ్రత్త చర్యగా మూసివేశారు. పెనమలూరు, గన్నవరం నియోజకవర్గాల్లోనూ భారీ వర్షం కురిసింది. బలమైన గాలులకు చెట్లు విరిగిపడి, విద్యుత్ స్తంభాలు నేలకొరిగాయి. పలుచోట్ల ట్రాఫిక్ నిలిచిపోయింది.

ప్రముఖ పుణ్యక్షేత్రం తిరుపతిలోనూ భారీ వర్షం, ఈదురుగాలులు విధ్వంసం సృష్టించాయి. పట్టణంలోని అనేక లోతట్టు ప్రాంతాలు, రోడ్లు నీట మునిగాయి. బలమైన గాలులకు చెట్లు, హోర్డింగ్‌లు కూలిపోయాయి.

**పంటలకు తీవ్ర నష్టం**

అకాల వర్షాల కారణంగా కృష్ణా జిల్లాలో పంటలకు అపార నష్టం వాటిల్లింది. ముఖ్యంగా వరి, మొక్కజొన్న, అరటి పంటలు దెబ్బతిన్నాయని రైతులు వాపోతున్నారు. కోతకు సిద్ధంగా ఉన్న పంట నీటిపాలవడంతో అన్నదాతలు తీవ్రంగా నష్టపోయారు. పశ్చిమ గోదావరి జిల్లాలోని భీమవరం, ఏలూరు, కోనసీమ జిల్లాల్లోనూ

వివరాలు 2లో..

## ప్రకాశం జిల్లాలో రోడ్డు ప్రమాదాలు.. ఐదుగురి మృతి



**పెన్ పవర్ డెస్క్:** ప్రకాశం జిల్లాలో దాదాపు ఒకే సమయంలో మూడు రోడ్డు ప్రమాదాలు జరిగాయి. ఈ ఘటనల్లో ఐదుగురు మృతి చెందారు. ఒంగోలు మండలం కొప్పోలు సమీపంలో కోడిగుడ్ల లోడుతో వెళ్తున్న లారీ బోల్తాపడి ముగ్గురు మృతి చెందారు. మృతులను నెల్లూరు జిల్లా గుడిపల్లిపాడుకు చెందిన రమణయ్య (60), బాబు (45), నాగేంద్ర (25)గా గుర్తించారు. బోల్తాపడిన లారీని మరో లారీ ఢీకొనడంతో పలువురికి గాయాలయ్యాయి. ఈ ప్రమాదంతో జాతీయ రహదారిపై

వివరాలు 2లో..

## జమ్మూకశ్మీర్ లో లోయలో పడిన సైనిక వాహనం.. ముగ్గురు జవాన్ల మృతి



- జమ్మూ కశ్మీర్ రాంబన్ జిల్లాలో ప్రమాదం
- అదుపుతప్పి 700 అడుగుల లోయలో పడిన ట్రక్కు
- ఘటనలో ముగ్గురు సైనిక సిబ్బంది అక్కడికక్కడే మృతి
- జాతీయ రహదారి 44పై బ్యాటరీ చష్మా వద్ద దుర్ఘటన

**పెన్ పవర్ డెస్క్:**జమ్మూ కశ్మీర్‌లో తీవ్ర విషాదం చోటుచేసుకుంది. ముగ్గురు సైనిక సిబ్బంది ప్రయాణి స్తున్న ఆర్మీ వాహ నం అదుపుతప్పి లోతైన లోయలో పడిపోవడంతో వారు దుర్మరణం పాలయ్యారు. ఈ దుర్ఘటన రాంబన్ జిల్లాలో ఆదివారం ఉదయం జరిగింది.

వివరాలు 2లో..

## లవ్ జిహాద్ కు పాల్పడేవాళ్లను గుండెల్లోకి గురిపెట్టి కాల్చాలి

- లవ్ జిహాద్' చేస్తే బహిరంగంగా కాల్చివేయాలన్న మంత్రి విశ్వాస్ సారంగ్
- లవ్ జిహాద్' నిందితులకు జీవించే హక్కు లేదని వ్యాఖ్యలు
- వారు భూమికి భారమని వెల్లడి



**పెన్ పవర్ డెస్క్:**లవ్ జిహాద్', మైనర్ బాలికలపై అత్యాచా రాలు వంటి నేరాలకు పాల్పడే వారిని బహిరంగంగా కాల్చి చంపాలని మధ్యప్రదేశ్ క్రీడలు, యువజన వ్యవహారాల శాఖ మంత్రి విశ్వాస్ సారంగ్ సంచలన వ్యా ఖ్యలు చేశారు. రేప్ కేసులో నిందితుడిగా ఉన్న వ్యక్తి పోలీసుల కాల్పుల్లో గాయపడిన ఘటన జరిగిన మరుసటి రోజే మంత్రి ఈ వ్యాఖ్యలు చేయడం గమనార్హం. అంతకుముందు రోజు, అత్యాచారం, బ్లాక్‌మెయిల్ కేసులో నిందితుడైన ఫర్హాన్ ఖాన్ అనే వ్యక్తి పోలీసు కస్టడీ నుంచి తప్పించుకునేందుకు ప్రయత్నించాడు. ఈ క్రమంలో ఓ పోలీస్ అధికారి నుంచి తుపాకీ

వివరాలు 2లో..

## ప్రధాని మోదీతో సమావేశమైన ఎయిర్ చీఫ్ మార్షల్

- ప్రధానితో భారత్ ఎయిర్ చీఫ్ మార్షల్ అమర్‌ప్రీత్ సింగ్ భేటీ
- ఢిల్లీలోని ప్రధానమంత్రి నివాసంలో సమావేశం
- ఉగ్రదాడి తర్వాత సరిహద్దుల్లో ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్న నేపథ్యంలో ఈ భేటీకి ప్రాధాన్యం

**పెన్ పవర్ డెస్క్:** ప్రధాని నరేంద్ర మోదీతో భారత ఎయిర్ చీఫ్ మార్షల్ అమర్‌ప్రీత్ సింగ్ భేటీ అయ్యారు. ఢిల్లీలోని ప్రధా నమంత్రి నివాసంలో ఈ సమావేశం జరిగింది. పహ ల్గామ్ ఉగ్రదాడి తర్వాత సరిహద్దుల్లో ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్న నేపథ్యంలో

వివరాలు 2లో..



## ఏకంగా 15 గంటల పాటు ప్రెస్ మీట్... మాల్దీవుల అధ్యక్షుడి ప్రపంచ రికార్డ్

- శనివారం ప్రపంచ పత్రికా స్వేచ్ఛా దినోత్సవం సందర్భంగా ముయిజ్జు ప్రెస్ మీట్
- గతంలో ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్‌స్కీ పేరిట రికార్డు
- 2019లో 14 గంటల పాటు విలేకరులతో సమావేశమైన జెలెన్ స్కీ
- ఇప్పుడా రికార్డును బ ద్దలు కొట్టిన మాల్దీవుల అధ్యక్షుడు

**పెన్ పవర్ డెస్క్:** ప్రపంచంలోనే అత్యంత సుదీర్ఘ విలేక రుల సమావేశం నిర్వహించిన దేశాధి నేతగా మాల్దీవుల అధ్యక్షుడు మొహ మ్మద్ ముయిజ్జు సరికొత్త రికార్డు సృష్టిం చారు. శనివారం జరిగిన ఈ మారథాన్ సమావేశం దాదాపు 15 గంటల పాటు నిర్విరామంగా కొనసాగింది.

వివరాలు 2లో..



## గుంటూరులోని ఓ లేడీస్ హాస్టల్ బాత్రూంలో సీసీ కెమెరాల కలకలం!

- శ్రీనివాస లేడీస్ హాస్టల్ లో బాత్రూంల వద్ద సీసీ కెమెరాలు ఉన్నాయని విద్యార్థినుల అనుమానం
- రాత్రి వేళల్లో బయటి వ్యక్తులు వస్తున్నారని, భద్రత లేదని ఆరోపణ
- అరండల్‌పేట పోలీసులకు ఫిర్యాదు
- కేసు నమోదు చేసుకుని దర్యాప్తు ప్రారంభించిన పోలీసులు



**పెన్ పవర్ డెస్క్:**గుంటూరు బ్రాడీపేటలో ఉన్న శ్రీనివాస లేడీస్ హాస్టల్‌లో సీసీ కెమెరాల వ్యవహారం కలకలం సృష్టించింది. హాస్టల్‌లోని బాత్రూంల వద్ద రహస్యంగా కెమెరాలు అమర్చారని కొందరు విద్యార్థినులు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. ఈ పరిణామంపై వారు తీవ్ర ఆందోళన చెందుతున్నారు.తమకు హాస్టల్‌లో భద్రత కరువైందని, రాత్రి సమయాల్లో హాస్టల్ ప్రాంగణంలోకి బయటి వ్యక్తులు కూడా వస్తున్నారని విద్యార్థినులు ఆరోపిస్తున్నారు. తమ గోప్యతకు భంగం కలిగేలా బాత్రూంల వద్ద కెమెరాలు

వివరాలు 2లో..

## జగన్ హెలికాప్టర్ ఘటన... 10 మంది వైసీపీ కార్యకర్తల అరెస్ట్



**పెన్ పవర్ డెస్క్:**మాజీ ముఖ్యమంత్రి, వైసీపీ అధినేత వైఎస్ జగన్ గత నెల శ్రీ సత్యసాయి జిల్లా పర్యటన సందర్భంగా చోటుచేసుకున్న హెలికాప్టర్ ధ్వంసం ఘటనకు సంబంధించి 10 మంది వైసీపీ కార్యకర్తలను పోలీసులు తాజాగా అరెస్ట్ చేశారు. అరెస్టయిన వారిలో ఒక స్థానిక వైసీపీ ప్రజాప్రతినిధి కూడా ఉన్నట్లు సమాచారం.పోలీసులు అరెస్ట్ చేసిన నిందితులకు ధర్మవరం ఆసుపత్రిలో వైద్య పరీక్షలు నిర్వహించారు. అనంతరం వారిని మేజిస్ట్రేట్ ముందు హాజరుపరచనున్నారు. ఏప్రిల్ 8న శ్రీ సత్యసాయి జిల్లా రామగిరి మండలంలో ఈ ఘటన జరిగింది. హత్యకు గురైన పార్టీకి చెందిన బీసీ నేత కుటుంబాన్ని పరామర్శించేందుకు జగన్ పాపిరెడ్డిపల్లి గ్రామానికి హెలికాప్టర్‌లో వెళ్లారు. ఆ సమయంలో హెలిప్యాడ్ వద్ద ఏర్పాటు చేసిన బారికేడ్లను తోసుకుని కొందరు

వివరాలు 2లో..

- గత నెల 9న పాపిరెడ్డిపల్లి వచ్చిన జగన్
- జగన్ హెలికాప్టర్ వద్దకు దూసుకువచ్చిన కార్యకర్తలు
- హెలికాప్టర్ ధ్వంసం!
- సీసీటీవీ ఫుటేజ్ ఆధారంగా నిందితులను గుర్తించినట్లు పోలీసుల వెల్లడి

## ఎడిటర్ వ్యూ

# జగన్ కు కష్టాలు మొదలు.. అన్ని రకాలుగా సిద్ధం చేస్తున్నారటగా?

వైసీపీ అధినేత జగన్ కు ఇప్పుడు కష్టాలు మొదలవుతాయి. కూటమి ప్రభుత్వం ఏర్పాటయి ఏడాది పూర్తి కావస్తుండటంతో ఇక జగన్ ను అన్ని రకాలుగా అష్ఠదిగ్భంధనం చేసే పనిలో ఉన్నారు. ఎటూ కదలకుండా కేసులు జగన్ ను చుట్టుముట్టే అవకాశాలు పుష్కలంగా కనిపిస్తున్నాయి. టీడీపీ కార్యకర్తలు ఎప్పటి నుంచో జగన్ అరెస్ట్ కోసం ఎదురు చూస్తున్నారు. తమ అధినేత చంద్రబాబును నాడు స్కిల్ డెవెలెప్ మెంట్ స్కామ్ కేసులో అరెస్ట్ చేసి యాభై రెండు రోజుల పాటు రాజమండ్రి జైలులో ఉంచిన ఘటనను నేటికీ మరిచిపోలేకపోతున్నారు. చిన్నా చితాకా నాయకులను అరెస్ట్ చేసినప్పటికీ, వివిధ కేసులను నమోదు చేసినప్పటికీ వారు శాంతించడం లేదు.

**పెద్ద చేపను పట్టుకోవాలంటూ...**

అసలు పెద్ద చేపను పట్టుకోవాలంటూ సోషల్ మీడియాలో తెలుగు తమ్ముళ్లు ఫైర్ అవుతున్నారు. దీంతో ఒక్కొక్క కేసు కూడా జగన్ మెడకు చుట్టుకునే అవకాశాలున్నాయి. మద్యం స్కామ్ కేసులో కీలక నిందితులు ఇచ్చిన సమాచారం మేరకు జగన్ పై కేసులు నమోదు చేసే అవకాశాలు కనిపిస్తున్నాయి. ఇప్పటికే ఈ కేసులో అరెస్టయిన రాజ్ కసిరెడ్డి ఇచ్చిన వాంగ్మూలంతో పాటు కస్టడీలో ఆయన చెప్పిన విషయాలతో జగన్ పై కేసు నమోదు చేయడానికి సిద్ధమవుతున్నట్లు ప్రచారం జరుగుతుంది. అయితే ఆషామాషీగా కాకుండా పక్కా ఆధారాలతో కేసులు నమోదు చేయాలని పై నుంచి ఆదేశాలు ఉండటంతో అన్నీ ఆధారాలను తీసుకున్న తర్వాత కేసు నమోదు చేసే అవకాశముంది.

**వరస కేసులతో...**

మరొకవైపు గత ప్రభుత్వ హయాంలో జరిగిన ఇసుక దందాపై కూడా పోలీసులు ఆరా తీస్తున్నారు. ఇసుకతో పాటు పక్కా ఇళ్ల నిర్మాణంలో జరిగిన అవకతవకలను కూడా బయటకు తీస్తున్నారు. ఇక విశాఖపట్నంలో పలు చోట్ల భూకబ్జాలకు పాల్పడిన విషయాలపై కూడా కేసులు నమోదయ్యే అవకాశాలున్నాయి. వీటన్నింటికీ సూత్రధారి జగన్ అని పోలీసు వర్గాలు అనుమానిస్తున్నాయి. జగన్ ను అరెస్ట్ చేయాలంటే ఒక్క కేసుతో సరిపెట్టడం కంటే వరస కేసులు నమోదు చేస్తూ జైలులో నుంచి బయటకు రానివ్వకుండా చేయాలన్న ఆలోచనలో ఉండి అన్ని కేసులను కూలంకషంగా శోధించి అందుకు సంబంధించిన ఆధారాలను పకడ్బందీగా సేకరిస్తున్న పోలీసులు త్వరలోనే కేసు నమోదు చేయాలన్న ఉద్దేశ్యంతో ఉన్నట్లు తెలిసింది.

**అందుకే ఇన్ ఛార్జుల సమావేశంలో...**

రాజధాని అమరావతి నిర్మాణ పనులు ప్రారంభమయ్యే వరకూ వేచి ఉన్న పోలీసులు ఇప్పుడు కేసుల విషయంలో మరింత వేగం పెంచారు. లిక్కర్ స్కామ్ తో పాటు శాండ్ స్కామ్, బియ్యం అక్రమ రవాణా, భూ కబ్జాలు ఇలా అన్ని వైపుల నుంచి కార్నర్ చేసేలా నరుక్కుంటూ వస్తున్నారు. జగన్ కు కూడా ఈ సంకేతాలు అందడంతోనే ఇటీవల జరిగిన జిల్లా ఇన్ ఛార్జి సమావేశాల్లో ఫ్రీ హ్యాండ్ ఇచ్చారంటున్నారు. వారి ముందు క్యాలెండర్ కూడా పెట్టారంటున్నారు. బూత్ లెవెల్ లో నియామకాలు చేపట్టేందుకు కూడా డెడ్ లైన్ పెట్టారని, తాను బయట ఉండే అవకాశంలేదని తెలుసుకుని జగన్ ఈ రకమైన డెసిషన్ తీసుకున్నారని పార్టీ వర్గాలే చెబుతున్నాయి. మరి ఏం జరుగుతుందన్నది చూడాలి.

# జగన్ హెలికాప్టర్ ఘటన...
# 10 మంది వైసీపీ కార్యకర్తల అరెస్ట్

- మొదటి పేజీ తరువాయి

కార్యకర్తలు హెలికాప్టర్ వద్దకు దూసుకువచ్చారు. ఈ క్రమంలో జరిగిన తోపులాటలో హెలికాప్టర్ విండ్‌షీల్డ్ (ముందు అద్దం) దెబ్బతిన్నట్లు అప్పట్లో వార్తలు వచ్చాయి. ఈ పరిణామంతో జగన్ తన పర్యటనను ముగించుకుని రోడ్డు మార్గంలో బెంగళూరుకు తిరిగి వెళ్లాల్సి వచ్చింది. ఈ ఘటనపై విచారణ చేపట్టిన పోలీసులు, సీసీటీవీ ఫుటేజీలను పరిశీలించి మొత్తం 19 మందిని గుర్తించినట్లు తెలిపారు. వీరిలో 10 మందిని అరెస్ట్ చేయగా, మిగిలిన వారి కోసం బెంగళూరు, విజయవాడ, హైదరాబాద్‌లకు ప్రత్యేక పోలీసు బృందాలను పంపినట్లు వెల్లడించారు. ఘటనపై లోతుగా దర్యాప్తు చేసిన పోలీసులు, హెలికాప్టర్ పైలట్, కో-పైలట్‌లను ఏప్రిల్ 16న విచారణకు పిలిపించి వారి వాంగ్మూలాలను నమోదు చేశారు. హెలికాప్టర్ ప్రయాణానికి సురక్షితం కానప్పుడు తిరిగి ఎలా వెళ్లారని వారిని ప్రశ్నించినట్లు సమాచారం. కర్ణాటకకు చెందిన ఓ ప్రైవేట్ సంస్థకు చెందిన ఈ హెలికాప్టర్ అద్దం నిజంగా పగిలిందా అనే దానిపై పోలీసులకు ముందు నుంచి కొన్ని సందేహాలున్నట్లు తెలిసింది.

**వైఫల్యాన్ని కప్పిపుచ్చుకునేందుకు తప్పుడు కేసులు: శివశంకర్ రెడ్డి**

మరోవైపు, జెడ్-ప్లస్ కేటగిరి భద్రత ఉన్న మాజీ ముఖ్యమంత్రికి సరైన భద్రత కల్పించడంలో ప్రభుత్వం విఫలమైందని, ఆ వైఫల్యాన్ని కప్పిపుచ్చుకునేందుకే తమ పార్టీ కార్యకర్తలపై తప్పుడు కేసులు బనాయించి, అక్రమంగా అరెస్టులు చేస్తున్నారని వైసీపీ తీవ్రంగా ఆరోపించింది. వైసీపీ అధికార ప్రతినిధి పుట్టా శివ శంకర్ రెడ్డి మాట్లాడుతూ.. పోలీసులను అడ్డం పెట్టుకుని ప్రభుత్వం కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతోందని విమర్శించారు.

రాప్తాడు మాజీ ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాశ్ రెడ్డి, ఆయన సోదరుడిపై తప్పుడు అభియోగాలతో కేసులు నమోదు చేశారని, వారి అనుచరులను విచక్షణారహితంగా అరెస్ట్ చేస్తున్నారని ఆయన ఆరోపించారు. "హెలికాప్టర్ దెబ్బతిని జగన్ రోడ్డు మార్గంలో వెళ్లాల్సి వచ్చినప్పుడే పోలీసుల వైఫల్యం స్పష్టంగా కనిపించింది. దాన్ని కప్పిపుచ్చుకునేందుకే ప్రకాశ్ రెడ్డి, ఆయన సోదరుడు జనాలను రెచ్చగొట్టారంటూ తప్పుడు కేసులు పెట్టారు. ఇప్పుడు రాప్తాడు నియోజకవర్గంలో ఆయన అనుచరులను అదుపులోకి తీసుకుంటున్నారు" అని శివ శంకర్ రెడ్డి అన్నారు.

# ప్రధాని మోదీతో సమావేశమైన ఎయిర్ చీఫ్ మార్షల్

- మొదటి పేజీ తరువాయి

ఈ సమావేశం ప్రాధాన్యం సంతరించుకుంది. ఇక, ఉగ్రదాడి అనంతరం దాయాది దేశాన్ని భారత్ అన్ని వైపుల నుంచి దిగ్భంధనం చేస్తున్న విషయం తెలిసిందే. విడతల వారీగా తీసుకుంటున్న పలు నిర్ణయాలతో పాక్‌ను ఉక్కిరి బిక్కిరి చేస్తోంది. దీంతో భారత్ ఎప్పుడు దాడి చేస్తోందనని పాక్ వణికిపోతోంది. మరోవైపు, భారత్ చర్యలపై ప్రధాని మోదీ వరుసగా ఉన్నతాధికారులతో సమీక్ష నిర్వహిస్తున్నారు. అందులో భాగంగా భారత్ ఎయిర్ చీఫ్ మార్షల్‌తో భేటీ అయ్యారు. శనివారం నాడు నేవీ చీఫ్ అడ్మిరల్ దినేష్ కే త్రిపాఠితో కూడా మోదీ సమావేశమైన విషయం తెలిసిందే.

అలాగే ఉగ్రదాడి నేపథ్యంలోనే భద్రతా వ్యవహారాల కేబినెట్ కమిటీ భేటీ కూడా జరిగింది. ఉగ్రవాదులపై చర్యలు తీసుకునేందుకు త్రివిధ దళాలకు ఈ భేటీలో కేంద్రం పూర్తి స్వేచ్ఛను ఇచ్చింది. ఇక శుక్రవారం నాడు యుద్ధ సన్నద్ధతలో భాగంగా ఉత్తరప్రదేశ్‌లోని గంగా ఎక్స్‌ప్రెస్‌వేపై వాయుసేన యుద్ధ విమానాల ల్యాండింగ్, టేకాఫ్ విన్యాసాలను నిర్వహించింది.

# లవ్ జిహాద్ కు పాల్పడేవాళ్లను గుండెల్లోకి గురిపెట్టి కాల్చాలి

- మొదటి పేజీ తరువాయి

లాక్కునే ప్రయత్నం చేయగా జరిగిన పెనుగులాటలో అతడి కాలికి బుల్లెట్ గాయమైంది. ప్రస్తుతం అతడు ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు. ఈ ఘటనపై స్పందిస్తూ మంత్రి సారంగ్ తీవ్ర వ్యాఖ్యలు చేశారు. "వాళ్లు అతడిని కాలిలో ఎందుకు కాల్చారు? గుండెల్లో గురిపెట్టి కాల్చాల్సింది. అలాంటి వాళ్లకు జీవించే హక్కు లేదు" అని ఆయన అన్నారు. "లవ్ జిహాద్ వంటి నీచమైన పనులకు పాల్పడేవారికి, మైనర్ బాలికలపై అత్యాచారాలు చేసేవారికి ఈ దేశంలో లేదా రాష్ట్రంలో జీవించే హక్కు లేదు. వాళ్లు ఈ భూమికి భారం. ఇలాంటి దుండగులను క్షమించబోమని స్పష్టమైన సందేశం ఇవ్వాలి. వారిని బహిరంగంగా కాల్చి హతమార్చాలి" అని సారంగ్ వ్యాఖ్యానించారు.

# శ్రీ మహంకాళి అమ్మవారికి సారె సమర్పించిన మంత్రి నారా లోకేశ్

- మొదటి పేజీ తరువాయి

ప్రజలు, భక్తులు ఆలయానికి తరలివచ్చారు. ఈ కార్యక్రమంలో శాసనమండలి చీఫ్ విప్ పంచుమర్తి అనూరాధ, పద్మశాలీ వెల్ఫేర్ అండ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ఛైర్మన్ నందం అబద్దయ్య, టీటీడీ బోర్డు సభ్యురాలు తమ్మిశెట్టి జానకీదేవి, టీడీపీ గుంటూరు పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి పోతినేని శ్రీనివాసరావు, దుగ్గిరాల టీడీపీ మండల అధ్యక్షురాలు కేసమనేని అనిత తదితరులు పాల్గొన్నారు. ఆలయ కార్యక్రమాన్ని ముగించుకుని మంగళగిరికి తిరుగు పయనమైన మంత్రి లోకేశ్, మార్గమధ్యంలో కాజ-చినవడ్లపూడి మధ్య ఉన్న బకింగ్‌హాం

కాలువను పరిశీలించారు. కాలువలో గుర్రపు డెక్క భారీగా పేరుకుపోయి ఉండటాన్ని ఆయన గమనించారు. త్వరలో వర్షాకాలం ప్రారంభం కానున్న నేపథ్యంలో, రైతులకు నీటి ప్రవాహానికి ఎలాంటి ఆటంకం కలగకుండా ఉండేందుకు తక్షణమే గుర్రపు డెక్కను పూర్తిగా తొలగించేందుకు అవసరమైన చర్యలు చేపట్టాలని సంబంధిత అధికారులను మంత్రి లోకేష్ ఆదేశించారు.

# ఏపీలో అకాల వర్ష బీభత్సం... ఇద్దరు మృతి

- మొదటి పేజీ తరువాయి

వర్షాలు, గాలుల కారణంగా చెట్లు, విద్యుత్ టవర్లు దెబ్బతిన్నాయి.

**అధికారులు అప్రమత్తం**

ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ జి. లక్ష్మీశ వర్ష ప్రభావిత ప్రాంతాల్లో పర్యటించారు. కూలిన చెట్లను తొలగించి, నిలిచిన నీటిని బయటకు పంపేందుకు తక్షణ చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. మరోవైపు, రాష్ట్ర గృహనిర్మాణ, సమాచార శాఖ మంత్రి కె. పార్థసారథి ఆదివారం అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా పరిస్థితిని సమీక్షించారు. అకాల వర్షాల నేపథ్యంలో అప్రమత్తంగా ఉండాలని, తాగునీరు, విద్యుత్ సరఫరాలో అంతరాయాలు లేకుండా చూడాలని సూచించారు. నూజివీడు నియోజకవర్గంలో మామిడి, ఇతర ఉద్యాన పంటలకు జరిగిన నష్టంపై నివేదిక ఇవ్వాలని అధికారులను ఆదేశించారు. వివిధ శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి, ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా చూడాలని మంత్రి స్పష్టం చేశారు.

**వాతావరణ శాఖ హెచ్చరిక**

రానున్న మూడు రోజుల పాటు (మే 7 వరకు) ఉత్తర, దక్షిణ కోస్తా ఆంధ్ర, యానాం, రాయలసీమ ప్రాంతాల్లో ఉరుములు, మెరుపులతో పాటు బలమైన ఈదురుగాలులతో కూడిన వర్షాలు కురిసే అవకాశం ఉందని అమరావతి వాతావరణ కేంద్రం (ఐఎండీ) హెచ్చరించింది. ప్రజలు, అధికారులు అప్రమత్తంగా ఉండాలని సూచించింది. గత కొన్ని రోజులుగా తీవ్రమైన ఎండలతో అల్లాడుతున్న ప్రజలకు ఈ వర్షాలు కొంత ఉపశమనం కలిగించినప్పటికీ, ఆస్తి, పంట నష్టం ఆందోళన కలిగిస్తోంది.

# ఏకంగా 15 గంటల పాటు ప్రెస్ మీట్...
# మాల్దీవుల అధ్యక్షుడి ప్రపంచ రికార్డ్

- మొదటి పేజీ తరువాయి

ఈ అరుదైన ఘనత సాధించిన తొలి ప్రపంచ నేతగా ఆయన నిలిచారు. శనివారం ఉదయం 10 గంటలకు ప్రారంభమైన ఈ సమావేశం, మధ్యలో ప్రార్థనల కోసం స్వల్ప విరామాలు మినహా ఏకధాటిగా సాగిందని అధ్యక్ష కార్యాలయ వర్గాలు తెలిపాయి. మొత్తం 14 గంటల 54 నిమిషాల పాటు అధ్యక్షుడు ముయిజ్జు విలేకరులతో మాట్లాడారని వారు పేర్కొన్నారు. ప్రపంచ పత్రికా స్వేచ్ఛా దినోత్సవాన్ని పురస్కరించుకుని ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసినట్లు వెల్లడించారు. ఈ సుదీర్ఘ సమయంలో ఎక్కువ భాగం అధ్యక్షుడు వివిధ మీడియా సంస్థల ప్రతినిధులు అడిగిన ప్రశ్నలకు ఓపికగా సమాధానాలు ఇచ్చారని అధికారిక వర్గాలు వివరించాయి. ఈ మారథాన్ ప్రెస్ కాన్ఫరెన్స్‌తో, గతంలో ఉక్రెయిన్ అధ్యక్షుడు వొలొదిమిర్ జెలెన్‌స్కీ పేరిట ఉన్న రికార్డును ముయిజ్జు అధిగమించినట్లు మాల్దీవుల అధ్యక్ష కార్యాలయం అధికారికంగా ప్రకటించింది. 2019 అక్టోబర్‌లో జెలెన్‌స్కీ ఏకంగా 14 గంటల పాటు విలేకరులతో సమావేశమై అప్పటి ప్రపంచ రికార్డును నెలకొల్పారు. ఇప్పుడు ముయిజ్జు ఆ రికార్డును తిరగరాశారు.

మాల్దీవుల అధ్యక్షులు ఇలాంటి వినూత్న కార్యక్రమాలతో ప్రపంచ దృష్టిని ఆకర్షించడం ఇదే మొదటిసారి కాదు. 2009లో అప్పటి అధ్యక్షుడు మొహమ్మద్ నషీద్, గ్లోబల్ వార్మింగ్ వల్ల సముద్ర మట్టాలు పెరిగి తమ దేశానికి పొంచి ఉన్న ముప్పును ప్రపంచానికి తెలియజేసేందుకు హిందూ మహాసముద్రం అడుగున మంత్రివర్గ సమావేశం నిర్వహించి సంచలనం సృష్టించారు. తాజాగా ముయిజ్జు సుదీర్ఘ ప్రెస్ మీట్‌తో మరోసారి మాల్దీవులు వార్తల్లో నిలిచాయి.

# గుంటూరులోని ఓ లేడీస్ హాస్టల్ బాత్రూంలో సీసీ కెమెరాల కలకలం!

- మొదటి పేజీ తరువాయి

ఏర్పాటు చేశారనే అనుమానంతో పాటు, రాత్రిపూట అపరిచిత వ్యక్తుల సంచారం తమను మరింత భయభ్రాంతులకు గురిచేస్తోందని వారు వాపోతున్నారు. ఈ సమస్యలపై సమగ్ర విచారణ జరపాలని కోరుతూ విద్యార్థినులు అరండల్‌పేట పోలీసులకు అధికారికంగా ఫిర్యాదు చేశారు. హాస్టల్‌లో నెలకొన్న అభద్రతా భావాన్ని తమ ఫిర్యాదులో వారు స్పష్టంగా పేర్కొన్నారు. విద్యార్థినుల నుంచి ఫిర్యాదు స్వీకరించిన అరండల్‌పేట పోలీసులు వెంటనే రంగంలోకి దిగారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసుకుని విచారణ ప్రారంభించారు. ఆరోపణల నేపథ్యంలో హాస్టల్ యాజమాన్యాన్ని పోలీసులు ప్రశ్నిస్తున్నారు. బాత్రూంల వద్ద నిజంగానే కెమెరాలు ఉన్నాయా? రాత్రి వేళల్లో బయటి వ్యక్తులు వస్తున్నారన్న ఆరోపణల్లో వాస్తవమెంత? అనే కోణాల్లో దర్యాప్తు కొనసాగిస్తున్నారు. ఈ సంఘటనతో హాస్టల్‌లోని ఇతర విద్యార్థినులు, వారి తల్లిదండ్రులలో ఆందోళన నెలకొంది

# జమ్మూకశ్మీర్ లో లోయలో పడిన సైనిక వాహనం.. ముగ్గురు జవాన్ల మృతి

- మొదటి పేజీ తరువాయి

అధికారులు తెలిపిన వివరాల ప్రకారం, జమ్మూ నుంచి శ్రీనగర్‌కు వెళుతున్న సైనిక కాన్వాయ్‌లోని ఒక ట్రక్కు, జాతీయ రహదారి 44పై ప్రయాణిస్తోంది. ఉదయం సుమారు 11:30 గంటల సమయంలో బ్యాటరీ చష్మా సమీపంలోకి రాగానే డ్రైవర్ వాహనంపై నియంత్రణ కోల్పోయాడు. దీంతో ట్రక్కు రోడ్డు పక్కనే ఉన్న దాదాపు 700 అడుగుల లోతైన లోయలోకి దూసుకెళ్లింది. సమాచారం అందుకున్న వెంటనే సైన్యం, స్థానిక పోలీసులు, రాష్ట్ర విపత్తు ప్రతిస్పందన దళం (%వాణ=ఖీ%) బృందాలు, స్థానిక వాలంటీర్లు హుటాహుటిన ఘటనా స్థలానికి చేరుకుని సంయుక్తంగా సహాయక చర్యలు చేపట్టారు. అయితే, లోయలో పడిన వాహనంలో ఉన్న ముగ్గురు సైనికులు అప్పటికే మరణించినట్లు గుర్తించారు. ప్రమాద తీవ్రతకు వాహనం పూర్తిగా నుజ్జునుజ్జయినట్లు అధికారులు తెలిపారు.

మరణించిన వారిని సిపాయిలు అమిత్ కుమార్, సుజీత్ కుమార్, మన్ బహదూర్‌గా గుర్తించారు. వారి మృతదేహాలను లోయ నుంచి వెలికితీసే ప్రక్రియ కొనసాగుతోందని అధికారులు పేర్కొన్నారు. ఇటీవలి కాలంలో జమ్మూ కశ్మీర్‌లోని ఈ ప్రాంతంలో ఇలాంటి ప్రమాదాలు జరగడం ఆందోళన కలిగిస్తోంది. గత మార్చి నెలలో కూడా రాంబన్, రియాసి జిల్లాల్లో వేర్వేరు ఘటనల్లో వాహనాలు లోయల్లో పడి పలువురు ప్రాణాలు కోల్పోయిన విషయం తెలిసిందే.

# ప్రకాశం జిల్లాలో రోడ్డు ప్రమాదాలు.. ఐదుగురి మృతి

- మొదటి పేజీ తరువాయి

ట్రాఫిక్ నిలిచిపోయింది. ఆ ట్రాఫిక్‌లో ఆగి ఉన్న కారును వెనక నుంచి మరో లారీ ఢీకొంది. ఈ ప్రమాదంలో కారు నుజ్జునుజ్జు కాగా.. అందులో ప్రయాణిస్తున్న పావని (25), కౌశిక్(14) మృతి చెందారు. వీరు గుంటూరు జిల్లా నుంచి తిరుమలకు వెళ్తున్నట్లుగా గుర్తించారు.

# హడలిపోతున్న దాయాది దేశం... భారత వాయుసేన దాడి చేస్తుందేమోనన్న పాక్ మంత్రి

పహల్గామ్ టెర్రర్ అటాక్ తర్వాత భారత్ తమపై ఏ క్షణంలో ప్రతీకార దాడులు చేస్తుందోనన్న భయం పాకిస్థాన్ నేతల్లో కనిపిస్తోంది. గత కొన్నిరోజులుగా పాక్ మంత్రులు, మాజీ మంత్రులు, ఇతర నేతలు చేస్తున్న వ్యాఖ్యలే అందుకు నిదర్శనం. భారత్ తమపై 36 గంటల్లో దాడి చేయనుందంటూ కొద్ది రోజుల క్రితం తీవ్ర ఆందోళన వ్యక్తం చేసిన పాకిస్థాన్ రక్షణ మంత్రి ఖవాజా ఆసిఫ్, తాజాగా మరోసారి అలాంటి వ్యాఖ్యలు చేశారు. ఆ గడువు ముగిసి నాలుగు రోజులు గడిచినా భారత్ నుంచి ఎటువంటి స్పందన లేకపోవడంతో, ఆయన ఇప్పుడు కొత్త వాదనలను తెరపైకి తెచ్చారు. భారత్ వాయుసేన తమపై దాడి చేసే అవకాశాలున్నాయని తాజాగా అంచనా వేశారు. పాకిస్థాన్‌కు చెందిన ఏఆర్‌వై న్యూస్ ఛానెల్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూలో ఖవాజా ఆసిఫ్ ఈ వ్యాఖ్యలు చేశారు. తమ గగనతలంలోకి ప్రవేశించేందుకు ప్రయత్నించిన భారత రఫేల్ యుద్ధ విమానాలను తమ వాయుసేన విజయవంతంగా అడ్డుకుందని చెప్పుకొచ్చారు. అయితే, ఈ ఘటన ఎప్పుడు, ఎక్కడ జరిగిందనే వివరాలను ఆయన వెల్లడించలేదు. మరోవైపు, జియో న్యూస్ ఛానెల్‌తో మాట్లాడుతూ ఖవాజా ఆసిఫ్ మరింత తీవ్ర స్వరంతో హెచ్చరికలు జారీ చేశారు. సింధు నదిపై భారత్ ఏదైనా నిర్మాణం చేపట్టడానికి ప్రయత్నిస్తే, దానిని దాడి చేసి కూల్చివేస్తామని ఆయన బెదిరించారు. భారత్ అలాంటి ప్రయత్నాలు చేయడమే దురాక్రమణగా పరిగణిస్తామని పేర్కొన్నారు. "దౌర్జన్యం అంటే కేవలం తూటాలు పేల్చడం మాత్రమే కాదు, నీటిని ఆపడం, మళ్లించడం వంటివి కూడా దౌర్జన్యమే. అదే జరిగితే పాకిస్థాన్ ఆకలి చావులను చూడాల్సి వస్తుంది. వారు (భారత్) ఏదైనా నిర్మాణానికి ప్రయత్నిస్తే, పాక్ దానిని కూల్చేస్తుంది" అంటూ ఆసిఫ్ తీవ్ర వ్యాఖ్యలు చేశారు.

కాలక్రమేణా భారత్‌తో ఘర్షణలు పెరిగే అవకాశాలే ఎక్కువగా ఉన్నాయని, తగ్గే సూచనలు కనిపించడం లేదని ఆయన అభిప్రాయపడ్డారు. ఇరు దేశాల మధ్య నెలకొన్న ఉద్రిక్త పరిస్థితులను చక్కదిద్దేందుకు పలు దేశాలు ప్రయత్నాలు చేస్తున్నాయని కూడా ఆయన తెలిపారు.

# రామవరంలో ఘనంగా భగీరథ మహర్షి జయంతి



**జగ్గంపేట, పెన్ పవర్, మే 4:** జగ్గంపేట మండలం రామవరం గ్రామంలో శ్రీశ్రీశ్రీ భగీరథ మహర్షి జయంతి నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జగ్గంపేట నియోజకవర్గం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ తోట నరసింహం పాల్గొని భగీరథునికి పూలమాలలు వేసి పూజలు నిర్వహించారు. భగీరథుని యొక్క గొప్పతనాన్ని వివరించారు. అనంతరం కేక్ కట్ చేశారు. ఈ కార్యక్రమంలో జగ్గంపేట మండల వైసిపి అధ్యక్షులు రావుల గణేష్ రాజా, జగ్గంపేట నియోజకవర్గం కార్మిక విభాగం అధ్యక్షులు గుర్రం మహాలక్ష్మి (అబ్బ), జగ్గంపేట నియోజకవర్గం పబ్లిసిటీ విభాగం జాయింట్ సెక్రెటరీ రామకుర్తి జగాలు, భూమాడి గణపతి , సప్ప రఘు , జగ్గంపేట టౌన్ అధ్యక్షులు కాపవరపు ప్రసాద్ , రావుల స్వామి, కార్యకర్తలు పాల్గొన్నారు.

పెన్ పవర్
ఉభయ గోదావరి
కాకినాడ । డా॥ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ । తూర్పు గోదావరి । పశ్చిమ గోదావరి । ఏలూరు

# వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో కోతలు
# కోసిన ధాన్యాన్ని మిల్లులకు తరలించాలి



జిల్లా కలెక్టర్ పి.ప్రశాంతి

రాజమహేంద్రవరం, పెన్ పవర్, స్టాఫ్ రిపోర్టర్, మే 4: అకాల వర్షాలు, వాతావరణ శాఖ హెచ్చరికలు నేపథ్యంలో కోతలు పూర్తి చేసిన ధాన్యం సేకరణ విషయంలో అత్యంత జాగ్రత్తగా వ్యవహరించాల్సి ఉంటుందని జిల్లా కలెక్టర్ పి.ప్రశాంతి స్పష్టం చేశారు.

ఆదివారం జిల్లా, డివిజన్, మండల స్థాయి అధికారులతో రబీ సీజన్ ధాన్యం కొనుగోలుపై టెలి కాన్ఫరెన్స్ నిర్వహించారు. స్థానికంగా నీట్ పరీక్షలు కేంద్రాలను తనిఖీ చేసే క్రమంలో క్షేత్ర స్థాయి అధికారులు, సిబ్బందితో టెలి కాన్ఫరెన్స్ నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ పి.ప్రశాంతి మాట్లాడుతూ, జిల్లాలో 216 రైతు సేవా కేంద్రాల ద్వారా ప్రస్తుత రబీ సీజన్లో 2 లక్షల 50 వేల మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరణ చేయాలనే లక్ష్యంలో ఇప్పటి 2,63,076 మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరణ పూర్తి చేసి, లక్ష్యాలను అధిగమించడం జరిగిందన్నారు. జిల్లాలో ఇప్పటి వరకు 2,79,689 మెట్రిక్ టన్నుల ధాన్యం కోతలు పూర్తి చెయ్యడం జరిగిందన్నారు. ఇంకా కోతలు పూర్తి చేసిన వాటిలో 16,613 మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేయాలని, ప్రస్తుతం వర్షాలు కురిసే అవకాశం దృష్ట్యా తగిన సూచనలు ఇవ్వడం, మిల్లులకు తరలించడంపై దృష్టి పెట్టాల్సి ఉంటుందన్నారు. గోదావరి పరివాహక నదీ తీరంలో తగిన జాగ్రత్తలు తీసుకోవాలి అన్నారు. ప్రమాదకర హోర్డింగులు విషయంలో, తక్కువ ఎత్తులో ఉన్న విద్యుత్ లైన్స్ విషయంలో ఎటువంటి ప్రమాదాలు జరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ పి ప్రశాంతి పేర్కొన్నారు. వర్షాలు, ఈదురు గాలులు వీస్తున్న నేపథ్యంలో ఎటువంటి ప్రమాదాలు జరగకుండా జాగ్రత్తలు తీసుకోవాల్సిన అవసరం ఉందని కలెక్టర్ పి.ప్రశాంతి పేర్కొన్నారు. నగరంలో, మునిసిపల్ పరిధిలో, మండల కేంద్రాల్లో భారీ హోర్డింగ్ విషయంలో వాటి సురక్షిత, పటిష్టత విషయంలో తనిఖీలు చేయాలన్నారు. సరైన నిర్వహణ, పటిష్టత లేని వాటిని తొలగించే క్రమంలో సంయమనంతో వ్యవహరించాల్సి ఉంటుందని స్పష్టం చేశారు. నిర్దేశించిన స్నాన ఘట్టాలలో స్నానాలు చేయడం కోసం మాత్రమే అనుమతించాలని, ప్రమాద ఘటనలు నేపథ్యంలో తగిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఆయా ప్రాంతాల్లో హెచ్చరికలతో కూడిన ఫ్లెక్సీలు ఏర్పాటు చేయాలన్నారు. గోదావరీ తీరంలో ఉన్న గ్రామ రెవెన్యూ అధికారులు, గ్రామ పంచాయతీ కార్యదర్శి పూర్తి అప్రమత్తంగా ఉండాలని స్పష్టం చేశారు. ఇటీవల గోదావరి నదిలో మునిగి మరణాలు సంభవించడం దురదృష్టకరమన్నారు. అటువంటి ఘటనలు పునరావృత్తం కాకుండా చూడాలన్నారు. అందుకు సంబంధించి బాధ్యత వహించాల్సి ఉంటుందని స్పష్టం చేశారు. ఈ సమావేశంలో జిల్లా జాయింట్ కలెక్టర్, ఆర్డీవోలు జిల్లా అధికారులు, తహసిల్దారులు, మండల అభివృద్ధి అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## కిమ్స్ ప్రాంగణం లో గల శ్రీవేంకటేశ్వరస్వామి వారి దేవాలయంలో దశమ వార్షిక బ్రహ్మోత్సవములు




**స్టాఫ్ రిపోర్టర్, పెన్ పవర్, అమలాపురం, మే 4 :**కిమ్స్ వైద్య కళాశాల ప్రాంగణంలో గల శ్రీదేవి, భూదేవి సమేత శ్రీవేంకటేశ్వర స్వామి వారి దేవాలయంలో మూడు రోజుల పాటు జరుగుతున్న దశమ వార్షిక బ్రహ్మోత్సవములలో భాగంగా మూడవ రోజు అనగా మే నెల 4 వ తేదీ ఆది వారం ఉదయం ఉదయం సుదర్శన హోమమం, పూర్ణాహుతి, చక్ర స్నానం కార్యక్రమాలు జరిగాయి .. మధ్యాహ్నం 3 గంటలకు స్వామి వారి గ్రామోత్సవం అత్యంత వైభవంగా జరిగింది. ఈ గ్రామోత్సవంలో పలువురు భక్తులు పాల్గొని జయప్రదం చేశారు. సాయంత్రం 5 గంటలకు పర్యంక శయనోత్సవం, ఆశీర్వచనం, పండిత సత్కారం, నీరాజనం, మంత్రపుష్పం మరియు తీర్థ ప్రసాద వితరణ జరిగాయి.

ఈ బ్రహ్మోత్సవాలలో అత్యంత భక్తి శ్రద్దలతో పాల్గొని జయప్రదం చేసిన స్థానిక భక్త జనులను మరియు కిమ్స్ సిబ్బందిని కిమ్స్ ఛైర్మన్ కె.వి.వి.సత్యనారాయణ రాజు (చైతన్య రాజు) ప్రశంసించారు.

# తాగునీటి కోసం అవస్థలు పడుతున్న మహిళలు



ఇంటింటి కొళాయి జాడే లేదు



**వై రామవరం, పెన్ పవర్,మే 4 :** వేసవికాలంలో కూడా త్రాగునీటి కోసం అవస్థలు పడుతున్నామని, ఇంటింటి కొళాయి జాడే లేదని మహిళలు ఆరోపిస్తున్నారు.

వివరాల్లోనికి వెళ్తే మండలంలోని పనసల పాలెం గ్రామం జీడి మాను వీధికి చెందిన ప్రజలకు త్రాగునీటి సదుపాయం లేదని మహిళలు తెలిపారు. అసంపూర్తి వాటర్ ట్యాంక్ నిర్మించారని, మంచినీటి బోరు కొట్టి పైపులైన్ వేసి వదిలేసారని తెలిపారు. త్రాగునీరు కావలసి వస్తే బోరు వేసిన చోటకి వెళ్లి నీరును తెచ్చుకుంటున్నామని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం ద్వారా మంజూరైన జలజీవన్ మిషన్ పనులు అసంపూర్తిగా ఉండడంతో ఇంటింటికి కుళాయి వచ్చే పరిస్థితులు లేవని మహిళలు ఆరోపిస్తున్నారు. కాంట్రాక్టర్ నేటికీ ఇంటింటికి కొళాయి కార్యరూపం దాల్చలేదని మహిళలు ఆరోపిస్తున్నారు. ఈ విషయాన్ని పంచాయతీ సర్పంచుకు, సచివాలయం కార్యదర్శి కి ఫిర్యాదు చేసిన నేటికీ సమస్య పరిష్కారం కాలేదని మహిళల ఆరోపిస్తున్నారు. తాము ఎదుర్కొంటున్న మంచినీటి సమస్యని గిరిజన సంఘం మండల నాయకులు కె శాంతి రాజుకు ఫిర్యాదు చేశామని మహిళలు తెలిపారు. ఈ సందర్భంగా శాంతి రాజు మాట్లాడుతూ పనసల పాలెం గ్రామం జీడిమాను వీధి లో మహిళలు ఎదుర్కొంటున్న మంచినీటి సమస్యను వెంటనే పరిష్కరించాలని లేనిచో సచివాలయాన్ని, మండల కేంద్రం మహిళలతో వద్ద ధర్నా కార్యక్రమం చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మాజీ వార్డ్ మెంబర్ కే వసంతకుమారి, వార్డ్ మెంబర్ పి మల్లేశ్వరి, కే.విజయ కుమారి, పలువురు మహిళలు పాల్గొన్నారు.

# లక్ష్య సాధనకు ప్రతి రూపం భగీరథుడు





– కలెక్టర్ పి ప్రశాంతి

**రాజమహేంద్రవరం, పెన్ పవర్, స్టాఫ్ రిపోర్టర్, మే 4:**భగీరథుని జీవితం నుంచి మనం స్ఫూర్తి పొందాలని జిల్లా కలెక్టర్ పి.ప్రశాంతి పిలుపు ఇచ్చారు. ఆదివారం కలెక్టరేట్ లో భగీరథ మహర్షి జయంతి వేడుకలలో పాల్గొని ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ పి.ప్రశాంతి మాట్లాడుతూ దివి నుంచి భువికి గంగను తీసుకుని రావాలన్న భగీరథుని లక్ష్యం చిత్తశుద్ధి, కఠోర సాధన ద్వారానే సాధ్యం అయిందని చెప్పారు. భగీరథుని జీవితం నుంచి ప్రతి ఒక్కరూ స్ఫూర్తి పొందాలన్న ఉద్దేశ్యంతో ఆయన జయంతి వేడుకలను జరుపుకుంటున్నామని పేర్కొన్నారు. గంగను దివి నుంచి భువికి తీసుకు రావాలన్న లక్ష్యాన్ని చిన్నతనంలోనే నిర్దేశించుకొని నిరుత్సాహ పడకుండా ప్రయత్నించి సఫలీకృతం అయ్యారన్నారు. వయస్సు చిన్నదైన లక్ష్యం పెద్దది అని అయినా అకుంఠిత దీక్షతో అనుకున్న లక్ష్యాలను సాధించిన వ్యక్తి భగీరథుడు అన్నారు. సగం నీళ్ళు ఉన్న గ్లాసును చూసి సగం నీళ్ళు మాత్రమే ఉన్నాయని ప్రతికూల స్వభావం కలిగి ఉన్న వ్యక్తులు భావిస్తే, సానుకూల స్వభావం కలవారు గ్లాసు ఖాళీగా ఉండకుండా సగం నిండి ఉంది అని ఆశావహ దృక్పథం కలిగి ఉంటారని చెప్పారు. ఎప్పుడు సానుకూల ఆలోచనా ధోరణి కలిగి ఉంటామో అప్పుడు అనుకూల ఫలితాలు సాధ్యం అవుతాయని పేర్కొన్నారు. బృహత్తర లక్ష్యాలను సాధించిన వారి నుంచి ప్రేరణ పొందాలన్నారు. ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యాలను సాధించేందుకు సానుకూల వైఖరి అవసరమని తద్వారా మెరుగైన ఫలితాలు సాధించడం సాధ్యం అవుతుందని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవిన్యూ అధికారి టి.సీతారామ మూర్తి, జిల్లా గిరిజన సంక్షేమ అధికారి కె.ఎన్.జ్యోతి, వివిధ శాఖల అధికారులు, కలెక్టరేట్ సిబ్బంది పాల్గొన్నారు.

## వైయస్సార్ జిల్లా అధికార ప్రతినిధి శ్రీధర్ కు ఘన సన్మానం





**ఆత్రేయపురం పెన్ పవర్ మే 4:** డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జిల్లా వైఎస్ఆర్సిపి జిల్లా అధికార ప్రతినిధిగా ఎన్నికైన సందర్భంగా స్వగ్రామం ర్యాలి లో ఆదివారం సాయంత్రం అంబేద్కర్ విగ్రహం వద్ద కప్పల శ్రీధర్ కు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మృదుస్వభావి మానవతావాది ఆపదలో ఆదుకునే బాంధవుడు ల ఉండే మనస్తత్వం కలిగిన శ్రీధర్ కు పదవి రావడం పట్ల గ్రామస్తులు సంతోషం వ్యక్తపరిచారు. గతంలోని పార్టీలు కతీతంగా గ్రామ అభివృద్ధిలో తన వంతు పాత్ర పోషించి స్వగ్రామం పట్ల తనకున్న అభిమానాన్ని నిరంతరం చాటుకుంటూనే ఉన్నారని గ్రామం తో పాటు మండలం నియోజక వర్గం జిల్లా రాష్ట్రవ్యాప్తంగా కూడా తన సేవలు ద్వారా పేరు సంపాదించి ముందుకు కొనసాగడంలో దిట్టగా ఉన్న శ్రీధర్ వైయస్సార్సీపి అధినేత జగన్మోహన్ రెడ్డి మాజీ ఎమ్మెల్యే చిర్ల జగ్గిరెడ్డి శ్రీధర్ సేవలను గుర్తించి అనేక పదవులతో పాటు ఇప్పుడు జిల్లా అధికార ప్రతినిధిగా ఎన్నిక చేయడం పట్ల వారు కూడా హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా శ్రీధర్ మాట్లాడుతూ ఈ సన్మానానికి కారక లేని మీ అందరికీ కూడా రుణపడి ఉంటానని ఈ సన్మానం తన పట్ల బాధ్యతను మరింత పెంచిందని గ్రామ అభివృద్ధికి తన వంతు సహాయ సకల అందిస్తానని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రాత్రిపూరం మండల జడ్పీటిసి భవనం సాయిబాబు నాగరాజు జీవీ లక్ష్మణరావు కప్పల శ్యామ్ సుందర్.... తదితర నాయకులు అభిమానులు గ్రామస్తులు పాల్గొన్నారు

# పి రాజవరంలో శ్రీ భగీరథ జయంతి వేడుకలు

**జీలుగుమిల్లి, పెన్ పవర్ ,మే 4:**లక్ష్యసాధనకు మహర్షి భగీరథుడని స్ఫూర్తిగా తీసుకోవాలని మండల సగర సంక్షేమ సంఘం నాయకులు తంగెళ్ల వెంకటరావు సూచించారు. ఆదివారం పి రాజవరంలో భగీరథ మహర్షి జయంతి వేడుకలు సగర సంక్షేమ సంఘం నాయకులు ఘనంగా నిర్వహించారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ నీటిని దివి నుంచి భూమికి తెచ్చిన మహానీయుడు భగీరథ మహర్షిని అన్నారు. మహనీయుల గొప్పతనాన్ని ఆదర్శంగా తీసుకోవాలని అన్నారు. లక్ష నిర్దేశంతో చేసే ఏ ప్రయత్నంలోనైనా విజయాన్ని సాధించవచ్చని భగీరథ మహర్షి నిరూపించారని అన్నారు. గ్రామంలో యువకులు డిజే పాటలతో ఎంతో ఉత్సాహంగా జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. సగర కుటుంబీకులు సుమారు 450 మంది ఉన్నారని తెలిపారు. అనంతరం భారీ అన్న సామ్రాధన కార్యక్రమం చేపట్టారు. కార్యక్రమంలో సం గర పెద్దలు కోడూరి లక్ష్మారావు, కోడూరి కళ్యాణ్, కోడూరి ఏసు, నక్క శ్రీను, నక్క దుర్గాప్రసాద్, నక్క వెంకటేశ్వరరావు, నక్క పెద్ద శ్రీను, నాగరాజు, గుర్రం కళ్యాణ్, కోడూరి పెద్ద వెంకన్న తదితరులు పాల్గొన్నారు.



## పేకాడుతున్న ఏడుగురు వ్యక్తులు అరెస్ట్



**సీతానగరం, పెన్ పవర్, మే4:**సీతానగరం మండలంలోని మిర్తిపాడు గ్రామ శివారులో పేకాట ఆడుతున్న ఏడుగురు మందిని అరెస్టు చేసి కేసు నమోదు చేసినట్లు ఎస్సై డి. రామ్ కుమార్ ఆదివారం తెలిపారు, మిర్తిపాడు గ్రామ శివారులో పామాయిల్ తోటల్లో పేకాడుతున్న వారిని అదుపులోకి తీసుకుని వారి వద్ద నుంచి నగదు. 7850 రూపాయల స్వాధీనం చేసుకున్నామని కేసు నమోదు చేశామని కోర్టులో హాజరుపర్చుతామన్నారు,అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు,

## అంజుమన్ నూతన కమిటి సేవాకార్యక్రమాలకు శ్రీకారం చుట్టడం అభినందనీయం.

-ఎమ్మెల్యే బడేటి చంటి



**ఏలూరు ఎన్ పవర్ మే 4:** అంజుమన్ నూతన కమిటి సేవాకార్యక్రమాలకు శ్రీకారం చుట్టడం అభినందనీయమని ఏలూరు ఎమ్మెల్యే బడేటి చంటి అన్నారు.ఆదివారం స్థానిక 1టౌన్‌లోని అంజుమన్ హాల్‌లో అంజుమన్ ఇ ముహాఫిజుల్ ఇస్లాం ఆధ్వర్యంలో ఉచిత ఖత్నా, మెడికల్ క్యాంప్ కార్యక్రమాలను నిర్వహించారు. ఈ కార్యక్రమాల్లో పాల్గొన్న ఎమ్మెల్యే బడేటి చంటి, పిల్లలకు పాలు, బ్రెడ్లు, మందులను పంపిణీ చేశారు. అనంతరం అక్కడ ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అంజుమన్ కమిటి ఆధ్వర్యంలో భవిష్యత్తులో మరిన్ని సేవా కార్యక్రమాలు నిర్వహించాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో అంజుమన్ ప్రెసిడెంట్ ఎండి జబివుల్లా, అంజుమన్ వ్యవహారాల అధ్యక్షులు రాజా అహ్మద్, ముఖ్య సలహాదారులు, కార్పొరేటర్ ఇలియాస్ పాషా, సెక్రటరీ అహ్మదులా షరీఫ్, కోశాధికారి షేక్ సిరాజ్ బాషా, జాకీర్ హుస్సేన్, ఇక్బాల్ తదితరులు పాల్గొన్నారు.

## కామన ఆద్వర్యంలో.దాసరి జయంతి.



**మండపేట. పెన్ పవర్.మే 4:**దర్శకరత్న డాక్టర్ దాసరి నారాయణరావు 78 వ జయంతి సందర్భంగా ఏడిద లోని డాక్టర్ దాసరి నారాయణరావు భవన్ ట్రస్టు లో భవన్ ట్రస్టు మేనేజింగ్ ట్రస్టీ కామన ప్రభాకరరావు నేతృత్వంలో జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు . ఈ సందర్భంగా దాసరి నారాయణరావు చిత్ర పటానికి కామన పూల మాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా కామన మాట్లాడుతూ డాక్టర్ దాసరి నారాయణరావు ఒక మద్య తరగతి కుటుంబం లో జన్మించి ఒక గొప్ప వ్యక్తి గా ఎదిగారని పేర్కొన్నారు. ముఖ్యం గా చిత్ర పరిశ్రమ లో దాదాపు 160 సినిమాలకు దర్శకత్వం వహించి గిన్నిస్ బుక్ లోకి ఎక్కిన ఏకైక దర్శకుడు అని పేర్కొన్నారు. రాజకీయ రంగం లో కూడా తనదైన ముద్ర వేసి కాంగ్రెస్ పార్టీ నుంచి కేంద్ర మంత్రి పదవినీ చేపట్టి అనేక మంది నాయకులను తయారు చేయడం , చిత్ర పరిశ్రమ లో అనేక మందిని తయారు చేసిన గొప్ప దర్శకుడు అని కొనియాడారు. ఏడిద గ్రామం లో కమ్యూనిటీ హాల్ నిర్మాణం కోసం పార్లమెంటు నియోజక వర్గ నిధులను ఇచ్చి సహకారం అందించిన గొప్ప వ్యక్తి అని కొనియాడారు. ఆయన సినిమాల ద్వారా సమాజ సేవ కోసం పాటు పడిన గొప్ప నేత అని కొనియాడారు. అన్ని రకాల అర్హతలు ఉన్న వ్యక్తి గా ఆయన కు భారత రత్న అవార్డు ను ఇవ్వాలని ప్రభుత్వం కి విజ్ఞప్తి చేశారు. అనంతరం మిఠాయి లు పంచిపెట్టారు.ఈ కార్యక్రమంలో ట్రస్టు సభ్యులు పాడిశెట్టి సత్యనారాయణ, వాసిరెడ్డి బాబురావు,, చింతలపూడి బాబీ, ముగ్గల్ల శ్రీను,వల్లభదసు చిన్న, గండ్రోతుల సురేష్, కుచ్చు బాబీ, నరేడ్ల సాయి, ఎర్రంశెట్టి పవన్, గండ్రోతుల ప్రభాకర్, రామిశెట్టి సరయ్య, కాకరపర్తి రాంబాబు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే వేగుళ్ళ పరామర్శలు.



**మండపేట. పెన్ పవర్.:మే 4 :**రాయవరం కపిలేశ్వరపురం మండలాలలో ఇటీవల మరణించిన పలువురి కుటుంబ సభ్యులను రాష్ట్ర అంచనాల కమిటీ చైర్మన్, మండపేట ఎమ్మెల్యే వేగుళ్ళ జోగేశ్వరరావు ఆదివారం పరామర్శించారు. ఇటీవల మరణించిన రాయవరం మండలం, చెల్లూరు గ్రామంలో మార్ని అనసూయ, మాచవరం గ్రామంలో తాడి ఆదిరెడ్డి కుటుంబ సభ్యులను, కపిలేశ్వరపురం మండలం, నేలటూరు గ్రామంలో గుడిమెట్ల పార్వతి, వల్లూరు రాంబాబు, అంగర గ్రామంలో ఉయ్యూరి కృష్ణారావు కుటుంబ సభ్యులను ఎమ్మెల్యే పరామర్శించి, ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఈ పరామర్శలలో ఎమ్మెల్యే వెంట నూని ఏసుబాబు, చెల్లూరు గ్రామశాఖ అధ్యక్షులు చుండ్రు రాజు, దేవు శ్రీను, ఒబిలినేని మనీష్, మామిడిశెట్టి రామకృష్ణ, బవిరిశెట్టి అప్పారావు, మేడపాటి రవీంద్రరెడ్డి, సబ్బెళ్ళ వెంకటరెడ్డి, కొవ్వూరి ఆదిరెడ్డి, రిమ్మలపూడి బ్రహ్మారావు చౌదరి, నేలటూరు గ్రామశాఖ అధ్యక్షులు రుద్రాక్షుల సోమేష్, వల్లూరి శ్రీనివాస చౌదరి, కదలి గోవిందరాజు, గుబ్బల సూర్యనారాయణ, గెద్దాడ చిన్నబాబు, రుద్రాక్షుల వెంకట గణేష్, చల్లా వేణుగోపాలరావు, చల్లా శ్రీనివాస్, పుత్సల శ్రీనివాస్, త్రిపురశెట్టి వెంకటేశ్వరరావు, కట్టా నాగేంద్ర, ప్రతాప్ చౌదరి, వడ్డికాసులు, మచ్చా గణేశ్వరరావు, శాంతి రమేష్, తదితర్లు ఉన్నారు.

## అంగన్వాడి టీచర్ పోస్ట్ నిరుపేద రమణమ్మకి ఇప్పించండి

-టిడిపి నాయకుడు సైదు గోవర్ధన్

**ఏలూరు పెన్ పవర్ మే 4 :** ఏలూరు రూరల్ మండలం శ్రీపర్రు గ్రామంలో అంగన్వాడి సెంటర్ 195 లో ఖాళీగా ఉన్న టీచర్ పోస్టును అదే అంగన్వాడి సెంటర్ లో ఆయాగ విధులు నిర్వహిస్తున్న మండల రమణమ్మ అనే అమ్మాయికి పదోన్నత కల్పించి ఆ టీచర్ ఉద్యోగాన్ని మండల రమణమ్మ అనే అమ్మాయికి ఇప్పించవలసిందిగా టిడిపి గ్రామ పార్టీ అధ్యక్షుడు, కొల్లేరు సీనియర్ నాయకులు సైదు గోవర్ధన్ దెందులూరు శాసనసభ్యులు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ విజ్ఞప్తి చేశారు.ఆయాగా పనిచేస్తున్న మండల రమణమ్మ కి తల్లిదండ్రులు గాని భర్త గాని ఎవరూ లేరు అలాంటి నిరుపేద కుటుంబం నుంచి వచ్చినటువంటి మండల రమణమ్మకి ఆయ నుంచి టీచరుగా పదోన్నతి కల్పించాలని కోరారు.



## స్థానిక సమస్యల పరిష్కారంలో కూటమి నాయకులు,అధికారులు ప్రత్యేక చొరవ చూపాలి ఎమ్మెల్యే





**పెదపాడు, పెన్ పవర్, మే:4:** కొత్తూరు గ్రామంలో ఎమ్మెల్యే పర్యటించారు. ఈ సందర్భంగా గ్రామంలోని యాదవుల బజార్లో అధ్వాన స్థితిలో ఉన్న మురుగునీటి డ్రెయిన్ సమస్యను స్థానిక కూటమి నాయకులు, ప్రజలు ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు. వెంటనే స్పందించిన ఎమ్మెల్యే సంబంధిత అధికారులకు ఫోన్ చేసి, డ్రైన్ సమస్యను సత్వరమే పరిష్కరించడంతోపాటు నూతన డ్రైన్ పై కాలినడక బాట కూడా నిర్మించే లాగా చర్యలు చేపట్టాలని అదేవిధంగా మండలంలోని పెండింగ్ లో ఉన్న ఇతర మురుగునీటి డ్రైఇన్ ల నిర్మాణ పనులు కూడా సత్వరమే పూర్తి చేసేలా అధికారులు చర్యలు చేపట్టాలని చింతమనేని ప్రభాకర్ సూచించారు,ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు గారపాటి రామసీత,క్లస్టర్ ఇంచార్జీ మందపాటి వేంకటేశ్వర రావు, ఎంపీటీసీ పల్లబోతు శ్రీనివాస్ రావు, నియోజకవర్గ రైతు సంఘం అధ్యక్షులు పెద్దిబోయిన విశ్వనాథం సహా పలువురు స్థానిక ప్రజాప్రతినిధులు, కూటమి నాయకులు పాల్గొన్నారు.

## విఘ్నేశ్వర స్వామి ఆలయంలో పునః ప్రతిష్ట కార్యక్రమం లో ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్



**దెందులూరు, పెన్ పవర్, మే:4:** పెరుగూడెం గ్రామంలోని శ్రీ దక్షిణాముఖ విఘ్నేశ్వర స్వామి వారి ఆలయంలో జరిగిన పునః ప్రతిష్ట కార్యక్రమంలో ఎమ్మెల్యే ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఆలయంలో నూతనంగా ప్రతిష్టించిన శ్రీ విఘ్నేశ్వర స్వామి వారి మూలవిరాట్ కు ఎమ్మెల్యే ప్రత్యేక పూజలు నిర్వహించారు ఈ సందర్భంగా స్థానిక కూటమి నాయకులు, ఆలయ కమిటీ నిర్వాహకులు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ కి ఆత్మీయ స్వాగతం పలికి, శాలువాలతో సత్కరించి, స్వామి వారి తీర్థ ప్రసాదాలు అందచేశారు.

## శ్రీ వెంకటేశ్వర స్వామి త్రిపుష్కర వైశాఖ మాస బ్రహ్మోత్సవాలు



**ఏలూరు మే 4 పెన్ పవర్ :** స్థానిక రామచంద్రరావు పేట లోని శ్రీ వెంకటేశ్వర స్వామి దేవస్థానం 36వ వార్షిక బ్రహ్మోత్సవాలు శనివారం ప్రారంభమయ్యాయి.ప్రారంభోత్సవానికి ముఖ్యఅతిథిగా ఏలూరు నియోజకవర్గ శాసనసభ్యులు బడేటి రాధాకృష్ణయ్య చంటి పాల్గొన్నారు ఉదయం స్వామి, అమ్మవార్లను విశేషంగా అలంకరించారు. తొలి రోజు ప్రత్యేక పూజలు, హోమాలు నిర్వహించారు. అర్చకులు కిలాంబి మారుతి శ్రీనివాస్ రామానుజాచార్యుల బృందం సాయంత్రం ఆరాధన, అంకురార్పణ తదితర క్రతువులను శాస్త్రోక్తంగా నిర్వహించారు భక్తులు స్వామివారిని దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.ఆలయ కార్యనిర్వహణాధికారి నల్లూరి సతీష్ కుమార్, ఆలయ సిబ్బంది ఏర్పాట్లను పర్యవేక్షించారు.

## పెదపాడు శాఖ గ్రంథాలయంలో విద్యార్థులకు నృత్య శిక్షణ



**ఏలూరు మే 4 పెన్ పవర్ :** వేసవి విజ్ఞాన శిబిరంలో భాగంగా పెదపాడు శాఖా గ్రంథాలయం నందు ఆదివారం విద్యార్థిని విద్యార్థులకు నృత్య శిక్షణలో భాగంగా రీసోర్స్ పర్సన్ పి. రవీంద్రబాబు డాన్స్ నేర్పించడం జరిగినది. అనంతరం ఇండోర్ గేమ్స్ లో భాగంగా క్యారమ్స్ ఆట నేర్పించి ఆడించుట జరిగినది. ఈ కార్యక్రమమునకు10 మంది విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.ఈ కార్యక్రమాన్ని గ్రంథాలయ అధికారి దుగ్గిపోగు జాన్ బాబు పర్యవేక్షించారు. పాల్గొన్న విద్యార్థిని విద్యార్థులకు మిఠాయిలు పంచిపెట్టారు.

## పూర్వ విద్యార్థుల అపూర్వ కలయిక



**సీతానగరం, పెన్ పవర్, మే4:**పాతికేళ్ల తరువాత ఆ నాటి విద్యార్థులు ఒక్క చోట చేరారు. ఒకరిని ఒకరు ఆప్యాయంగా పలకరించుకున్నారు. ఆడారు, పాడారు. ఆ నాటి మధుర స్మృతులను, చిలిపి జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. తమ కుటుంబ సభ్యుల బాగోగులు అడిగి తెలుసుకున్నారు. సీతానగరం మండలంలో 2000-2001 బ్యాచ్ సీతానగరం హైస్కూల్లో పాఠశాల్లో 10వ తరగతి చదువుకున్న విద్యార్థులు ఆత్మీయ సమావేశం ఆదివారం నిర్వహించారు. అందరి చిరునామాలు సేకరించారు. డాన్సులు, ఆట పాటలతో సరదాగా గడిపారు. కష్ట సుఖాల్లో ఉన్న మిత్రులను ఆపద వేళ ఆదుకునేందుకు సహాయ నిధిని సమకూర్చేందుకు నిర్ణయించారు. హైదరాబాద్ వంటి సుదూర ప్రాంతాల నుంచీ మిత్రులు వచ్చారు. చదువుకున్న రోజుల్లో జ్ఞాపకాలు నెమరేసుకుని ఉబ్బి తబ్బిబయ్యారు. మొదటి ఆత్మీయ సమావేశం నిర్వహించుకున్నట్లు తెలిపారు. తమకు పాఠాలు చెప్పిన గురువులను ఘనంగా సన్మానించి ఆశీస్సులు పొందారు. 25ఏళ్ల క్రితం చదువుకున్న విద్యార్థులు సుమారు 100మంది కలుసుకోవడంతో పండుగ వాతావరణం నెలకొంది. కుశల ప్రశ్నలు వేసుకొని క్షేమ సమాచారాలు అడిగి తెలుసుకున్నారు. ఒకరినొకరు ఆలింగనం చేసుకుని పాత జ్ఞాపకాలు గుర్తు చేసుకున్నారు.

# జగ్గంపేటలో భగీరథ జయంతి వేడుకలు



**జగ్గంపేట, పెన్ పవర్, మే 4:** స్థానిక రావులమ్మ నగర్ లోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో భగీరథ మహర్షి జయంతి వేడుకలు జిల్లా అధ్యక్షులు నక్కా కిషోర్ అధ్యక్షతన అంగరంగ వైభవంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జగ్గంపేట శాసనసభ్యులు, టిటిడి బోర్డు సభ్యులు జ్యోతుల నెహ్రూ హాజరై భగీరథ మహర్షి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళి అర్పించి కేక్ కట్ చేసి సగర సోదరులందరికీ పంపిణీ చేశారు. మరో అతిథిగా హాజరైన ములికి సత్యనారాయణ కొబ్బరికాయలు కొట్టి పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నెహ్రూ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం భగీరథ జయంతి వేడుకలు ప్రభుత్వపరంగా నిర్వహించుకుంటున్నామన్నారు. దివి నుంచి భూమికి నీళ్లు తీసుకొచ్చిన బ్రహ్మ ఋషి భగీరథ మహర్షి అని ఆయన వంశస్థులుగా మీరు ఆ నీళ్లు భూమి దశదిశల వ్యాప్తి చేశారని అన్నారు. భగీరథ మహర్షి విగ్రహాన్ని పుష్కర ఎత్తిపోతల పథకం వద్ద ఏర్పాటు చేస్తానని సగర సోదరులందరికీ జగ్గంపేటలో కమ్యూనిటీ భవనాలు నిర్మించి అందుబాటులోకి తీసుకువస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మండల టిడిపి అధ్యక్షులు మారిశెట్టి భద్రం, రాష్ట్ర ఆర్యవైశ్య కార్పొరేషన్ డైరెక్టర్ కొత్త కొండబాబు, సగర నాయకులు తంగెళ్ల అప్పారావు, పోట్రూ కృష్ణ, నక్క కృష్ణ, ములికి వీర రాఘవలు, తంగేళ్ల సుబ్బారావు, నక్క వెంకటేష్, చనిబోయిన నూకరాజు, తదితరులు పాల్గొన్నారు.

## సుప్రీం పేటలో ముగ్గురిపై కేసు నమోదు చేసిన ఎక్సైజ్ పోలీసులు



**చింతలపూడి, పెన్ పవర్, మే:4:**సుప్రీమ్ పేట గ్రామం లో, ఎక్సైజ్ నేరములు కొరకు గస్తీ నిర్వహించు చుండగా , బహిరంగ ప్రదేశములలో మద్యం సేవించు చున్న ఇద్దరు వ్యక్తుల ను తానంకి నాగేశ్వర్ రావు,హెచ్చు భీమయ్య అను ఇద్దరు వ్యక్తుల వద్ద నుండి ఒక నాలుగు 180 యమ్ యల్ పరిమాణము గల డ్యూటీ పైయిడ్ మద్యం(డీపీయల్) లూజు మద్యం సీసాలను స్వాధీన పరుచుకొనని వారి ముగ్గురి పై కేసు నమోదు చేయడమైనది,

ఈ కార్యక్రమములో స్థానిక ఎక్సైజ్ ఎస్.ఐ.లు ఆర్.వి.ఎల్.నరసింహా రావు, అబ్దుల్ ఖలీల్,జె.జగ్గారావు మరియు సిబ్బంది పాల్గొన్నారు అని ఎక్సైజ్ సి.ఐ. పి.అశోక్ తెలిపినారు.

## ఆర్థిక సాయం అందజేసిన మానవత స్వచ్ఛంద సేవా సంస్థ



**తాళ్ళపూడి, పెన్ పవర్, మే 4:**భర్త మరణించి, చంటి బిడ్డతో జీవిస్తూ, కుటుంబ పోషణకు ఇబ్బంది పడుతున్న తాళ్ళపూడి గ్రామ వాసి పెన్నాడ అమ్మాజీ కుటుంబానికి మానవత స్వచ్ఛంద సేవా సంస్థ తరపున 6 వేల రూపాయలు ఆర్థిక సాయం అందజేయడమైనదని సంస్థ అధ్యక్షులు అంకెం సురేష్ తెలిపారు. అదేవిధంగా అంకెం సురేష్ 500 రూపాయలు, సంస్థ సెక్రటరీ సనపల రాజశేఖర్ 500 రూపాయలు కలిపి మొత్తంగా 7 వేల రూపాయలు ఆర్థిక సాయం అందజేశారు. అమ్మాజీ కుటుంబ సభ్యులు సంస్థ సభ్యులకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సంస్థ సభ్యులు చెరుకు ఆంజనేయులు, తుంపూడి నాగ భూషణ గుప్త, అప్పన హనుమంతరావు, పెమ్మాడి దుర్గా ప్రసాద్, ఆర్ఎంపి డాక్టర్లు రమణ, వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## ఆఖరి ఫోటో కవితకు ప్రశంసలు పొందిన జోడాల




**తాళ్ళపూడి, పెన్ పవర్, మే 4:**సాహిత్య గోదావరి వార్షిక విభిన్న కవితల సంకలన పుస్తక ఆవిష్కరణ వేడుక ఆదివారం రాజమహేంద్రవరంలోని ఎన్.జి.ఓ కార్యాలయంలో జరిగినది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా విచ్చేసిన జోడాల వెంకట్ మాట్లాడుతూ కవి తన జ్ఞానాన్ని సమాజ హితంగా వాడాలి అని, సమస్యలపై తమ వాణి వినిపించాలి అని అన్నారు. అధ్యక్షులు ర్యాలీ శ్రీనువాస్ మాట్లాడుతూ కవి కదిలించే భాషను వాడాలి అని అన్నారు. జోడాల వెంకట్ రాసిన ఆఖరి ఫోటో కవితకు ప్రశంసలు వచ్చాయి. కాశ్మీర్ ఘటనపై రాసిన ఆఖరి ఫోటో కవిత వారంతపు కవితలలో విజేతగా నిలిసింది. కవిత రాసిన జోడాల వెంకట్ ను శాలువ, జ్ఞాపిక, సర్టిఫికెట్ లతో సాహితీ గోదారి సభ్యులు సన్మానించారు. ఈ కార్యక్రమంలో రాజా, ముష్టి కామేశ్వరరావు, దొర్భల, మూర్తి, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## వర్షాల పట్ల అప్రమత్తంగా ఉండాలి...

**కురుపాం / పార్వతీపురం,పెన్ పవర్, మే 4 :** వర్షాల పట్ల అప్రమత్తం గా ఉండాలని ఇన్ ఛార్జ్ జిల్లా కలెక్టర్ ఎస్ ఎస్ శోబిక తెలిపారు. వాతావరణ శాఖ విడుదల చేసిన సూచనల మేరకు జిల్లా అధికారులతో ఆదివారం టెలి కాన్ఫరెన్స్ నిర్వహించారు. జిల్లాలో ఎల్లో అలెర్ట్ ను వాతావరణ శాఖ ప్రకటించిందని ఆమె చెప్పారు. భారీ వర్షాలు కురిసే అవకాశాలు ఉన్నాయని, గాలులు 60 కిలోమీటర్ల వేగంతో వీచే అవకాశం ఉందని వాతావరణ శాఖ సూచనలు చేసిందన్నారు. ఈ మేరకు సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలని ఆయన ఆదేశించారు. భారీ వర్షాలు కారణంగా ఆకస్మికంగా వరదలు సంభవించే ప్రదేశాలు గుర్తించి అటువంటి ప్రదేశాల వద్ద అప్రమత్తం చేయాలని ఆదేశించారు. రహదారులు, కల్వర్టు పైనుండి నీరు పారే చోట్ల మరింత అప్రమత్తంగా ఉండాలని స్పష్టం చేశారు. తాగునీరు కలుషితం కాకుండా చర్యలు తీసుకోవాలని ఆమె ఆదేశించారు. గ్రామాల్లో పారిశుధ్యం పాటించాలని, వ్యాధులు ప్రబలకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని అన్నారు.

## ఏపీయూడబ్ల్యూజే జిల్లా కార్యవర్గ సభ్యునిగా లోవరాజు.





**ప్రత్తిపాడు, పెన్ పవర్, మే 04 :** ఆంధ్రప్రదేశ్ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ (ఏపీయూడబ్ల్యూజే) కాకినాడ జిల్లా కార్యవర్గ సభ్యునిగా ప్రత్తిపాడు మండలానికి చెందిన విశాలాంధ్ర రిపోర్టర్ బర్ల లోవరాజు ఏకగ్రీవంగా ఎంపికయ్యారు. ఆదివారం కాకినాడ జేఎన్టీయూ అల్యూమిని హాల్ లో ఆంధ్రప్రదేశ్ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్టుల జిల్లా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిలుగా మాజీమంత్రి, సీనియర్ టిడిపి పోలిట్ బ్యూరో సభ్యులు యనమల రామకృష్ణుడు, ఎమ్మెల్సీలు కర్రీ పద్మశ్రీ , పేరాబత్తుల రాజశేఖరం, తదితరులు హాజరయ్యారు. ఈ సమావేశం అనంతరం నూతన కార్యవర్గం ఎన్నుకున్నారు. ఈ ఎన్నికల అధికారులుగా ఏపీయూడబ్ల్యూజే రాష్ట్ర అధ్యక్షులు ఐ వి సుబ్బారావు, సీనియర్ జర్నలిస్టులు కే స్వాతి ప్రసాద్, దురానిలు వ్యవహరించారు. ఈ సందర్భంగా జిల్లా కార్యవర్గ సభ్యులుగా ఎంపికైన లోవరాజు ను ప్రత్తిపాడు ప్రెస్ క్లబ్ సభ్యులు, మరియు అధికారులు, ప్రజాప్రతినిధులు అభినందనలు తెలియజేశారు

## ఘనంగా భగీరథ మహర్షి జయంతి

**స్టాఫ్ రిపోర్టర్, పెన్ పవర్, అమలాపురం, మే 4:** భగీరథ మహర్షి కఠోర తపస్సుతో గంగను దివి నుంచి భువికి తీసుకుని వచ్చారని కలెక్టరేట్ పరిపాలన అధికారికె కాశీ విశ్వేశ్వరరావు పేర్కొన్నారు ఆదివారం వైశాఖ శుద్ధ సప్తమిని పురస్కరించుకుని సగరుల కుల గురువైన భగీరథ మహర్షి జయంతిని అధికారికంగా నిర్వహించా లన్న ప్రభుత్వాదేశాల మేరకు స్థానిక కలెక్టరేట్ నందు జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో భగీరథ చిత్ర పటానికి పూలమాలలు అలంకరించి పుష్పగుచ్చాలతో ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా పరిపాల నాధికారి మాట్లాడుతూ సగరుల కులదైవం భగీరథ మహర్షి కఠోరమైన దీక్షతో దివి నుంచి భువికి గంగను తీసుకొని వచ్చారని, ఎవరైనా కష్టపడి పట్టుదలతో అనుకు న్నది సాధిస్తేవారిని భగీరథు నితో పోలుస్తారని, కఠోర శ్రమ చేసి దేన్నైనా సాధిస్తే భగీరథ ప్రయత్నం చేశాడని కొనియా డుతారన్నారు. భగీరథుడు గంగను భువికి తీసుకు వచ్చి న మహాముని అన్నారు గంగను భువికి తెచ్చిన. భగీరథ మహర్షిని స్మరించడం, పూజించడం మనందరి కర్త వ్యమని వెల్లడించారు. భగీరథ మహర్షి జయంతి సందర్భంగా సగర కులస్తులకు శుభాకాం క్షలు తెలిపారు జలం ఉన్నచో టే సంస్కృతి, నాగరికతల వికాసం జరుగుతుందని ఉద్ఘాటించారు. ప్రజల శ్రేయ స్సు కోసం గంగను భూమిపైకి తీసుకువచ్చిన మహర్షి భగీ రథుని త్యాగం,దృఢనిశ్చయం మన భారతీయ సంప్రదాయా నికి గొప్ప ముద్ర వేశాయని అభివర్ణించారు. భగీరథుని స్ఫూర్తితోనే ప్రభుత్వం సాగునీటి రంగాన్ని ప్రాధా న్యతగా తీసుకుందన్నారు. భగీరథ మహర్షి జయంతిని అధికారిక ఉత్సవంగా నిర్వ హించడం మన సంస్కృతిపై ఉన్న గౌరవానికి నిదర్శనమ న్నారు. జిల్లా వెనుకబడి న తరగతుల సంక్షేమ అధికారి రమేష్ మాట్లా డుతూభగీరథ మహర్షి, తన పట్టుదలతో స్వర్గం నుండి గంగా నదిని భూమికి తెచ్చిన గొప్ప వ్యక్తిని ఆయనను స్మరించుకో వడం మనందరి కర్తవ్యం అన్నారు. భగీరథుని కృషి ఆయన పట్టుదల, మనం దరికీ స్ఫూర్తిదాయకమ న్నారు భగీరథ మహర్షి ఆశయాలను పట్టుదలను ఆదర్శంగా తీసుకుని అందరూ ముందుకు సాగాలని ముఖ్యంగా విద్యార్థులు ఆయన యొక్క పట్టుదలను స్ఫూర్తిగా తీసుకొని తమ యొక్క ఉజ్వల భవిష్య త్తును ఉన్నతంగా తీర్చిదిద్దుకో వాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వెనుక బడిన తరగతుల సంక్షేమ అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు




**అమలాపురం మే 4:** భగీరథ మహర్షి కఠోర తపస్సుతో గంగను దివి నుంచి భువికి తీసుకుని వచ్చారని కలెక్టరేట్ పరిపాలన అధికారికె కాశీ విశ్వేశ్వరరావు పేర్కొన్నారు ఆదివారం వైశాఖ శుద్ధ సప్తమిని పురస్కరించుకుని సగరుల కుల గురువైన భగీరథ మహర్షి జయంతిని అధికారికంగా నిర్వహించా లన్న ప్రభుత్వాదేశాల మేరకు స్థానిక కలెక్టరేట్ నందు జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో భగీరథ చిత్ర పటానికి పూలమాలలు అలంకరించి పుష్పగుచ్చాలతో ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా పరిపాల నాధికారి మాట్లాడుతూ సగరుల కులదైవం భగీరథ మహర్షి కఠోరమైన దీక్షతో దివి నుంచి భువికి గంగను తీసుకొని వచ్చారని, ఎవరైనా కష్టపడి పట్టుదలతో అనుకు న్నది సాధిస్తేవారిని భగీరథు నితో పోలుస్తారని, కఠోర శ్రమ చేసి దేన్నైనా సాధిస్తే భగీరథ ప్రయత్నం చేశాడని కొనియా డుతారన్నారు. భగీరథుడు గంగను భువికి తీసుకు వచ్చి న మహాముని అన్నారు గంగను భువికి తెచ్చిన. భగీరథ మహర్షిని స్మరించడం, పూజించడం మనందరి కర్త వ్యమని వెల్లడించారు. భగీరథ మహర్షి జయంతి సందర్భంగా సగర కులస్తులకు శుభాకాం క్షలు తెలిపారు జలం ఉన్నచో టే సంస్కృతి, నాగరికతల వికాసం జరుగుతుందని ఉద్ఘాటించారు. ప్రజల శ్రేయ స్సు కోసం గంగను భూమిపైకి తీసుకువచ్చిన మహర్షి భగీ రథుని త్యాగం,దృఢనిశ్చయం మన భారతీయ సంప్రదాయా నికి గొప్ప ముద్ర వేశాయని అభివర్ణించారు. భగీరథుని స్ఫూర్తితోనే ప్రభుత్వం సాగునీటి రంగాన్ని ప్రాధా న్యతగా తీసుకుందన్నారు. భగీరథ మహర్షి జయంతిని అధికారిక ఉత్సవంగా నిర్వ హించడం మన సంస్కృతిపై ఉన్న గౌరవానికి నిదర్శనమ న్నారు. జిల్లా వెనుకబడి న తరగతుల సంక్షేమ అధికారి రమేష్ మాట్లా డుతూభగీరథ మహర్షి, తన పట్టుదలతో స్వర్గం నుండి గంగా నదిని భూమికి తెచ్చిన గొప్ప వ్యక్తిని ఆయనను స్మరించుకో వడం మనందరి కర్తవ్యం అన్నారు. భగీరథుని కృషి ఆయన పట్టుదల, మనం దరికీ స్ఫూర్తిదాయకమ న్నారు భగీరథ మహర్షి ఆశయాలను పట్టుదలను ఆదర్శంగా తీసుకుని అందరూ ముందుకు సాగాలని ముఖ్యంగా విద్యార్థులు ఆయన యొక్క పట్టుదలను స్ఫూర్తిగా తీసుకొని తమ యొక్క ఉజ్వల భవిష్య త్తును ఉన్నతంగా తీర్చిదిద్దుకో వాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వెనుక బడిన తరగతుల సంక్షేమ అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

## పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



**జగ్గంపేట, పెన్ పవర్, మే 4:** జగ్గంపేట ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 1993 - 94 సంవత్సరంలో చదువుకున్న విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనాన్ని సాయి బాలాజీ ఫంక్షన్ హాలులో ఆదివారం అంగ రంగ వైభవంగా నిర్వహించారు. సుమారు 100 మంది విద్యార్థిని, విద్యార్థులు వారి కుటుంబాలతో సహా హాజరై ఉదయం నుండి సాయంత్రం వరకు ఉల్లాసంగా గడిపారు. ఆట, పాటలతో సాంస్కృతిక కార్యక్రమాలతో ఆత్మీయ సమ్మేళనాన్ని జరుపుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 32 సంత్సరాల తీపి జ్ఞాపకాలను నెమరువేసుకోవడం జరిగిందన్నారు. ఇక నుండి ప్రతి ఏడాది ఆత్మీయ కలయికను నిర్వహించుకుంటూ ఆపదలో ఉన్నవారిని ఆదుకోవాలని తీర్మానించుకోవడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో 93- 94 పదో తరగతి పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.

## తడిసిన ధాన్యాన్ని ప్రభుత్వం మద్దతు ధరతో తక్షణమే కొనుగోలు చేయాలి





**జగ్గంపేట, పెన్ పవర్, మే 4:** జగ్గంపేట మండలం కాట్రావులపల్ల గ్రామంలో అకాల వర్షంతో తడిసి ముద్దైన ధాన్యాన్ని ఆంధ్రప్రదేశ్ రైతు-కూలీ సంఘం బృందం ఆదివారం పరిశీలించి కలెక్టరు వెంటనే స్పందించాలని జగ్గంపేట- పెద్దాపురం ప్రధాన రహదారిపై రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ రైతు కూలీ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కర్నాకుల వీరాంజనేయులు మాట్లాడుతూ నెల రోజుల నుండి కలెక్టర్ అనేక సమీక్షలు చేసి ప్రభుత్వం నిర్ణయించిన మద్దతు ధరకే రైతుల నుండి ధాన్యం కొనుగోలు చేయాలని మిల్లర్లను హెచ్చరించిన మద్దతు ధర కంటే కూడా తక్కువ ధరకు కొనుగోలు చేసే ప్రయత్నం చేస్తున్నడంతో రైతులు వేచి చూశారు. ఈ క్రమంలో అకాల వర్షాలతో వారం రోజుల నుండి వాతావరణ శాఖ వాళ్ళు తుఫాను హెచ్చరికలు జారీ చేసినప్పటికీ ప్రభుత్వ అధికారులు గానీ రైస్ మిల్లర్స్ (దాళారులు) కానీ స్పందించక పోవడంతో కురుస్తున్న వర్షానికి రైతాంగం ఆరబెట్టిన ధాన్యం మొత్తం తడిసి ముద్దయిందన్నారు. దీనికి ప్రభుత్వమే బాధ్యత వహించి తడిసిన ధాన్యాన్ని మద్దతు ధరకు కొనుగోలు చేయాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్.

చేశారు 20% తేమ ఉన్న ధాన్యాన్ని కూడా మద్దతు దరకు కొనుగోలు చేయాలని మిల్లర్లకు సూచించిన కలెక్టర్ ఆదేశాలను మిల్లర్లు పెడచెవిన పెట్టి రైతుల గొంతులో గులకలు పోసారని ఆయన విమర్శించారు. 1750 రూపాయలు ఉన్న మద్దతు ధరను రైస్ మిల్లర్స్ సిండికేట్ 1250 చేసి రైతన్నకి తీవ్ర నష్టాన్ని చూపెడుతుందని అయినా అధికారులు స్పందించకపోవడం చూస్తుంటే రైస్ మిల్లర్ల ప్రలోభాలు ఏ స్థాయిలో పనిచేస్తున్నాయో రైతన్న అర్థం చేసుకోవాలని ఈ సందర్భంగా ఆయన తెలిపారు. స్థానిక ప్రజాప్రతినిధి ఈ సంఘటనపై తక్షణం స్పందించి తడిసిన ధాన్యాన్ని మద్దతు ధరకు కొనుగోలు చేసే విధంగా చర్యలు తీసుకోవాలని అలాగే ప్రభుత్వ అధికారులు కలెక్టర్ తడిసిన ధాన్యాన్ని పరిశీలించాలని ఈ సందర్భంగా ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి బి.రమేష్,పిడిఎస్ యు(వి) రాష్ట్ర కార్యదర్శి కడితి సతీష్, అర్జున్, రవణ, రైతులు పాల్గొన్నారు.

## ఏపీయూడబ్ల్యూజే జిల్లా కార్యవర్గంలో పెద్దాపురంకు ప్రాధాన్యత





**పెద్దాపురం, పెన్ పవర్, మే 4:** ఏపీయూడబ్ల్యూజే కాకినాడ జిల్లా తొలి నూతన కార్యవర్గంలో పెద్దాపురం నియోజకవర్గానికి ప్రాధాన్యత లభించింది. జెఎన్టీయూ అల్యూమిని అడిటోరియంలో ఆదివారం నిర్వహించిన జిల్లా తొలి నూతన కార్యవర్గంలో పెద్దాపురం నియోజక వర్గానికి చెందిన ఐదుగురుకి స్థానం లభించింది. సీనియర్ జర్నలిస్టు దుర్రాని, యూనియన్ మాజీ అధ్యక్షుడు స్వాతి ప్రసాద్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఎన్నికల్లో భాగంగా జిల్లా ఆర్గనైజింగ్ కార్యదర్శి, కోశాధికారి, కార్యవర్గ సభ్యుడుతో పాటు ఎలక్ట్రానిక్ మీడియా విభాగంలో జిల్లా ఉపాధ్యక్షుడు, కార్యవర్గ సభ్యుడు స్థానాలను పెద్దాపురం, సామర్లకోట సభ్యులు స్వాధీనం చేసుకున్నారు. జిల్లా ఆర్గనైజింగ్ కార్యదర్శిగా పెద్దాపురంకు చెందిన రాకుర్తి రాంబాబు (సాక్షి), కోశాధికారిగా చవ్వాకుల ఈశ్వరరావు (ఆంధ్రప్రభ), జిల్లా కార్యవర్గ సభ్యుడుగా సామర్లకోటకు చెందిన ఎలిశెట్టి సత్యన్నారాయణ (విశాలాంధ్ర), ఎలక్ట్రానిక్ మీడియా విభాగం నుంచి సామర్లకోటకు చెందిన ఉప్పలపాటి చంద్రదాస్ (ఏపీటీఎస్ న్యూస్), జిల్లా కార్యవర్గ సభ్యుడుగా గోవిందలపూడి సుబ్రహ్మణ్యం (ఆర్టీవీ)లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నియోజవర్గంలో సీనియర్ జర్నలిస్టు అడపా వెంకట్రావు (సాక్షి)ను అతిథుల ఘనంగా సత్కరించారు. జిల్లా తొలి కార్యవర్గంలో ఎన్నికైన సభ్యులను పలువురు అభినందించారు.

## కిశోరి వికాసం క్లాసులు ప్రారంభించిన సర్పంచ్: నెల్లి లక్ష్మీపతి



**కొత్తపేట పెన్ పవర్ మే 2:** మండలంలోని బిళ్ళకూరు శివారు కముజువారిపాలెం గ్రామంలో గ్రామ సర్పంచ్ నెల్లి లక్ష్మి పతి ఆధ్వర్యంలో కిషోర్ వికాస్ పేరు తో సమ్మర్ క్లాసులను ఆదివారం ప్రారంభించారు. కొత్తపేట నియోజకవర్గం ప్రాజెక్ట్ కముజువారుపాలెం గ్రామంలో ప్రారంభమైన కిషోర్ వికాస్ సమ్మర్ క్లాసులు వారం లో రెండు రోజులు జరుగుతాయన్నారు. 2/5/25 నుండి 10/6/25 వరకు, జరిగే రెండు రోజులు మంగళవారం, శుక్ర వారం. సమ్మర్ క్లాసులు నిర్వహిస్తామన్నారు. ఈ సమ్మర్ క్లాస్ లో కిశోరి జాలికలకు 12 టాపిక్స్, ఆహార, ఆర్యోగం, విధ్య,రక్షణకొరకు, పోక్సో చట్టాలు కొరలు, బాల్య వివాహాల వలన కలిగే నష్టాలులు, మొదలగు వాటిపై క్లాసులు జరుగుతాయని ఈ క్లాసులు గ్రామ సచివాలయ మహిళా పోలీసులు కన్వీనర్ గా ఉంటూ ఏ ఎన్ ఎం, ఏ యు డబ్ల్యు, ఏఎన్ఎం, ఎం పీ హెచ్డ బ్ల్యు, వి యు,వి ఓ ఏ, వీరి ఆధ్వర్యంలో నిర్వహించడం జరుగుతుందని,అన్నారు ఈ అంగన్వాడి వర్కర్స్ పాల్గొన్నారు

## జాతీయ రహదారిపై డ్రంక్ అండ్ డ్రైవ్



**జగ్గంపేట, పెన్ పవర్, మే 4:** గండేపల్లి మండలం జడ్. రాగంపేట గ్రామ జాతీయ రహదారిపై ఆదివారం గండేపల్లి ఎస్సై యువి శివ నాగబాబు డ్రంక్ అండ్ డ్రైవ్ నిర్వహించారు. వాహనదారులు ఎవరూ కూడా మద్యం సేవించి వాహనాలు నడపరాదని సూచించారు. ఒకవేళ మద్యం తాగి వాహనాలు నడిపినట్లు అయితే చర్యలు తప్పవని హెచ్చరించారు. మద్యం తాగి వాహనాలు నడపడం వలన ప్రమాదాలు జరుగుతున్నాయని వాహనదారులు బాధ్యతతో మెలగాలని పేర్కొన్నారు.

## పూర్వ విద్యార్థుల సమ్మేళనం

**నాటి జ్ఞాపకాలు నేటి మధుర స్మృతులు**



**టీ నర్సాపురం, పెన్ పవర్,మే 4:** బొర్రంపాలెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో 2001ఒ2002 బ్యాచ్ పూర్వ విద్యార్థులు ఆదివారం సమావేశమయ్యారు. నాటి విద్యార్థులు23 సంవత్సరాలు తరువాత మరలాఆదివారంకలుసుకున్నారు. ఈ సందర్భంగా అలనాటి జ్ఞాపకాలను ఒకరికి ఒకరు నెమరు వేసుకున్నారు. నాటి ఉపాధ్యాయులకు చిరు సత్కారం నిర్వహించారు. చదువుకునే రోజుల జ్ఞాపకాలను రానున్న రోజుల్లో అందరం కలిసికట్టుగా పదిలం చేసుకోవడం కోసం కృషి చేద్దామని మననం చేసుకున్నారు. ఉల్లాసంగా ఉత్సాహంగా ఉదయం నుండి సాయంత్రం వరకు నాటి తరగతి గదుల సంభాషణలను, నేడు ఉన్న పరిస్థితులను ఒకరికి ఒకరు పరిచయం చేసుకున్నారు. అందరూ కలిసి గ్రూప్ ఫోటో దిగారు. పూర్వ విద్యార్థుల కలయికలో ఆనాటి విద్యార్థిని విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## భగీరథ చిత్ర పటానికి పూలమాలలు అలంకరించి పుష్పగుచ్ఛాలతో ఘనంగా నివాళులర్పించారు...



అమలాపురం మే 4: భగీరథ మహర్షి కఠోర తపస్సుతో గంగను దివి నుంచి భువికి తీసుకుని వచ్చారని కలెక్టరేట్ పరిపాలన అధికారికె కాశీ విశ్వేశ్వరరావు పేర్కొన్నారు ఆదివారం వైశాఖ శుద్ధ సప్తమిని పురస్కరించుకుని సగరుల కుల గురువైన భగీరథ మహర్షి జయంతిని అధికారికంగా నిర్వహించా లన్న ప్రభుత్వాదేశాల మేరకు స్థానిక కలెక్టరేట్ నందు జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో భగీరథ చిత్ర పటానికి పూలమాలలు అలంకరించి పుష్పగుచ్ఛాలతో ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా పరిపాల నాధికారి మాట్లాడుతూ సగరుల కులదైవం భగీరథ మహర్షి కఠోరమైన దీక్షతో దివి నుంచి భువికి గంగను తీసుకొని వచ్చారని, ఎవరైనా కష్టపడి పట్టుదలతో అనుకు న్నది సాధిస్తేవారిని భగీరథు నితో పోలుస్తారని, కఠోర శ్రమ చేసి దేన్నైనా సాధిస్తే భగీరథ ప్రయత్నం చేశాడని కొనియా డుతారన్నారు. భగీరథుడు గంగను భువికి తీసుకు వచ్చి న మహాముని అన్నారు గంగను భువికి తెచ్చిన. భగీరథ మహర్షిని స్మరించడం, పూజించడం మనందరి కర్త వ్యమని వెల్లడించారు.భగీరథ మహర్షి జయంతి సందర్భంగా సగర కులస్తులకు శుభాకాం క్షలు తెలిపారు జలం ఉన్నచో టే సంస్కృతి, నాగరికతల వికాసం జరుగుతుందని ఉద్ఘాటించారు. ప్రజల శ్రేయస్సు కోసం గంగను భూమిపైకి తీసుకువచ్చిన మహర్షి భగీ రథుని త్యాగం,దృఢనిశ్చయం మన భారతీయ సంప్రదాయా నికి గొప్ప ముద్ర వేశాయని అభివర్ణించారు.భగీరథుని స్ఫూర్తితోనే ప్రభుత్వం సాగునీటి రంగాన్ని ప్రాధా న్యతగా తీసుకుందన్నారు. భగీరథ మహర్షి జయంతిని అధికారిక ఉత్సవంగా నిర్వ హించడం మన సంస్కృతిపై ఉన్న గౌరవానికి నిదర్శనమ న్నారు. జిల్లా వెనుకబడి న తరగతుల సంక్షేమ అధికారి రమేష్ మాట్లాడుతూభగీరథ మహర్షి, తన పట్టుదలతో స్వర్గం నుండి గంగా నదిని భూమికి తెచ్చిన గొప్ప వ్యక్తిని ఆయనను స్మరించుకోవడం మనందరి కర్తవ్యం అన్నారు.భగీరథుని కృషి ఆయన పట్టుదల, మనం దరికీ స్ఫూర్తిదాయకమ న్నారు భగీరథ మహర్షి ఆశయాలను పట్టుదలను ఆదర్శంగా తీసుకుని అందరూ ముందుకు సాగాలని ముఖ్యంగా విద్యార్థులు ఆయన యొక్క పట్టుదలను స్ఫూర్తిగా తీసుకొని తమ యొక్క ఉజ్వల భవిష్య త్తును ఉన్నతంగా తీర్చిదిద్దుకో వాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వెనుక బడిన తరగతుల సంక్షేమ అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

## అమరావతి నిర్మాణం అక్రమాల పుట్ట....

**అన్యాయం పై ప్రశ్నించే మనిషి ఎందుకు ప్రశ్నించడం లేదు...**

**కూటమి పై కోనసీమ వైసీపీ అధ్యక్షులు చిర్ల ఫైర్...**



**స్టాఫ్ రిపోర్టర్, పెన్ పవర్, అమలాపురం, మే 4 :** ప్రజలకు అందాల్సిన డబ్బును అమరావతి కు మళ్లీస్తున్నారని, అందులో కమిషన్ రూపంలో నేతలు లాక్కొవడానికి ఎక్కువుగా ఉంటుందని డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా అధ్యక్షులు చిర్ల జగ్గిరెడ్డి కూటమి ప్రభుత్వం పై ఫైర్ అయ్యారు. ప్రశ్నించేందుకు నేను ఉన్నాను అని చెప్పిన పవన్ కళ్యాణ్ జరుగుతున్న అన్యాయాలపై ప్రశ్నించడే అంటూ జగ్గిరెడ్డి ప్రశ్నలు వేశారు. జిల్లాలో ధాన్యం కొనుగోలు కేంద్రాలను పునః ప్రారంభించాలని జగ్గిరెడ్డి డిమాండ్ చేశారు. ధాన్యం కొనుగోళ్లలో కూటమి ప్రభుత్వ వైఫల్యాలపై త్వరలోనే జిల్లా వైస్సార్సీపీ ఆధ్వర్యంలో ఉద్యమం చెప్పడతామన్నారు. ఈ కార్యక్రమం లో ఎమ్మెల్సీ లు కుడుపూడి సూర్య నారాయణ, బొమ్మి ఇజ్రాయల్, మాజీ మంత్రి గొల్లపల్లి సూర్యారావు, అమలాపురం ఇంచార్జి పినిపే శ్రీకాంత్, పి గన్నవరం ఇంచార్జి గన్నవరపు శ్రీను, చెల్లుబోయిన శ్రీను, పార్టీ స్థానిక సంస్థల ప్రజా ప్రతినిధులు,

## నిత్యం దంచి కొడుతున్న వర్షం



**వై రామవరం, పెన్ పవర్, మే 4 :** ప్రతిరోజు ఏదో ఒక సమయంలో వర్షం దంచి కొడుతుందని పలువురు అంటున్నారు.

ఉరుములు, మెరుపులకు తోడు పిడుగులు కూడా పడుతున్నాయని స్థానికులు తెలిపారు. గురువారం అర్ధరాత్రి భారీ వర్షం కురిసిందని,శుక్రవారం సాయంత్రం వర్షం కురిసిందని, శనివారం మధ్యాహ్నం 3 గంటల సమయంలో భారీగా వర్షం కురిసిందని, ఆ సమయంలో పిడుగు కూడా పడిందని స్థానికులు తెలిపారు. ఆదివారం ఉదయం పది గంటల నుండి మధ్యాహ్నం ఒంటిగంట వరకు ఓ మోస్తరుగా వర్షం కురుస్తూనే ఉంది అని తెలిపారు. ప్రస్తుతం కురుస్తున్న వర్షాలు వల్ల ఏజెన్సీలో రైతన్నలకు ఏ విధమైన నష్టం లేకపోయినా, వేసవి తాపం నుండి పూర్తిగా ఉపశమనం ఏర్పడిందని అంటున్నారు.

## స్థానిక సమస్యల పరిష్కారంలో కూటమి నాయకులు,అధికారులు ప్రత్యేక చొరవ చూపాలి ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్





**పెదపాడు, పెన్ పవర్, మే:4:** కొత్తూరు గ్రామంలో ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ పర్యటించారు. ఈ సందర్భంగా గ్రామంలోని యాదవుల బజార్లో అద్వాన స్థితిలో ఉన్న మురుగునీటి డ్రెయిన్ సమస్యను స్థానిక కూటమి నాయకులు, ప్రజలు ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు. వెంటనే స్పందించిన ఎమ్మెల్యే సంబంధిత అధికారులకు ఫోన్ చేసి, డ్రైన్ సమస్యను సత్వరమే పరిష్కరించడంతోపాటు నూతన డ్రైన్ పై కాలినడక బాట కూడా నిర్మించే లాగా చర్యలు చేపట్టాలని అదేవిధంగా మండలంలోని పెండింగ్ లో ఉన్న ఇతర మురుగునీటి డ్రైఇన్ ల నిర్మాణ పనులు కూడా సత్వరమే పూర్తి చేసేలా అధికారులు చర్యలు చేపట్టాలని చింతమనేని ప్రభాకర్ సూచించారు,ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు గారపాటి రామసీత,క్లస్టర్ ఇంచార్జీ మందపాటి వేంకటేశ్వర రావు, ఎంపీటీసీ పల్లబోతు శ్రీనివాస్ రావు, నియోజకవర్గ రైతు సంఘం అధ్యక్షులు పెద్దిబోయిన విశ్వనాథం సహా పలువురు స్థానిక ప్రజాప్రతినిధులు, కూటమి నాయకులు పాల్గొన్నారు.

## రైతంగం అధైర్య పడద్దు :జెసి రాహుల్ కుమార్ రెడ్డి





**పెనుమంట్ర,పెన్ పవర్, మే-04:** పోడూరు మండలం జగన్నాధపురం గ్రామంలో అకాల వర్షం కారణంగా రైతుల పొలాల్లో కళ్ళలలోని తడిసిన ధాన్యాన్ని జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి ఆదివారం పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా జాయింట్ కలెక్టర్ రైతులతో మాట్లాడుతూ ఎవరూ ఆందోళన పడాల్సిన అవసరం లేదని, వర్షానికి తడిసిన ధాన్యాన్ని కొనుగోలు చేయడానికి చర్యలు తీసుకుంటామని రైతులకు భరోసా ఇచ్చారు. తడిసిన ధాన్యాన్ని ఆరబెట్టి రైతు సేవ కేంద్రాలకు తరలించేందుకు ఏర్పాటు చేసుకోవాలన్నారు. ఇంకా వర్షాలు కురవనున్న దృష్ట్యా టార్పాలిన్లతో ఉన్న ధాన్యం తడవకుండా చూడాలన్నారు. రైతులకు కావలసిన గొనె సంచులను రైతు సేవా కేంద్రాల ద్వారా తీసుకోవచ్చు అన్నారు. ఏమైనా ఇబ్బందులు ఉంటే రైతులు తమ దృష్టికి తీసుకువస్తే సత్వరమే పరిష్కరిస్తానన్నారు. నర్సాపురం ఆర్డీవో దాసిరాజు మాట్లాడుతూ తడిసిన ధాన్యాన్ని కొనుగోలు చేసేందుకు ప్రభుత్వం అన్ని చర్యలు చేపడుతుందని అన్నారు. ఇందుకోసం 11 లక్షల గొనె సంచులను సిద్ధం చేస్తున్నట్లు తెలిపారు. ధాన్యం కనీసం మద్దతు ధర కంటే తక్కువ ధరకు అమ్ముకోవలసిన పనిలేదని ఆయన రైతులకు సూచించారు. తహసిల్దార్ సయ్యద్ మౌలానా ఫాజిల్, వ్యవసాయ శాఖ అధికారి సత్యనారాయణ, వీఆర్వో, తదితరులు, సిబ్బంది ఉన్నారు.

## వాడపల్లి చందన వెంకన్నకు 50,000 రూ విరాళం



**ఆత్రేయపురం పెన్ పవర్ మే 4:** డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోసం జిల్లా ఆత్రేయపురం మండలం వాడపల్లి గ్రామంలో వేంచేసి యున్న కలియుగ దైవం వాడపల్లి వెంకన్న అలివేలు మంగ పద్మావతి సమేతంగా కొలువై ఉన్న స్వయంభూ క్షేత్రానికి తెలుగు రాష్ట్రాల నుండి భక్తులు వేలాది గా తరలిస్తున్నారు. ఆదివారం ఆలయ సన్నిధిలో స్వామివారికి విశిష్ట సేవా పూజా కార్యక్రమాలు ఆలయ అర్చకులు ఘనంగా నిర్వహించారు. కాతేరు కు చెందిన వెంకటేష్, ప్రణవి చౌదరి వారి కుటుంబ సభ్యులు నూతనంగా నిర్మిస్తున్న అన్నదాన భవన నిర్మాణానికి 50116 రూ, విరాళం అందించారు. వీరిని ఆలయ అర్చకులు వేదఆశీర్వచనం అందించగా సూపరిండెంట్ పి. రాంబాబు స్వామివారి చిత్రపడాలని అందించారు.

## బెల్ట్ షాపు నిర్వాహకుడి అరెస్టు, మద్యం సీసాల స్వాధీనం

**పెనుమంట్ర,పెన్ పవర్,మే-04:** ఆచంట మండలం నీరుల్లిపాలెం గ్రామంలో లో పి వసంతరావు అను వ్యక్తిని అరెస్టు చేసి అతని వద్ద నుండి 7 మద్యం బాటిళ్ళును స్వాధీనం చేసుకోవడం జరిగిందని పాలకొల్లు ప్రొహిబిషన్ మరియు ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ మద్దాల శ్రీనివాస్ తెలియ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బెల్ట్ షాపులు నిర్వహిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ దాడులలో ఎస్ఐలు పి.మహేష్, జి.రఘు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

## మరిడమ్మ దేవస్థానంలో అన్నదానం



**పెద్దాపురం, పెన్ పవర్, మే 4 :** భక్తుల పాలిట కొంగుబంగారంలా విరాజిల్లుతున్న పెద్దాపురం మరిడమ్మ అమ్మవారి దేవస్థానంలో ఆదివారం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.. భక్తుల సౌకర్యార్థం వారం వారం ఈ అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఆలయ అసిస్టెంట్ కమీషనర్ కె. విజయలక్ష్మి తెలిపారు. అలాగే భవిష్యత్తులో నిత్య అన్నదాన కార్యక్రమం నిర్వహించేందుకు చర్యలు చేపట్టనున్నట్లు ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం సీనియర్ అసిస్టెంట్ ఎస్.వెంకటరమణ, ఆలయ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## నలుగురు పేకాట రాయుళ్లు అరెస్ట్

**జగ్గంపేట, పెన్ పవర్, మే 4:** జగ్గంపేట మండలం మల్లిశాల గ్రామ శివారులో పేకాట ఆడుతున్నట్లు సీఐ వై ఆర్ కే శ్రీనివాస్ కు సమాచారం రావడంతో ఆదివారం జగ్గంపేట ఎస్సై టీ రఘునాథరావు తన సిబ్బందితో దాడి చేశారు. ఈ దాడిలో నలుగురు పేకాటరాయుళ్లను అరెస్టు చేసి, వారి వద్ద నుంచి రూ.6180 నగదు స్వాధీనం చేసుకున్నట్లు ఎస్సై రఘునాథరావు తెలిపారు. దీనిపై కేసు నమోదు చేశామని వారిని కోర్టులో హాజరు పరుస్తామన్నారు.

# నగర అభివృద్ధికి అసోసియేషన్ల కీలక పాత్ర

శ్రీకాంత్ నగర్ ను మోడల్ కాలనీగా తీర్చిదిద్దుతాం: ఎమ్మెల్యే వెలగపూడి





**స్టాఫ్ రిపోర్టర్ పెన్ పవర్ విశాఖపట్నం మే 4:** 13వ వార్డు శ్రీకాంత్ నగర్ ను మోడల్ కాలనీగా అభివృద్ధి చేస్తా. తూర్పు నియోజకవర్గ శాసనసభ్యులు వెలగపూడి రామకృష్ణ బాబు.జీవీఎంసీ జోన్ 2 పరిధి శ్రీకాంత్ నగర్ కాలనీ సరిహద్దులను సూచించే శ్రీకాంత్ నగర్ ముఖద్వారా శిలాఫలకాన్ని ఎమ్మెల్యే చేతుల మీదుగా ప్రారంభించారు.కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ఆయన మాట్లాడుతూ బి ఆర్ టి ఎస్ రోడ్డు విస్తరణలో భాగంగా అప్పటి కమిషనర్ విశిష్ట సేవలను గుర్తించిన కాలనీవాసులు ఈ ప్రాంతానికి అప్పటి జీవీఎంసీ కమిషనర్ శ్రీకాంత్ పేరును శ్రీకాంత్ నగర్ గా నామకరణం చేశారు. అప్పటినుండి శ్రీకాంత్ నగర్ దపాదపాలుగా అభివృద్ధి చెంది అతి విలాసవంతమైన రోడ్లు, విలాసవంతమైన భవంతులతో ఆధునీకరణ ఉట్టిపడుతూ స్మార్ట్ సిటీ కి అనుగుణంగా అడుగులు వేస్తూ ఉన్న ఈ కాలనీకి మౌలిక సదుపాయాలు కల్పిస్తానని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు.ఈ సందర్భంగా ప్రధాన కాలువకు అనుకుని ఉన్న ప్రాంతంలో గ్రీన్ బెల్ట్ ఏర్పాటు చేసి మొక్కలు నాటి కార్యక్రమాన్నీ ఆయన ప్రారంభించారు. జిమ్ ఏర్పాట్లు మరియు వ్యాయామ సంబంధించిన పరికరాలను ఏర్పాటు చేస్తానని,రిటైరింగ్ వాలు పనులకు అధికారులతో మాట్లాడతానని,కాలనీ ప్రజల అభిప్రాయం మేరకు అవసరమైన అభివృద్ధి పనులు చేపడతామని నగర అభివృద్ధికి కాలనీలా అసోసియేషన్ సభ్యులు కీలక పాత్ర పోషిస్తున్నారనిఅన్నారు. ఈ సందర్భంగా శ్రీకాంత్ నగర్ ప్రజలు ఎమ్మెల్యేను ఘనంగా సన్మానించారు.కాలనీ అభివృద్ధిలో టిడిపి ఆర్గనైజింగ్ సెక్రటరీ ఒమ్మి సన్యాసిరావు కీలకపాత్ర పోషించారని, అసోసియేషన్ సభ్యులు ఆయనను అభినందించారు. కార్యక్రమంలో శ్రీకాంత్ నగర్ ఓనర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు ఏ ఏడుకొండలు. వైస్ ప్రెసిడెంట్ శ్రీనివాసరెడ్డి. కార్యదర్శి బాబు.ట్రెజరర్ లక్ష్మణ్ రాజు.జాయింట్ ట్రెజరర్ డాక్టర్ సాయి.గౌరవ అధ్యక్షులు డాక్టర్ కిరణ్.నీలి గిరిసారధి.శ్రీరాములు మరియు లీగల్ అడ్వైజర్ నీలి పైడిరాజు. 13వ వార్డు టిడిపి అధ్యక్షుడు పాత్రకొండ ధర్మారావు.స్థానిక ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# పద్మశ్రీ మందకృష్ణను కలిసిన కొండేపూడి కుటుంబ సభ్యులు

సంతాప సభకు నా బాధ్యతగా వస్తాను మందకృష్ణ మాదిగ



**పాయకరావుపేట, పెన్ పవర్, మే 5** తొలి తరు ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు కొండేపూడి శ్యాంబాబు మాదిగ సంతాప సభకు పద్మశ్రీ మందకృష్ణ మాదిగ రావాలని హైదరాబాద్ వెళ్లి ఆహ్వానం పలికినట్లు కొండేపూడి శ్యాంబాబు మాదిగ కుమారులు ప్రముఖ న్యాయవాది కొండేపూడి ఉదయ్ కుమార్ పేర్కొన్నారు. ఈ మేరకు పద్మశ్రీ మందకృష్ణ మాదిగ అన్న నివాసంలో ఆయనను కలిసి విషయం విషయం తెలియజేయగా ఆయన సానుకూలంగా స్పందించి శామ్ బాబు అన్న సంతాప సభకు నా బాధ్యతగా ఇచ్చేస్తానని సానుకూలంగా స్పందించి సుమారు గంటన్నర సేపు మాట్లాడినట్లు అలాగే త్వరలో కాకినాడకు కృష్ణ మాదిగ అన్న రాబోతున్నారని ఈ సందర్భంగా తెలియజేశారు.

# ప్రిన్సిపాల్ కృషి ఫలితమే ప్రహరీనిర్మాణానికి నిధులు విడుదల



**చింతపల్లి పెన్ పవర్ మే 4 :** చింతపల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రహరీ నిర్మాణానికి కోటీ 40 లక్షల రూపాయలతో మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం నిధులతో నిర్మించ తలపెట్టిన ప్రహరీ గోడ నిర్మాణానికి చింతపల్లి జడ్పిటిసి పోతురాజు బాలయ్య డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ విజయభారతి కలసి శనివారం భూమి పూజ శంకుస్థాపన చేశారు జడ్పిటిసి పోతురాజు బాలయ్య మాట్లాడుతూ ఈ కళాశాలలో విద్యార్థిని విద్యార్థులకు అధ్యాపకులకు సౌకర్యార్థం కళాశాల ప్రహరీ గోడ అవసరమని గుర్తించి కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ విజయభారతి సిబ్బంది కలిసి జిల్లాకలెక్టర్,ప్రజాప్రతినిధులకు పలుమార్లు వినతి పత్రాలు ఇవ్వడం జరిగింది ప్రహరీ నిర్మాణానికి నిధులు విడుదల కృషి చేయడంఅభినందనీయం అని అన్నారు పూర్తి అయితే డాక్టర్ విజయభారతి కృషి తరతరాలు నిలిచిపోతుందని ఆయన అభిప్రాయం వ్యక్తం చేశారు ఈ కార్యక్రమానికి మండల కో ఆప్షన్ సభ్యులు షేక్ నాజరవల్లి కళాశాల వైస్ ప్రిన్సిపల్ శ్రీనివాస పాత్రుడు డాక్టర్ రమణ, లీలాపావని, జగత్ రాయ్ తదితరులు పాల్గొన్నారు

# వాడపల్లి వెంకన్న దివ్య చరిత్ర ప్రదర్శన





స్వామివారి చరిత్ర కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే బండారు సత్యానందరావు..

**ఆత్రేయపురం పెన్ పవర్ మే 4** డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా ఆత్రేయపురం మండలం వాడపల్లి గ్రామంలో వేంచేసి యున్న చందన స్వరూపుడు వెంకటేశ్వర స్వామి అలివేలు మంగ పద్మావతి సమేతంగా కొలువై యున్న స్వయంభు క్షేత్రానికి తెలుగు రాష్ట్రాల నుండి తండోపతండాలుగా భక్తులు తరలు వచ్చి ఆ చందన స్వరూపుడు నిలువెత్తు దర్శనం చేసుకుంటున్నారు. ఆదివారం స్వామివారి దివ్య చరిత్రను ఆలయ సన్నిధిలో ప్రదర్శించారు. ఈ కార్యక్రమానికి కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు. పాల్గొన్నారు. వీరిని ఆలయ అధికారులు ఆలయ మర్యాదలతో స్వాగతించి ఆలయ అర్చకులు స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి వేద ఆశీర్వచనం చేసి తీర్థప్రసాదాలు అందించారు. స్వామివారి దివ్య చరిత్రను శ్రీ సత్య సాయి బాల వికాస్ లొల్ల చిన్నారులతోనృత్య ప్రదర్శన అందరినీ ఆకట్టుకుంది. ఈ కార్యక్రమంలో ఆలయ ఉప కమిషనర్ నల్ల సూర్య చక్రధర్ రావు, మండల టిడిపి అధ్యక్షులు ముదునూరి వెంకటరాజు, లొల్ల గ్రామ సర్పంచ్ కాయల జగన్నాథరావు, కోటమ నాయకులు పాల్గొన్నారు.

# పెద్దాపురం బార్ అసోసియేషన్ ఎన్నికల సందడి

**పెద్దాపురం, పెన్ పవర్, మే 4 :** పెద్దాపురం కోర్టులో బార్ అసోసియేషన్ ఎన్నికల సందడి నెలకొంది. 2025 - 26 సంవత్సరానికి సంబంధించి పెద్దాపురం బార్ అసోసియేషన్ ఎన్నికలకు సంబంధించిన నామినేషన్ల స్వీకరణ ప్రక్రియ శనివారం ప్రారంభమైంది. ఈ నేపథ్యంలో జనరల్ సెక్రటరీ పదవికి సీనియర్ న్యాయవాది ఎస్.కె వల్లిబాబు ఆదివారం నామినేషన్ దాఖలు చేసినట్లు ఎన్నికల అధికారులు సారా మురళీ శ్రీనివాస్, వందే విజయ రాజ్ కుమార్, డాక్టర్ కె.ఎస్. నాయుడు తెలిపారు. నామినేషన్ దాఖలు చేసేందుకు ఈనెల ఐదవ తేదీతో గడువు ముగుస్తుందని ఎన్నికల అధికారులు తెలిపారు.



# చేరికలు లేని జనసేన.. అసలు రీజన్ ఇదేనటగా?

**హైదరాబాద్ పెన్ పవర్:** జనసేనలో చేరికలు నిలిచిపోయాయి. గత కొద్ది రోజుల నుంచి కార్పేటర్లు మినహాయించి అదీ అవసరమైన విశాఖ వంటి ప్రాంతాలల మాత్రమే చేరికలు జరిగాయి. అంతే తప్ప ఒక స్థాయి నేతలు ఎవరూ జనసేనలో చేరకపోవడానికి కారణాలేంటన్న దానిపై పార్టీలో చర్చ జరుగుతుంది. కూటమి ప్రభుత్వం ఏర్పటయిన తొలినాళ్లలో జనసేనలో భారీ స్థాయిలో చేరికలు కొనసాగాయి. మాజీ మంత్రి బాలినేని శ్రీనివాసులురెడ్డి, మాజీ ఎమ్మెల్యేలు సామినేని ఉదయ భాను, కిలారు రోశయ్య తదితరులు పార్టీలో చేరారు. దీంతో ఇంకా అనేక మంది క్యూ లో ఉన్నారన్న ప్రచారం సాగింది. అయితే కొందరు నేతలు టీడీపీ వైపు వెళ్లిపోయారు. కాపు సామాజికవర్గమయినాఆళ్ల నాని టీడీపీలో చేరిపోయారు.




**యాక్టివ్ గా లేకపోవడంతో...**

అయితే చేరిన వారంతా పెద్దగా యాక్టివ్ గా లేకపోవడంతో పాటు వారికి ప్రాధాన్యత కూడా దక్కడం లేదన్న అభిప్రాయం బలంగా ఏర్పడింది. జనసేనలో చేరితే అక్కడ పవన్ కల్యాణ్ వద్దకు వెళ్లాలంటే ముందు చాలా మంది నేతలను దాటుకుని వెళ్లాల్సి ఉంటుందని, కండువా కప్పే సమయంలో తప్ప మరోసారి ఆయనను కలిసే అవకాశముండదని అర్థమయింది. వైసీపీలో జగన్ తరహాలోనే ఇక్కడ కూడా ఉండటంతో రెండింటికీ పెద్ద తేడా ఏముందన్న ప్రశ్న అందరిలోనూ కలుగుతుంది. తోట త్రిమూర్తులు వంటి వారు కూడా జనసేనలోకి వస్తారని, తూర్పు, పశ్చిమ గోదావరి జిల్లాల నుంచి పెద్దయెత్తున నేతలు వచ్చి చేరిపోతారన్న ప్రచారం చివరకు ప్రచారానికే పరిమితమయింది.

**ఆసక్తి చూపని పవన్...**

కానీ చేరికలకు పవన్ కల్యాణ్ పెద్దగా ఆసక్తి కనపర్చడం లేదని తెలిసింది. నేతలు ఎక్కువయ్యే కొద్దీ అనవసర టెన్షన్ తప్ప మరొకటి ఉండదని భావించి పవన్ కల్యాణ్ చేరికలకు సుముఖంగా లేరంటున్నారు. ప్రస్తుతం సాఫీగా సాగుతున్న పార్టీలో కొత్త వారిని చేర్చుకుని తలనొప్పులు తెచ్చుకోవడం ఎందుకని ఆయన ఆలోచన చేస్తున్నారని అంటున్నారు. విశాఖ నేత అవంతి శ్రీనివాస్ జనసేనలో చేరేందుకే వైసీపీకి రాజీనామా చేసినప్పటికీ పవన్ నుంచి గ్రీన్ సిగ్నల్ రాకపోవడంతో ఆయన టీడీపీలో చేరేందుకు సిద్ధమవుతున్నారని తెలిసింది. ఇలా అనేక మంది నేతలు ప్రయత్నించినప్పటికీ పవన్ కల్యాణ్ రెడ్ సిగ్నల్ వేయడంతోనే వారు ప్రస్తుతం వైసీపీలో కొనసాగుతున్నారని కూడా అంటున్నారు.

**ఉన్న పార్టీలోనే ఉండి...**

మరొకవైపు కూటమి ప్రభుత్వం ఇప్పటి వరకూ ఇచ్చిన హామీలను అమలు చేయకపోవడంతో ప్రజల్లో కొంత అసంతృప్తి బయలుదేరిందని, కేవలం అమరావతి మీదనే ఫోకస్ పెట్టడం, రాజధాని నిర్మాణానికే నిధులు కేటాయించడం, సూపర్ సిక్స్ హామీలను అమలు చేయకపోవడంతో ప్రజలు విసిగిపోయి ఉన్నారని, అందుకే జనసేన, టీడీపీలో చేరడం కంటే వైసీపీలో కొనసాగడమే మంచిదన్న ఆలోచనలో కూడా కొందరు ఉన్నారు. నేతలు అన్ని లెక్కలు వేసుకున్న తర్వాత ఇతర పార్టీలో చేరడం కంటే ఉన్న పార్టీలోనే ఉండి తమ అదృష్టాన్ని పరీక్షించుకోవచ్చన్న భావనలో ఉన్నారని చెబుతున్నారు. మొత్తం మీద జనసేనలో చేరికలు లేవని అంటున్నారు. మరి ఏది నిజమనేది చూడాలి

# మూడేళ్లలో రాజధాని పనులు ముగించేస్తారా? ప్రకృతి సహకరిస్తుందా?




**హైదరాబాద్ పెన్ పవర్:** అమరావతి రాజధాని రీలాంచ్ పనులు ప్రారంభం కానున్నాయి. ప్రధాని నరేంద్ర మోదీ శంకుస్థాపన పూర్తయిన తర్వాత పాత డిజైన్లతోనే నిర్మించాలని నిర్ణయించారు. ఇప్పటికే సచివాలయం, హైకోర్టు, అసెంబ్లీ భవనాలకు సంబంధించిన డిజైన్లు పూర్తి కావడంతో పాటు వాటికి సంబంధించిన టెండర్ల ప్రక్రియ కూడా పూర్తి కావడంతో ఇక నిర్మాణ పనులు ఊపందుకోనున్నాయి. ప్రధాని నరేంద్ర మోదీ ఆశీనులైన వేదిక నుంచి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మూడేళ్లలో అమరావతి రాజధాని పనులను పూర్తి చేస్తామని చెప్పారు. మోదీ కూడా తన ప్రసంగంలో మూడేళ్లలో పూర్తి అవుతుందని తెలిపారు. దీంతో అమరావతి రాజధాని నిర్మాణ బాధ్యతలన్నీ మున్సిపల్ మంత్రి నారాయణకు చంద్రబాబు నాయుడు అప్పగించారు.

**ఎంత కష్టపడినా...**

అయితే మూడేళ్లలో అమరావతి నిర్మాణపనులు పూర్తి కావడం అంటే ఆషామాషీ కాదు. 365 రోజులు 24 %శ% 7 పనిచేసినా సమయం సరిపోతుందా? అన్న అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. పునాదులు తీయడం నుంచి నిర్మాణాలు పూర్తి చేయాలంటే అంత సులువు కాదని ఇంజినీరింగ్ నిపుణులు చెబుతున్నారు. ఒక్కొక్క టవర్ నిర్మాణం చేయాలంటే ఎంతో సమయం తీసుకుంటుంది. అందుకు అవసరమైన ముడిసరుకుతో పాటు అనుభవజ్ఞులైన ఇంజినీర్లతో పాటు కార్మికులు కూడా అవసరం. అంతా తీసుకున్నా ఆంధ్రప్రదేశ్ ప్రత్యేక పరిస్థితులు రాజధాని నిర్మాణ పనులకు తరచూ అంతరాయం ఏర్పరచే అవకాశముందని అంచనాలు వినపడుతున్నాయి.

**వర్షాలు.. తుపానులు...**

సముద్ర తీర ప్రాంతం ఉన్న రాష్ట్రం కావడంతో నిత్యం వర్షాలతో పాటు తుపానులు కూడా ఏడాదిలో ఎక్కువ సార్లు వస్తుంటాయి. జులై నెల వచ్చిందంటే ఇక వర్షాలు మామూలుగా పడవు. ఆగస్టు నుంచి కొంత వర్షాల విషయంలో తెరిపి ఇచ్చినప్పటికీ అక్టోబరు, నవంబరు నెలలో తుపానులు పొంచి ఉన్నాయి. సముద్ర తీర ప్రాంతానికి అమరావతి దగ్గరగా ఉండటంతో ఈదురుగాలులతో పాటు భారీ వర్షాలు పడితే పనులకు ఆటంకం ఏర్పడే అవకాశాలున్నాయంటున్నారు. మే నెలలో డిజైన్లు ఖరారయి పనిలో దిగి పునాదులు తవ్వేసరికి జులై వచ్చేస్తుంది. ఇక వర్షాలతో పనులు ముందుకు సాగే అవకాశం లేదు. పోలవరం పనులే పదేళ్ల నుంచి వివిధ ఆటంకాలతో పూర్తి కాకపోవడాన్ని చూసినట్లు ఇంజినీర్లు చెబుతున్నారు. వేసవిలో కూడా అకాల వర్షాలు ముంచెత్తుతున్నాయి.

**కృష్ణానదికి వరద ముప్పు...**

మరో వైపు కృష్ణానదికి వరద ముప్పు ఎప్పుడూ పొంచి ఉంటుంది. వరద వస్తే మాత్రం అమరావతి ప్రాంతంలో నీరు చేరుతుంది.

ఇది కూడా పనులకు ఆటంకంగా మారతాయి. వీటికి తోడు పండగలు, పబ్బాలు ఇలా అన్ని కలుపుకుంటూ పోతే మూడేళ్ల సమయం ఇంత పెద్ద సమయంలో పనులు పూర్తి చేయడం సాధ్యం కాకపోవచ్చన్నది ఇంజినీరింగ్ నిపుణుల అంచనా. ఏదైనా ఒక భవనం అయితే పూర్తి చేయవచ్చు కానీ.. యుద్ధ ప్రాతిపదికపై అన్ని హంగులతో బరిలోకి దిగినా ప్రకృతి ఏ మేరకు రాజధాని నిర్మాణానికి సహకరిస్తుందన్నది ఇప్పుడు అందరిలోనూ టెన్షన్ రేపుతుంది. అయితే చంద్రబాబు ఆదేశాల మేరకు టెండర్లు దక్కించుకున్న సంస్థలు వీలయినంత త్వరగా పనులు ప్రారంభించి పూర్తి చేయాలన్న లక్ష్యంతో బరిలోకి దిగుతున్నారు. చూడాలి మరి ఏం జరుగుతుందో?

## శిక్షణా ఐపీఎస్ సుస్మితకు ఘనంగా వీడ్కోలు



**కాకినాడ.పెన్ పవర్ మే 4 :** జిల్లాలో శిక్షణ పూర్తి చేసుకున్న ఐపీఎస్–2023 బ్యాచ్ ఆర్. సుస్మిత, తదుపరి శిక్షణకు రాష్ట్ర డీజీపీ కార్యాలయం, మంగళగిరి వెళుతున్న సందర్భంగా జిల్లా పోలీసు యంత్రాంగం ఆదివారం ఘన వీడ్కోలు పలికారు.తమిళనాడు రాష్ట్రంలోని కడలూరుకు చెందిన కుమారి సుస్మిత 2023 సంవత్సరంలో ఐపీఎస్ సెలెక్ట్ అయ్యి,శిక్షణ నిమిత్తం, కాకినాడ జిల్లాలో సుమారు 5 నెలలు పాటు, జిల్లా పోలీస్ కార్యాలయం,కాకినాడ రెండవ పట్టణ పోలీస్ స్టేషన్, తిమ్మాపురం పోలీస్ స్టేషన్లలో శిక్షణ పొందారు.కుమారి సుస్మిత మాట్లాడుతూ, తనకు జిల్లా ఎస్పీ బిందు మాధవ్ శిక్షణలో చట్టపరమైన పరిపాలనాపరమైన అనేక అంశాలు తెలియచేసినట్లు, తాను కాకినాడ జిల్లా నందలి పోలీస్ స్టేషన్ల నందు ప్రజా సమస్యల పరిష్కారం, కేసుల దర్యాప్తులో అనేక విషయములు తెలుసుకున్నట్లు తెలియజేశారు. జిల్లా పోలీసులు, ప్రజలు తనను ఎంతో ఆదరించారని, ఇక్కడవారిని మరిచిపోలేనని తెలియజేశారు. అదనపు ఎస్పి ఎఆర్ ఎస్. శ్రీనివాసరావు, కాకినాడ ఎస్డీపివో మనీష్ దేవరాజ్ పాటిల్,సిఐ డీసీఆర్బీ ఈశ్వరుడు, కాకినాడ రూరల్ సిఐ చైతన్య కృష్ణ,పలువురు ఎస్సైలు సిబ్బంది హాజరు అయ్యి, ఘనంగా వీడ్కోలు పలికారు.

## నీట్ పరీక్ష కేంద్రాలను పరిశీలించిన ఆర్డిఓ ఎస్ మల్లిబాబు



**కాకినాడ.పెన్ పవర్ మే 4 :** నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ ఆధ్వర్యంలో వైద్య కళాశాల అర్హత పరీక్షా ఆదివారం నిర్వహించారు.దీనిలో భాగంగా కాకినాడ జేఎన్టీయూకే కంప్యూటర్ సైన్స్, ఎలక్ట్రోరానిక్స్ విభాగంలో నిర్వహిస్తున్న నీట్ పరీక్షా కేంద్రాలను కాకినాడ ఆర్డీవో ఎస్ మల్లి బాబు పరిశీలించి, అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు.

## ప్రతి ఒక్కరూ రహదారి భద్రతను పాటించాలి: ఇన్స్పెక్టర్ సబిత

**యూత్ రెడ్ క్రాస్ శిబిరంలో ప్రత్యేక అంశాలపై శిక్షణ**







**కాకినాడ.పెన్ పవర్ మే 4 :** స్థానిక ఆదిత్య డిగ్రీ,పీ జీ కళాశాలలో ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ రాష్ట్ర శాఖ, కాకినాడ శాఖ వారిచే యూత్ రెడ్ క్రాస్ రాష్ట్రస్థాయి శిక్షణా శిబిరంలో మూడవ రోజు విద్యార్థులకు యోగశిక్షణ, కెరియర్ గైడెన్స్, పర్యావరణ పరిరక్షణ, రహదారి భద్రత, సైబర్ నేరాలపైవంటి అంశాలపై అవగాహన కార్యక్రమాలను నిర్వహించినట్లు ఆదిత్య డిగ్రీ , పీజీ కళాశాలల అకడమిక్ డైరెక్టర్ డాక్టర్ బి ఈ వి ఎల్ నాయుడు తెలిపారు. ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో నాలుగు రోజుల రాష్ట్ర స్థాయి సదస్సులో మూడవ రోజు ఉదయం విద్యార్థులకు యోగ శిక్షణ ఇచ్చారు.ఈ కార్యక్రమానికి విచ్చేసిన ఆది గురు యోగ పీఠం యోగా గురువులు శ్రీ సద్గురు సచ్చిదానంద యోగి సూర్య నమస్కారాలను,వాటి ప్రయోజనాలను బ్రెయిన్ యోగ పద్ధతులను నేర్పించారు. ఈ సందర్భంగా రెడ్ క్రాస్ రాష్ట్ర చైర్మన్ వై డి రామారావు యోగా గురువుకు ధన్యవాదాలు తెలిపారు.డిగ్రీ, బీటెక్ చదువుతున్న విద్యార్థులకు కెరియర్ గైడెన్స్ అంశాలపై ఆదిత్య డిగ్రీ కళాశాల క్యాంపస్ ఇంచార్జి ఎన్ మూర్తి ప్రసంగించారు.ప్రతి ఒక్క విద్యార్థి ఒక లక్ష్యాన్ని ఎంచుకోవాలి ఎంచుకున్న లక్ష్యానికి అనుగుణంగా ప్రణాళిక సిద్ధం చేసుకుని ఆ లక్ష్యాన్ని సాధించేవరకు శ్రమించాలి అని పిలుపునిచ్చారు.పర్యావరణ పరిరక్షణలో పాటించాల్సిన నియమాలపై ఆల్ ఈజ్ వెల్ ఫౌండర్ ఎన్ కిషోర్ కుమార్ మాట్లాడుతూ ప్రసంగించారు. పర్యావరణాన్ని పరిరక్షించడంలో యువత బాధ్యత వహించాలి అని పిలుపునిచ్చారు.ఇంటికి ఒక్క మొక్క నాటి సంరక్షణ చేయడం వలన భూతాపాన్ని తగ్గించగల మని తద్వారా ఆరోగ్యకరమైన సమాజాన్ని నిర్మించగలమని దానికి యువత చాలా అవసరమని అన్నారు.మధ్యాహ్న కార్యక్రమాలలో భాగంగా రహదారి భద్రత నియమాలపై మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ సబిత మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ వాహనం నడిపేటప్పుడు హెల్మెట్ ధరించాలని, ఫోన్ మాట్లాడుతూ వాహనం నడపకూడదని రహదారి భద్రత నియమాలు ప్రతి ఒక్కరూ పాటించాలని పిలుపునిచ్చారు.రహదారిపై ఉన్న సిగ్నల్స్ ,మ్యాన్డిటరీ గుర్తులను తప్పనిసరిగా పాటించాలని పిలుపునిచ్చారు.సైబర్ నేరాలపై తీసుకోవాల్సిన జాగ్రత్తలను నోడల్ ఆఫీసర్ తేజేశ్వరరావు వివరించారు.అనంతరం సాంస్కృతిక కార్యక్రమాన్ని నిర్వహించారు.సూరెడ్డి నాగేశ్వరావు బృందం మురళి గానంతో అలరించారు.ఈ శిబిరానికి విచ్చేసి తమ అమూల్యమైన సందేశాన్ని విద్యార్థులకు అందిస్తున్న శిక్షకులకు రెడ్ క్రాస్ రాష్ట్ర చైర్మన్ వై డి రామారావు,కాకినాడ రెడ్ క్రాస్ వైస్ చైర్మన్ ,డాక్టర్ నల్లమిల్లి సుగుణారెడ్డి, సెక్రటరీ కె శివకుమార్ ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కోఆర్డినేటర్లుఎస్ దుర్గా దేవి,ఎస్ సత్యనారాయణ,ఎస్ మల్లేశ్వరరావు,వి చిరంజీవి,వి నాగరాజు వాలంటీర్లు పాల్గొన్నారు.

# కంబాల శ్రీనివాసరావు సమక్షంలో బీజేపీలోకి భారీ చేరికలు





**నూగు మామిడిలో జరిగిన కార్యక్రమంలో 250 మంది చేరిక**

**గంగవరం, పెన్ పవర్ ,మే 04:** ప్రధానమంత్రి నరేంద్ర మోడీతోనే దేశ అభివృద్ధి సాధ్యమని, విశ్వహిందూ ధర్మ పరిరక్షణ రామసేన అధ్యక్షులు, బీజేపీ నాయకులు కంబాల శ్రీనివాసరావు అన్నారు. గంగవరం మండలం నూగు మామిడి గ్రామంలో ఆదివారం జరిగిన కార్యక్రమంలో గంగవరం, అడ్డతీగల మండలాలకు చెందిన 250 మంది గిరిజనులు కంబాల శ్రీనివాసరావు సమక్షంలో భారతీయ జనతా పార్టీ లో చేరారు. వారికి కండువాలు కప్పి పార్టీలోకి కంబాల శ్రీనివాసరావు ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నరేంద్ర మోడీ నాయకత్వంలోనే మన దేశం సురక్షితంగా ఉంటుందనే, నమ్మకంతోనే భారతీయ జనతా పార్టీలోకి ప్రజలు చేరుతున్నారని అన్నారు. రంపచోడవరం, జగ్గంపేట, రాజానగరం మూడు నియోజకవర్గాల్లో 160 గ్రామాలకు సొంత డబ్బులు ఖర్చు పెట్టి పలు ప్రజాసేవ కార్యక్రమాలు నిర్వహిస్తున్నానన్నారు. ఏజెన్సీ ప్రాంతం అంటే తనకు ఎంతో అభిమానం అన్నారు. డబ్బు సంపాదన కోసం రాజకీయాల్లోకి రాలేదని, ప్రజలకు మరింత సేవ చేయాలని లక్ష్యంతో రాజకీయాల్లోకి వచ్చినట్లు వెల్లడించారు. రాష్ట్ర అధ్యక్షులురాలు దగ్గుబాటి పురందేశ్వరి, ఎమ్మెల్సీ సోమ వీర్రాజు నాయకత్వంలో భారతీయ జనతా పార్టీ బలోపేతానికి కృషి చేస్తానన్నారు. ఏజెన్సీ ప్రాంత అభివృద్ధికి నా వంతు కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎస్ఆర్ బీజేపీ జిల్లా కార్యదర్శి స్వప్న కుమారి, మోహనపురం సర్పంచ్ కురసం అక్కమ్మ, గోకవరం బిజెపి మండల అధ్యక్షులు ఇనకోటి బాపన్న దొర, రామసేన సభ్యులు, బిజెపి నాయకులు దాసరి ధర్మరాజు, బత్తుల నానాజి, పసల నరేష్, వనవాసి జిల్లా అధ్యక్షులు కాటం రెడ్డి, శ్రావణ్ కుమార్, వెంకటలక్ష్మి మాజీ సర్పంచ్, అబ్బాయి రెడ్డి,కరణం కోటేశ్వరరావు, పురుషోత్తం తదితరులు పాల్గొన్నారు.

# రైతుల పాలిట ఆపద్బాంధవుడుగా పనిచేస్తున్న కూటమి ప్రభుత్వం

**పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్**



**కాకినాడ.పెన్ పవర్ మే 4 :** రైతులకు కూటమి ప్రభుత్వం ఆపద్బాంధవుడుగా పనిచేస్తుందని రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ తెలిపారు.ఆదివారం జి ఆర్ టి గ్రాండ్ హోటల్ లో పత్రికా విలేకరుల సమావేశం లో మంత్రి మాట్లాడుతూ రాష్ట్రంలో గత ప్రభుత్వం కొనుగోలు చేసిన ధాన్యం కంటే కూడా అదనంగా 11 లక్షల మెట్రిక్ టన్నులు కొనుగోలు చేయడం జరిగిందని మంత్రి తెలిపారు. గత ప్రభుత్వం రబి, ఖరీఫ్ సీజన్లలో 37 లక్షల మెట్రిక్ టన్నులు కొనుగోలు చేసిందని, కూటమి ప్రభుత్వం పది నెలల కాలంలో 48 లక్షల 43 వేల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేయడం జరిగిందని ఆయన తెలిపారు. గత ప్రభుత్వం రెండు సీజన్లో కొనుగోలు చేసిన దాని కంటే కూడా కూటమి ప్రభుత్వం అదనంగా 11 వేల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేయడం జరిగిందని ఆయన తెలిపారు. పది నెలల కాలంలో కూటమి ప్రభుత్వం కొనుగోలు చేసిన ధాన్యానికి 11 వేల కోట్ల రూపాయలు రైతుల ఖాతాల్లో 24 గంటలలో జమ చేయడం జరిగిందని ఆయన తెలిపారు. కూటమి ప్రభుత్వం పరదర్శకంగా , నిజాయితీగా రైతాంగానికి అండగా నిలబడుతూ 48 లక్షల 43 వేల మెట్రిక్ టన్నుల దాన్యం ఖరీఫ్ లోను రబీ లోనూ కొనుగోలు చేయడం జరిగిందని ,మరో 10 లక్షలు మెట్రిక్ టన్నులు ధాన్యం కొనుగోలు చేయడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందని ఆయన తెలిపారు. ఉమ్మడి ఉభయ గోదావరి జిల్లాలలో మరో మూడు లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేసేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని ఆయన తెలిపారు. ధాన్యం కొనుగోలు పై సమీక్షించి అన్ని జిల్లాలకు ధాన్యం కొనుగోలుకు నిర్ణయించిన టార్గెట్లను పెంచడం జరుగుతుందని మంత్రి తెలిపారు. ఉమ్మడి ఉభయ గోదావరి జిల్లాలో రైతులకు ఎటువంటి ఇబ్బంది లేకుండా ధాన్యం కొనుగోలు చేయడం జరుగుతుందని ఆయన తెలిపారు.రైతులకు ఈ ప్రభుత్వం అండగా ఉంటుందని ఆయన తెలిపారు. రైస్ మిల్లర్లు కూడా రైతులకు అండగా ఉండాలని ఆయన సూచించారు. తూర్పుగోదావరి జిల్లాలో 2 లక్ష 50 వేల మెట్రిక్ టన్నులు ,డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లాలో 97 వేల మెట్రిక్ టన్నులు, కాకినాడ జిల్లా లలో 58, 645 వేల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేయడం జరిగిందని ఆయన తెలిపారు. మొదటిసారి రైస్ మిల్లర్లకు సీ ఎం ఆర్ బ్యాంక్ గ్యారంటీ విషయంలో డబ్బులు సరిపోవడం లేదని 1:2 బ్యాంక్ గ్యారెంటీ సదుపాయాన్ని కల్పించామని ఆయన తెలిపారు. రైస్ మిల్లర్లందర్నీ నేను కోరుతున్నానని, రేపు నిర్వహించే సమావేశంలో రైస్ మిల్లర్లు అందరూ పాల్గొనాలని ఆయన అన్నారు. మిల్లర్లు కూడా రైతులకు అండగా నిలబడాలని ఆయన కోరారు. వర్షాలు కురిసాయని హడావిడి చేసి, సంచులు ఇవ్వకుండా రైతులను ఇబ్బంది పెట్టవద్దని ఆయన అన్నారు. రైతులు వద్ద ఉన్న ధాన్యాన్ని మిల్లర్లు కొనుగోలు చేయాలని, కొనుగోలు చేసిన వెంటనే సీఎంఆర్ ద్వారా డబ్బులు చెల్లించడం జరుగుతుందని మంత్రి తెలిపారు. ఈ జిల్లాలో అధునాతన రైస్ మిల్లులు, భారీ రైస్ మిల్లులు ఉన్నాయని మంత్రి తెలిపారు .వీరందరూ రైతుల పక్షాన్ని నిలబడాలని మంత్రి కోరారు. రాష్ట్రంలో అకాల వర్షాల వల్ల రైతుల వద్ద నుండి ధాన్యం కొనుగోలు చేసేందుకు గోనె సంచులను రైతుల కోసం సిద్ధంగా ఉంచాం- మంత్రి నాదెండ్ల మనోహర్ తెలిపారు . రైతులు పండించిన ప్రతీ ధాన్యం గింజను కొనుగోలు చేస్తామని, ధాన్యం సేకరణలో రైతులకు ఎటువంటి సమస్యలు లేకుండా చర్యలు తీసుకుంటామని రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రివర్యులు నాదెండ్ల మనోహర్ చెప్పారు. గతంలో ఎకరాకు 30 నుండి 32 బస్తాల ధాన్యం దిగుబడి వచ్చేదని, ప్రస్తుతం కొన్ని ప్రాంతాలలో 60 బస్తాల దిగుబడి వస్తున్నదని, ఇది మంచి పరిణామమన్నారు.గత ప్రభుత్వం 1674 కోట్ల రూపాయలు బకాయిలు పెట్టి వెళ్లిపోయిందని, నెల రోజుల్లోనే ఆ డబ్బులు రైతులు ఖాతాల్లో కూటమి ప్రభుత్వం జమ చేయడం జరిగిందని ఆయన తెలిపారు. గత ప్రభుత్వం మిల్లర్లకు పెట్టిన 400 కోట్ల రూపాయలు బకాయిలను చెల్లించడం జరిగిందని ఆయన తెలిపారు. పులివెందుల నియోజకవర్గం లో 20 మంది కౌలు రైతులు చనిపోతే వారికి గత ప్రభుత్వం ఎటువంటి ఆర్థిక సహాయం అందించలేదని,

పవన్ కళ్యాణ్ గారు లక్ష రూపాయలు చొప్పున ఆర్థిక సహాయం చేయడం జరిగిందని ఆయన తెలిపారు.

రబీ, ఖరీఫ్ సీజన్లో 11 వేల కోట్ల రూపాయలకు పైగా ధాన్యాన్ని ప్రభుత్వం కొనుగోలు చేసిందన్నారు. ధాన్యం సేకరించిన 24 గంటల లోగా రైతుల ఖాతాలో సొమ్ము జమచేసి ఘనత తమ ప్రభుత్వానికే దక్కుతుందన్నారు. రైతుల నుండి ధాన్యం కొనుగోలు చేసే సమయంలో తేమ విషయంలో 17 శాతం నుండి 24 శాతం వరకు వెసులు బాటు కల్పించడం జరిగిందని ఆయన తెలిపారు. వచ్చే సంవత్సరం ఖరీఫ్ సీజన్లో ధాన్యం కొనుగోలు చేసేటప్పటికి ఒకే కంపెనీకి చెందిన మిషన్లను ధాన్యం కొనుగోలు చేసే రైతు సహాయ కేంద్రంలోనూ, మిల్లులోను ఒకే కంపెనీకి సంబంధించిన మిషన్లను ఏర్పాటు చేసి తేమ శాతంలో ఎటువంటి తేడాలు లేకుండా చర్యలు తీసుకోవడం జరుగుతున్నాయి మంత్రి తెలిపారు. ఈ పత్రికా విలేకరుల సమావేశంలో కాకినాడ పార్లమెంట్ సభ్యులు తంగెళ్ల ఉదయ శ్రీనివాస్,కాకినాడ ( రూరల్ ) శాసనసభ్యులు పంతం నానాజీ, రాష్ట్ర సివిల్ సప్లై కార్పొరేషన్ చైర్మన్ తోట సుధీర్, కౌడా చైర్మన్ తుమ్మల రామస్వామి(బాబు )ప్రభృతులు పాల్గొన్నారు.

# అఖండ ప్రాణికోటికి నీరందించిన మహానుభావుడు భగీరథ మహర్షి

**శాసనమండలి సభ్యురాలు కర్రి పద్మశ్రీ**



**కాకినాడ.పెన్ పవర్ మే 4 :** భగీరథ మహర్షి తన అకుంఠిత దీక్ష పట్టుదలతో అఖండ ప్రాణికోటికి నీరు అందించిన గొప్ప మహానుభావుడని శాసనమండలి సభ్యురాలు కర్రి పద్మశ్రీ పేర్కొన్నారు.ఆదివారం భగీరథ మహర్షి జయంతి పురస్కరించుకుని కాకినాడ కలెక్టరేట్ లో జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ప్రత్యేక కార్యక్రమం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్సీ పద్మశ్రీ హాజరై భగీరథ మహర్షి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు.ఈ సందర్భంగా ఎందరో మహా ఋషులు, మహానుభావులకు నిలయం అయిన మన భారత దేశం పుణ్యదేశం అన్నారు. అకుంఠిత దీక్ష పట్టుదలతో అఖండ ప్రాణికూటికి భగీరథ మహర్షి నీరు అందించి మనకందరికీ ఆదర్శంగా నిలిచారన్నారు. పట్టుదల, తపన ఉంటే ఎంత కష్టమైనా పనినైనా సాధించవచ్చు అని భగీరథ మహర్షి జీవితంలో ద్వారా తెలుసుకోవచ్చన్నారు. కాలగర్భంలో కలిసిపోతున్న ఎందరో మహనీయుల యొక్క సేవలను,వారి చరిత్రను నేటి తరానికి అందించినే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం భగీరథ మహర్షి జయంతిని అధికారంగా చేయడం గొప్ప శుభ పరిణామం అని ఈ సందర్భంగా ఆమె తెలిపారు. కార్యక్రమంలో కలెక్టరేట్ పరిపాలన అధికారి రామ్మోహన్ రావు, సగర సంక్షేమ సంఘం సభ్యులు ఇతర ప్రజా సంఘాల నాయకులు, కలెక్టరేట్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# కాకినాడ నగరంలో దేవాలయాల అభివృద్ధికి ప్రత్యేక కృషి






## సిటీ ఎమ్మెల్యే వనమాడి

**కాకినాడ.పెన్ పవర్ మే 4 :** కాకినాడ నగరంలో దేవాలయాల అభివృద్ధికి ప్రత్యేక కృషి చేయడం జరుగుతుందని కాకినాడ సిటీ ఎమ్మెల్యే వనమాడి కొండబాబు, రాష్ట్ర సివిల్ సప్లైస్ కార్పొరేషన్ చైర్మన్ తోట సుధీర్ పేర్కొన్నారు. కాకినాడ నగరంలో ఇటీవల ముగిసిన నూకాలమ్మ అమ్మవారి ఉత్సవాలలో భాగంగా కాకినాడ 12వ డివిజన్ నూకాలమ్మ మాన్యం ప్రాంతంలో వేంచేసియున్న శ్రీశ్రీశ్రీ నూకాలమ్మ అమ్మవారి ఆలయంలో అన్నదాన కార్యక్రమం అత్యంత ఘనంగా నిర్వహించారు. తెలుగుదేశం పార్టీ కాకినాడ నగర ప్రధాన కార్యదర్శి తుమ్మల రమేష్ సారథ్యంలో ఆలయ కమిటీ అధ్యక్షులు కశింకోట చంద్రశేఖర్, ఉత్సవ కమిటీ చైర్మన్ లావేటి అప్పారావు, కడలి వెంకటరమణ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి కాకినాడ సిటీ ఎమ్మెల్యే వనమాడి కొండబాబు, రాష్ట్ర సివిల్ సప్లైస్ కార్పొరేషన్ చైర్మన్ తోట సుధీర్ ముఖ్యఅతిథులుగా పాల్గొని అమ్మవారిని దర్శించి అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఆదివారం ఉదయం నుండి ఎడతెరిపి లేని వర్షం కురుస్తున్నప్పటికీ వేల సంఖ్యలో భక్తులు విచ్చేసి అమ్మవారి ప్రసాదాన్ని స్వీకరించారు. ఈ సంధర్భంగా ఎమ్మెల్యే వనమాడి కొండబాబు మాట్లాడుతూ కాకినాడ నగరంలో దేవాలయాల అభివృద్ధికి ప్రత్యేక కృషి చేయడం జరుగుతుందని తెలిపారు. ఇంతమంది భక్తులకు ఇంతచక్కటి భోజనాలు ఏర్పాటుచేసిన

ఆలయ కమిటీ సభ్యులను అభినందించారు. రాష్ట్ర సివిల్ సప్లైస్ కార్పొరేషన్ చైర్మన్ తోట సుధీర్ మాట్లాడుతూ ఈ ప్రాంతంలో కోరిక కోర్కెలు తీర్చే దేవతగా ఎన్నో ఏళ్ళుగా పూజలందుకుంటున్న అమ్మవారికి ఎంతో ఘనంగా ఉత్సవాలు జరిపించడంతోపాటు మరింత ఘనంగా అన్నదానం కూడా ఏర్పాటుచేయడం అభినందించదగిన విషయం అని, వచ్చే సంవత్సరం ప్రభుత్వ సహకారంతో ఈ ఉత్సవాలు నిర్వహించేవిధంగా కృషి చేస్తామని తెలిపారు. అనంతరం తెలుగుదేశం పార్టీ కాకినాడ నగర ప్రధాన కార్యదర్శి తుమ్మల రమేష్ మాట్లాడుతూ ఎమ్మెల్యే వనమాడి కొండబాబు ఆదేశాలతో భక్తులు మరియు దాతల సహకారంతో ఉత్సవాలను ధిగ్విజయంగా పూర్తిచేసుకోవడం జరిగిందని, ఈరోజు సుమారు 5వేల మందికి మాంసాహార భోజనాలు ఏర్పాటుచేయడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ కాకినాడ నగర అధ్యక్షులు మల్లిపూడి వీరు, రాష్ట్ర శెట్టిబలిజ కార్పొరేషన్ డైరెక్టర్

వమ్మి బాలాజీ, టి.ఎన్.టి.యు.సి నాయకులు గదుల సాయిబాబా, మాజీ కార్పొరేటర్ తుమ్మల సునీత, తెలుగుదేశం పార్టీ నాయకులు గాది శివరామకృష్ణ, ఆలయ కమిటీ గౌరవ అధ్యక్షులు తుమ్మల కొండలరావు, పేకేటి భాస్కరరావు, కట్ట వీరబాబు, అల్లం గోవిందు, కుందు సత్యం, దిబ్బాడ పోలరాజు, ఎస్ శ్రీనివాస్, ఆలయ కమిటీ సెక్రటరీ మద్దుకూరి

రామేశ్వరరావు, ఉపాధ్యక్షులు నిమ్మల సత్యనారాయణ, ఉపాధ్యక్షులు కొమ్మన సూర్యప్రకాష్, కోశాధికారి దారపు సురేష్, కార్యనిర్వహణ కార్యదర్శి బటాని సత్తిబాబు, ఉత్సవ కమిటీ వైస్ చైర్మన్ జి రామ లక్ష్మణ్, వైస్ చైర్మన్ గంపల లక్ష్మణరావు, ప్రధాన కార్యదర్శి కేశవరపు శివ, మీడియా కోఆర్డినేటర్ అద్దంకి కిషోర్ కుమార్, ప్రచార కార్యదర్శి లింగాల శివ, కార్యదర్శి చిక్కాల శ్రీకాంత్, కార్యదర్శి జట్ల శ్రీనివాస్, సహాయ కార్యదర్శి చిక్కాల జాన్ తదితరులు పాల్గొన్నారు.

# శివాలయంలో వికసించిన బ్రహ్మకమలం





**చింతపల్లిపెన్ పవర్ మే 04:-** చింతపల్లి మండల కేంద్రం లో ఉన్నఅంతర్ల సోమలింగేశ్వర స్వామి ఆలయంలో అరుదైన బ్రహ్మకమలం వికసించి భక్తుల దృష్టిని ఆకర్షిస్తోంది. రాత్రి వేళల్లో మాత్రమే వికసించే ఈ పుష్పంఘనమైనపరి మళాలను వెదజల్లుతూ, ఆలయ పరిసరాలనుశు భ్రంగా,పవిత్రంగా మార్చేసింది. పూజామండపం సమీపంలోని పూలకుండీలో నాటిన బ్రహ్మకమలం మొక్క ప్రస్తుతం ఐదు పుష్పాలను వికసించి అందరినీఆ శ్చర్యానికి గురిచేస్తోంది.

తక్కువసమయంలోనే పూర్తిగా వికసించే ఈ పుష్పం కోసం భక్తులు రాత్రివేళ ఆలయానికి చేరుకుంటూ, దానిని తిలకించేందుకు ఆసక్తిని చూపుతున్నారు. స్థానిక గ్రామస్తులు మరియు భక్తులుఈప్రకృతిరసాయనాన్ని ఆస్వాదిస్తూ, బ్రహ్మకమలం పూల వాసన అపూర్వంగా ఉంది, దర్శనం పొందడం అదృష్టంగా భావిస్తున్నాం అంటూ ఒకరితో ఒకరు పంచుకుంటున్నారు.

సోమలింగేశ్వర స్వామి ఆలయ పురోహితురాలు కవడం శివానంద మాతాజీ ఈ వికాసాన్నివిశేషంగాపరిగణించి, భక్తుల సౌలభ్యం కోసం ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. ఈ విశేష దృశ్యం కేవలం గ్రామస్థులకే కాకుండా, పరిసర ప్రాంతాల ప్రజలకూ ఆకర్షణగా మారింది.

# రామకృష్ణ మిషన్ ఆధ్వర్యంలో వైద్య శిబిరం





**గంగవరం, పెన్ పవర్, మే 4:**
రామ కృష్ణ మిషన్ గిరిజన సంచార వైద్య శాల అధ్వర్యంలో లో రంపచోడవరం సిరిగిందలపాడు లో ఆదివారం వైద్య శిభిరం నిర్వహించినట్లు రామ కృష్ణ మిషన్ కార్యదర్శి స్వామి పరిజ్ఞేయనందజీ మహారాజ్ తెలిపారు.ఈ వైద్య శిభిరం లో రామకృష్ణ మిషన్ క్యాంపు ఇన్చార్జి స్వామి లోకమయనంద జీ మహారాజ్ పాల్గొని వైద్య శిబిరాన్ని సందర్శించారు. ఈ వైద్య శిభిరం లో డాక్టర్ తలారి వెంకట సుబ్బారావు, డాక్టర్ దాసరి ఉమమహేష్. డాక్టర్ రాయుడు శ్రీనివాస్. పాల్గొని సుమారు 100మందికి వైద్య సేవలు అందించినట్లు స్వామీజీ తెలిపారు. అవసరం అయిన వారికి 38మందికి రక్తపరీక్షలు, 04గురికి థైరాయిడ్ పరీక్షలు, ఆరుగురికి ఫిజియథెరపీ లు ముగ్గురికీ ఇ.సి.జి లు, ఇద్దరికి ఎక్స్ రే లు చేసినట్లు స్వామీజి తెలిపారు. రామ కృష్ణ మిషన్ అందిస్తున్న వైద్య సేవలను సద్వినియోగం చేసుకోవాలని, స్వామీజీ కోరారు. ఈ సందర్భంగా రోగులకు సహాయకులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ వైద్య శిబిరంలో రామకృష్ణ మిషన్ క్యాంపు ఇన్చార్జి స్వామి లోకమయనంద జీ మహారాజ్ మరియు క్యాంప్ కో - ఆర్డినేటర్ కానుమోను శ్రీనివాస్, మరియు వాలంటీర్స్ దాసరి పెద్ద అప్పారావు, మరియు సిబ్బంది పాల్గొన్నారు,



# వెంకటేశ్వరుని కళ్యాణ కరపత్రిక విడుదల చేసిన ఎమ్మెల్యే



**చోడవరం పెన్ పవర్ మే 4:** చోడవరం లో వేంచేసియున్న శ్రీ ఆపదహర శ్రీనివాస క్షేత్రంలో శ్రీ వేంకటేశ్వర స్వామివారి వార్షిక కళ్యాణ మహోత్సవాల కరపత్రికను ఆదివారం స్థానిక ఎమ్మెల్యే కే ఎస్ ఎన్ ఎస్ రాజు ఆలయ ప్రాంగణంలో విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వామివారి ఉత్సవాలు విజయవంతం చేయాలని విజ్ఞప్తి ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు కమిటీ ప్రతినిధులు పాల్గొన్నారు.ఇందుకు సంబంధించి గత నెల 30వ తేదీన స్వామివారి పెండ్లిరాట కార్యక్రమం నిర్వహించారు ఈ నెల 4, 5, 6 తేదీలలో స్వామి వారి అధ్యయనోత్సవాలు నిర్వహిస్తారు.7 వ తేదీ సాయంత్రం అంకురార్పణ,ఎనిమిదో తేదీ స్వామివారి వార్షిక కళ్యాణోత్సవం నిర్వహిస్తారని ఆలయ కమిటీ తెలిపింది.9న

**సాయంత్రం కుంకుమపూజలు,**

10 సాయంత్రం సదస్యం, సహస్ర దీపాలంకరణ సేవ

11 సాయంత్రం లక్ష మల్లెల పూజ కార్యక్రమం నిర్వహించడం జరుగుతాదన్నారు.

12 ఉదయం 10 గం.లకు పూర్ణాహుతి, చక్రస్థానం,

13రాత్రి స్వామివారికి పుష్పయాగం,పుష్పాంజలి కార్యక్రమాలు చేపడతామని కాబట్టి భక్తులందరూ ఈ కళ్యాణోత్సవ కార్యక్రమంలో పాల్గొని స్వామివారి తీర్థ ప్రసాద స్వీకరించి విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు.

# ప్రజల శ్రేయస్సు కోసం గంగను భూమిపైకి తీసుకువచ్చిన మహనీయుడు మహర్షి భగీరథుడు



## శాసనసభ్యులు వనమాడి కొండబాబు

**కాకినాడ.పెన్ పవర్ మే 4 :** ప్రజల శ్రేయస్సు కోసం గంగను భూమిపైకి తీసుకువచ్చిన మహనీయుడు మహర్షి భగీరథుడు అని, భగీరథ మహర్షి కఠోర తపస్సుతో గంగను దివి నుంచి భువికి తీసుకుని వచ్చారని కాకినాడ సిటీ శాసనసభ్యులు వనమాడి కొండబాబు పేర్కొన్నారు.శ్రీ శ్రీ శ్రీ భగీరథ మహర్షి జయంతిని పురస్కరించుకొని గుడారిగుంట భగీరథుని కమ్యూనిటీ హాల్ నందు భగీరధుని విగ్రహానికి పూలమాలలు వేసి శాసనసభ్యులు కొండబాబు ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా కొండబాబు మాట్లాడుతూ సగరుల కులదైవం భగీరథ మహర్షి కఠోరమైన దీక్షతో దివి నుంచి భువికి గంగను తీసుకొని వచ్చారని, జలం ఉన్నచోటే సంస్కృతి, నాగరికతల వికాసం జరుగుతుందని, ప్రజల శ్రేయస్సు కోసం గంగను భూమిపైకి తీసుకువచ్చిన మహర్షి భగీరథుని త్యాగం, దృఢనిశ్చయం మన భారతీయ సంప్రదాయానికి గొప్ప ముద్ర వేసాయని, పట్టుదలతో స్వర్గం నుండి గంగా నదిని భూమికి తెచ్చిన గొప్ప వ్యక్తిని ఆయనను స్మరించుకోవడం మనందరి కర్తవ్యం అని, భగీరథుని కృషి ఆయన పట్టుదల, మనందరికీ స్ఫూర్తిదాయకమమని భగీరథ మహర్షి ఆశయాలను పట్టుదలను ఆదర్శంగా తీసుకుని అందరూ ముందుకు సాగాలని కొండబాబు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో నగర అధ్యక్షులు మల్లిపుడి వీరు, వాసంశెట్టి చిట్టప్ప, మాకిరెడ్డి భాస్కర్ బాబు, నక్క కిషోర్, తంగెళ్ల రాముడు,ఒమ్మి బాలాజీ, తదితరులు పాల్గొన్నారు.

# ప్రిన్సిపాల్ కృషి ఫలితమే ప్రహరీనిర్మాణానికి నిధులు విడుదల



**చింతపల్లి పెన్ పవర్ మే 4 :-** చింతపల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రహరీ నిర్మాణానికి కోటీ 40 లక్షల రూపాయలతో మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం నిధులతో నిర్మించ తలపెట్టిన ప్రహరీ గోడ నిర్మాణానికి చింతపల్లి జడ్పిటిసి పోతురాజు బాలయ్య డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ విజయభారతి కలసి శనివారం భూమి పూజ శంకుస్థాపన చేశారు జడ్పిటిసి పోతురాజు బాలయ్య మాట్లాడుతూ ఈ కళాశాలలో విద్యార్థిని విద్యార్థులకు అధ్యాపకులకు సౌకర్యార్థం కళాశాల ప్రహరీ గోడ అవసరమని గుర్తించి కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ విజయభారతి సిబ్బంది కలిసి జిల్లాకలెక్టర్,ప్రజాప్రతినిధులకు పలుమార్లు వినతి పత్రాలు ఇవ్వడం జరిగింది ప్రహరీ నిర్మాణానికి నిధులు విడుదల కృషి చేయడంఅభినందనీయం అని అన్నారు పూర్తి అయితే డాక్టర్ విజయభారతి కృషి తరతరాలు నిలిచిపోతుందని ఆయన అభిప్రాయం వ్యక్తం చేశారు ఈ కార్యక్రమానికి మండల కో ఆప్షన్ సభ్యులు షేక్ నాజరవల్లి కళాశాల వైస్ ప్రిన్సిపల్ శ్రీనివాస పాత్రుడు డాక్టర్ రమణ, లీలాపావని, జగత్ రాయ్ తదితరులు పాల్గొన్నారు

# అనుమతులు లేని రెండు రెస్టారెంట్లపై కేసుల నమోదు



పెనుమంట్ర,పెన్ పవర్, మే-04:పెనుమంట్ర మండలంలో మార్టేరు మరియు వెలగలేరు గ్రామాలలో ప్రొహిబిషన్ మరియు ఎక్సైజ్ శాఖ ఆధ్వర్యంలో జరిపిన గ్రామాలలో దాబా రెస్టారెంట్లలో మద్యం వినియోగానికి అనుమతిస్తున్నారని సమాచారం పై తనిఖీల నిర్వహించి వారిపై కేసును నమోదు చేయడం జరిగిందని తణుకు ప్రొహిబిషన్ మరియు ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ ఎస్ మణికంఠ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దాబా రెస్టారెంట్లలో మద్యం వినియోగానికి అనుమతించినచో కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ దాడులలో ఎస్సైలు ఆర్ మధుబాబు, లక్ష్మీ మరియు హెడ్ కానిస్టేబుల్ కె .శ్రీనివాస్ మరియు కానిస్టేబుల్ నాగరాజు పాల్గొన్నారు.

# ఇదేం వంటకం రా నాయినా... అక్కడ కూరల్లో మసాలాకు బదులు మట్టి వేస్తారట

ప్రస్తుత రోజుల్లో మసాలే లేనిదే ముద్ద దిగని వారు లోకంలో చాలా మంది ఉన్నారు. వెల్లుల్లి.. అల్లం... దాల్చిన చెక్క.. మసాలా దినుసులను దట్టంగా కూరకు పట్టిస్తే.. నా సామిరంగా ఆ రుచే వేరు..ఇక ఆ వీధిలోని వారందరూ పిన్ని... అత్త అని వరుసలు కలుపుతూ.. భోజనం వేళకు ఆ ఇంటికి వాలిపోతారు. కాని ఓ దీవిలో నివసించే ప్రజలు మసాలా దినుసులకు బదులు మట్టితో కూరలు చేస్తారట.. ఏమిటి మట్టితో కూరలు అని అనుకుంటున్నా.. ఇది నిజమండి.. అది కాస్త పర్యాటక ప్రదేశం కావడంతో టూరిస్టులు కూడా ఆ వంటకాలను లొట్టలేసుకుకొని లాగించేస్తారట.. కూరల్లో మట్టి విషయం ఏమిటో ఇప్పుడు తెలుసుకుందాం. . . .

ఇండియన్ వంటకాల్లో మసాలకు ఉన్న స్థానం ప్రత్యేకం. నాన్ వెజ్ వంటలకు ఘాటైన మసాలా వేస్తే వాసన వీధి చివర వరకూ వెళ్లాల్సిందే. ఒక్క నాన్ వెజ్ ఏంటి.. వెజ్ కర్రీస్ లో కూడా మసాలాలు వేస్తే ఆ రుచే వేరు. చాలామంది మసాలు లేకుండా ఏ వంట వండరేమో కదా..వివిధ దేశాల ప్రజలు వారి వారి రుచికితగ్గట్లు మసాలను తమ వంటకాల్లో దట్టిస్తుంటారు. కాని ఓ దీవి ప్రజలు కూరల్లో మసాలాకు బదులు మట్టి వేసి వండుతారట.

ఆ దీవిలో ఆహార కొరత లేదు. ఏవి తినాలన్నా లభిస్తాయి. కానీ అక్కడి ప్రజలు మట్టిని తింటారు. అంటే... భోజనం బదులు మట్టిని తింటారని కాదు... వారు వండే వంటల్లో పోపులు, సుగంధ ద్రవ్యాల బదులు మట్టిని వాడుతారు. అదే వారికి ఎంతో టేస్టీగా ఉంటుంది. నిజానికి అది తినదగ్గ మట్టే. ఎందుకంటే... ఆ దీవిలో ఓ రంగుల పర్వతం ఉంది. చూడటానికి ఎంతో అందంగా ఉంటుంది. పర్వతాన్ని మొత్తం తినవచ్చు. ప్రపంచంలో తినదగ్గ పర్వతం అది ఒక్కటే. అదాని అసలు పేరు హెూర్మజ్ దీవి   ఇరాన్ పక్కన పర్షియన్ గల్ఫ్ ప్రాంతంలో... సముద్రంలో ఉంటుంది. ఇరాన్ తీరానికి 8 కిలోమీటర్ల దూరంలో కనిపిస్తుంది.

ప్రపంచంలో ఎక్కడాలేని విధంగా ఈ ఐలాండ్‌లోని పర్వతాలు వివిధ వర్ణాల్లో కనిపిస్తూ కనువిందు చేస్తాయి. అందుకే ఈ ప్రాంతాన్ని రెయిన్‌బో ఐలాండ్ అని కూడా అంటారు.. ఇక్కడి ఒక్కో రంగు పర్వతం ఒక్కో రుచిగల మట్టిని కలిగి ఉంటుందట. దీంతో స్థానిక ప్రజలు ఈ పర్వతాల మట్టిని మసాలా దినుసులు కలిపినట్టు




కలిపేసి.. వంటల్లో వేస్తారు.. ఇక్కడి మట్టిలో ఐరన్‌తోపాటు 70 రకాల ఖనిజాలున్నాయట. దీంతో ఈ మట్టి మసాలాలు రుచికరంగా ఉండటమే కాదు.. ఆరోగ్యాన్ని పెంపొందిస్తాయని స్థానికులు అంటున్నారు.


ఈ ఐలాండ్‌లోని పర్వతాల్లో ఖనిజాలు నిక్షిప్తమై ఉన్నాయని, అవే కాలక్రమంలో మట్టిలో కలిసిపోయాయని భౌగోళిక శాస్త్రవేత్తలు తెలిపారు. అయితే, మట్టికి రుచి ఉండటం ఆశ్చర్యకరమైన విషయమన్నారు. ఇక్కడి ప్రజలు ఆ రుచిని గుర్తించి వంటల్లో ఉపయోగిస్తున్నారని వెల్లడించారు. ఈ రంగురంగుల పర్వతాలను చూడటానికి ప్రపంచం నలుమూలల నుంచి వచ్చే పర్యటకులు వస్తారు. వారు కూడా హర్ముజ్ ఐలాండ్ ప్రత్యేక వంటలను రుచి చూసి ఫిదా అవుతుంటారు. ఆ దీవికి పర్యాటకులు వెళ్తే రకరకాల వంటలు టేస్ట్ చూడవచ్చు. కచ్చితంగా అవి ప్రత్యేక రుచితోనే ఉంటాయి. ఎందుకంటే... ఆ తినదగ్గ పర్వత మట్టి  ప్రత్యేకత అది. మనం వంటల్లో సుగంధ ద్రవ్యాల్ని ఎలా చేర్చుతామో... వాళ్లు అలా... రకరకాల రంగుల మట్టిని వంటల్లో వేస్తారు. సువాసన, అదిరిపోయే రుచి వస్తుంది. ఆ రంగుల మట్టిలో కొన్ని రంగులు పుల్లగా ఉంటాయి... కొన్ని తియ్యగా ఉంటాయి. టూరిస్టులు వెళ్లినప్పుడు తాజా చేపల్ని పట్టి... వాటిని వండి... ఆ మట్టిని వేసి... సెర్వ్ చేస్తారు. అది పర్యాటకులకు బాగా నచ్చుతుంది. వాళ్లు తయారుచేసే ఓ రకమైన సాస్‌ని రెండు రోజులు ఎండలో ఉంచుతారు. తర్వాత దానితో సురాగ్ (  భోజనం వండుతారు. అది చాలా కలర్‌ఫుల్‌గా ఉంటుంది. ఇరాన్‌తోపాటూ... విదేశీ పర్యాటకులకు అది ఎంతో ఇష్టం.

ఆ పర్వతం విచిత్రంగా  కనిపిస్తుంది.  ఆ పర్వతంలో తెలుగు, ఎరుపు, గ్రీన్, బ్రౌన్, ఎల్లో, బీజ్, గోల్డ్ ఇలా చాలా రంగులుంటాయి. అది ఓకే గానీ మట్టిని తింటే ఏమీ కాదా అనే డౌట్ మనకు ఉండొచ్చు. భౌగోళికంగా చూస్తే... నిజానికి అది మట్టి కాదు. అవన్నీ రకరకాల ఖనిజాలు. అందులో ఉప్పు కూడా ఉంటుంది. అందువల్లే అవి కలిపిన ఆహారం ఆరోగ్యకరమైనదిగా తేల్చారు. 60 కోట్ల సంవత్సరాల కిందట... ఈ దీవి పూర్తిగా సముద్రంలో ఉండేది. 50వేల సంవత్సరాల కిందట భూకంపాల వల్ల ఇది సముద్రం నుంచి పైకి లేచింది. అక్కడి సముద్ర తీరాలు కూడా కాలుష్యం లేకుండా చూడచక్కగా ఉంటాయి. అక్కడికి వెళ్లిన వాళ్లు తమతో అక్కడి మట్టిని కొనుక్కొని తెచ్చుకోవచ్చు. ఇందుకోసం బాటిళ్లలో మట్టిని అమ్ముతారు. కూర్చొని తింటే కొండలైనా కరిగిపోతాయంటారే... అందుకు ఈ దీవే బెస్ట్ ఎగ్జాంపుల్. ఆ రంగుల పర్వతం క్రమక్రమంగా తరిగిపోతోంది. అందువల్ల ఈ దీవి ప్రత్యేకతను కాపాడేందుకు ఇరాన్ పర్యావరణ డిపార్ట్‌మెంట్ ప్రయత్నిస్తోంది. భవిష్యత్ తరాలకు కూడా ఇది ప్రత్యేకతను పంచేలా చర్యలు తీసుకుంటోంది.

# వ్యాయామంతో ప్రయోజనాలు పురుషుల కంటే మహిళలకే ఎక్కువట!

- అమెరికన్ కార్డియాలజీ జర్నల్ లో ఆసక్తికర అధ్యయనం
- వ్యాయామం వల్ల మహిళల్లో మరణ ముప్పు 24 శాతం తగ్గుతోందని వెల్లడి
- పురుషుల్లో అది 15 శాతమేనని వివరణ

ఆడ, మగ అని కాకుండా ప్రతి ఒక్కరికీ శారీరక వ్యాయామం తప్పనిసరి. దేహం ఆరోగ్యంగా, సాఫీగా తన జీవక్రియలను నిర్వర్తించడానికి, బలంగా తయారవడానికి వ్యాయామం తోడ్పడుతుంది. అయితే, జర్నల్ ఆఫ్ ద అమెరికన్ కాలేజ్ ఆఫ్ కార్డియాలజీలో ప్రచురితమైన ఓ కథనం ఆసక్తికర అంశాలను వెల్లడించింది. వ్యాయామం వల్ల పురుషుల కంటే మహిళలకే ఎక్కువ ప్రయోజనాలు కలుగుతున్నాయని ఆ అధ్యయనం చెబుతోంది. ట్రెడ్ మిల్ పై వాకింగ్ చేయడం, స్పోర్ట్స్ లో పాల్గొనడం, రన్నింగ్ చేయడం వంటి ఎక్సర్ సైజులు పురుషులు, స్త్రీలు సమానంగా చేసినా... మహిళలకే అధిక లాభం కలుగుతోందట. క్రమం తప్పకుండా వ్యాయామం చేయడం వల్ల మహిళల్లో అకాల మరణం ముప్పు 24 శాతం తగ్గుతుండగా... అంత సమయం పాటు వ్యాయామం చేసిన పురుషుల్లో అకాల మరణం ముప్పు 15 శాతం మాత్రమే తగ్గుతోందని అధ్యయనంలో పేర్కొన్నారు. నిత్యం వ్యాయామం చేసే మహిళల్లో గుండెపోటు, పక్షవాతం సమస్యలతో మరణించే ముప్పు 34



శాతం తగ్గుతుండగా, నిత్యం వ్యాయామం చేసే పురుషుల్లో ఇది కేవలం 14 శాతం మాత్రమేనని పరిశోధకులు వివరించారు.

మహిళలు వారానికి 140 నిమిషాల పాటు వ్యాయామం చేస్తే అకాల మరణాల నుంచి 18 శాతం ముప్పు తప్పించుకుంటుండగా, అదే స్థాయిలో ముప్పు తప్పించుకోవడానికి పురుషులు 300 నిమిషాల పాటు, అంతకంటే ఎక్కువ సమయం పాటు వ్యాయామం చేయాల్సి వస్తుందట. ఎక్సర్ సైజుల్లో రకాలు, వ్యాయామ వేగం, వ్యాయామ సమయం... ఇలా అన్ని విధాలుగా చూసినా మహిళలకే అత్యధిక లాభం కలుగుతున్న నేపథ్యంలో... మహిళలు ఏ కొంచెం తీరిక దొరికినా వాకింగ్ చేయడమో, ఇంట్లోనే ఉండి తోట పని చేసుకోవడమో చేయాలని నిపుణులు సూచిస్తున్నారు. తక్కువ సమయంలోనే మహిళలు ఎక్కువ ప్రయోజనం పొందే వీలుండడంతో మహిళలు వ్యాయామానికి అధిక ప్రాధాన్యత ఇవ్వాలని చెబుతున్నారు.

# భారత్‌తో యుద్ధం వస్తే.. నాలుగు రోజుల్లోనే పాక్ ఖేల్ ఖతం



**హైదరాబాద్  పెన్ పవర్:** మందుగుండు సామగ్రి ఖతం ఢిల్లీ: పాకిస్తాన్ను ఆయుధాల కొరత వెంటాడుతోంది. తమ వద్ద 130 అణుబాంబులు ఉన్నాయని బయటికి మేకపోతు గాంభీర్యం ప్రదర్శిస్తున్న దాయాది దేశానికి భారత్తో యుద్ధం అనివార్యం అయితే సరిగ్గా నాలుగు రోజులకు సరిపడే మందుగుండు సామాగ్రి లేదట. ప్రపంచ వ్యాప్తంగా నెలకొన్న డిమాండ్ తో ఆయుధ సంపత్తి పెంచడంలో పాకిస్తాన్ ఆర్డినెన్స్ ఫ్యాక్టరీలు ఇబ్బంది ఎదుర్కొంటున్నాయి. దీనికి అదనంగా ఉక్రెయిన్తో కుదుర్చుకున్న ఒప్పందం పాక్ యుద్ధ నిల్వలను మరింత తుడిచిపెట్టింది. భారత్ పోరాడేందుకు ఆ దేశం ఎక్కువగా ఫిరంగులు, సాయుధ విభాగాలపై ఆధారపడుతుంది. అయితే ఎం 109 హెూవిట్జ్ ర్లకు కావాల్సిన 155ఎంఎంషెల్స్, బీఎం - 21 సిస్టమ్స్ కావాల్సిన 122ఎంఎం రాకెట్స్ పాక్ ఆర్మీ వద్ద చాలా తక్కువగా ఉన్నాయి. ఈ విషయమై పాకిస్తాన్ సైనిక నాయకత్వం తీవ్ర ఆందోళన చెందుతున్నట్లు, రెండు రోజుల క్రితం జరిగిన ఆ దేశ కోర్ కమాండర్ల సమావేశంలో ఈ అంశం ప్రస్తావనకు వచ్చినట్లు సమాచారం.

# మిస్ వరల్డ్ పోటీలు..హైదరాబాద్ చేరుకున్న బ్రెజిల్ బ్యూటీ జెస్సికా



**హైదరాబాద్  పెన్ పవర్:** హైదరాబాద్ లో ప్రపంచ సుందరీమణుల సందడి మొదలైంది. మే10న హైదరాబాద్ లో మిస్ వరల్డ్ పోటీలు ప్రారంభం కానున్నాయి. ఈక్రమంలో ప్రపంచ అందగత్తెలు ఒక్కొక్కరుగా హైదరాబాద్ కు చేరుకుంటున్నారు. ఈ కంటెస్ట్ లో పాల్గొనేందుకు బ్రెజిల్ సుందరి జెస్సికా స్కాందుజ్ పెడ్రోసో ఆదివారం (మే4) శంషాబాద్ ఎయిర్ పోర్టుకు చేరుకున్నారు. తెలంగాణ ప్రభుత్వం తరఫున అధికారుల బృందం సాంప్రదాయ పద్ధతిలో స్వాగతం పలికారు. మిస్ వరల్డ్ 2025 పోటీలకు హైదరాబాద్ రెడీ అయ్యింది. మే 10నుంచి మే 31 వరకు ఈ పోటీలు జరగనున్నాయి. మూడు వారాలపాటు 120 దేశాలకు చెందిన అందగత్తెలు హైదరాబాద్ లో సందడి చేయనున్నారు. ఈ పోటీలను ప్రతిష్టాత్మకంగా నిర్వహించేందుకు తెలంగాణ ప్రభుత్వం పెద్దఎత్తున ఏర్పాట్లు చేసింది. తొలిసారి హైదరాబాద్ లో మిస్ వరల్డ్ పోటీలు జరుగుతున్నాయి.  గచ్చిబౌలి స్టేడియంలో మిస్ వరల్డ్ పోటీలు జరగనున్నాయి. మే 31న ఫైనల్స్ ఉంటాయి. ఈ పోటీల్లో పాల్గొనే బ్యూటీలు మే 8లోపు హైదరాబాద్ చేరుకోనున్నారు. తొలిసారి హైదరాబాద్ లో జరగనున్న ఈ అందాల పోటీల్లో పాల్గొనేందుకు ప్రపంచ నలుమూలల నుంచి వివిధ దేశాల సుందరీమణులు, వారి ప్రతినిధులు పాల్గొంటారు.

# ఇస్రో మరో మైలురాయి..ISSకు భారత వ్యోమగామి.. ఎంతకాలం అక్కడ ఉంటారంటే




**హైదరాబాద్  పెన్ పవర్:** అంతరిక్ష ప్రయోగాల్లో భారత అంతరిక్ష పరిశోధన సంస్థ(ఇస్రో) అనేక మైలురాళ్లను సాధించింది. అంతరిక్ష సాంకేతిక పరిజ్ఞానం పురోగతి, జాతీయ ప్రయోజనాల కోసం ఆరు దశాబ్దాలుగా ఇస్రో కృషి చేస్తోంది. ఈ క్రమంలో ఇస్రో మరో ముందడుగు వేసింది. ఇస్రోకు చెందిన వ్యోమగామి శుభాన్షు శుక్లాను అంతరిక్షంలోకి పంపుతోంది. నాసా,ఇస్రో భాగస్వామ్యంలో ISRO వ్యోమగామిని అంతరిక్ష కేంద్రానికి పంపుతోంది. మే 29న  ఫ్లోరిడాలోని కెన్నెడీ స్పేస్ సెంటర్ నుంచి ప్రయోగించే ఫాల్కన్ 9 స్పేస్ నౌకలో శుక్లా నింగిలోకి దూసుకెళ్లనున్నారు. భారత కాలమానం ప్రకారం గురువారం రాత్రి 10.33 గంటలకు మరో ముగ్గురు సిబ్బందితో కలిసి అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రానిక  చేరుకుంటారు.

స్పేస్ఎక్స్‌కు చెందిన ఫాల్కన్9 స్పేస్?క్రాఫ్ట్ ద్వారా మూడో మానవ అంతరిక్ష ప్రయాణం. పోలాండ్, హంగేరీ నుంచి అంతరిక్షంలో బస చేసే మొదటి వ్యోమగాములను ఫాల్కన్ 9 స్పేస్ క్రాఫ్ట్ తీసుకెళుతోంది.

గ్రూప్ కెప్టెన్ శుభాన్షు శుక్లా గగన్‌యాన్ సిబ్బందిలో ఒకరు. ఆక్సియం  మిషన్ లో భాగంగా మరో ముగ్గురు వ్యోమగాములతో కలిసి శుభాన్షు శుక్లా ISS లో 14 రోజులు పాటు గడపనున్నారు. ఆక్సియం మిషన్ 4 (Ax4) పైలట్ గా శుక్లా వ్యవహరిస్తారు. మైక్రోగ్రావిటీ పరిశోధనలను ప్రోత్సహించే లక్ష్యంతో శుక్లా అంతరిక్షంలో ఏడు ప్రయోగాలు చేయనున్నారు. ఈ మిషన్ లో శుక్లతో పాటు నాసా మాజీ వ్యోమగామి పెగ్గీ విట్సన్ ,పోలాండ్ కు చెందిన యూరోపియన్ స్పేస్ ఏజెన్సీ (ESA) ప్రాజెక్ట్ వ్యోమగామి స్లావోస్జ్ ఉజ్నాన్ స్కీ, హంగేరికి చెందిన విస్నివ్ స్కీ టిబోర్ కాపు ఉన్నారు. పెగ్గీ వాణిజ్య మిషన్‌కు నాయకత్వం వహిస్తారు. మిగతా ఇద్దరు మిషన్ నిపుణులు. వీరు సైన్స్, ఔట్రీచ్,వాణిజ్య కార్యకలాపాలతో కూడిన ఒక మిషన్‌ను నిర్వహిస్తారు.  మరోవైపు భారత్ కూడా సొంత స్పేస్ స్టేషన్ ను కలిగి ఉండాలని ప్రయోగాలు చేస్తోంది. 2035 నాటికి సొంతఅంతరిక్ష కేంద్రాన్ని నిర్మించాలని, 2047నాటికి చంద్రునిపైకి వ్యోమగాములను పంపాలని లక్ష్యంగా పెట్టుకుంది.

# పాక్ కౌంటర్ ఎటాక్.. భారత నౌకలకు తమ ఓడరేవుల్లో నో ఎంట్రీ!



**హైదరాబాద్ పెన్ పవర్:** ఉగ్రవాదానికి సపోర్ట్ చేస్తున్నందుకు పాకిస్తాన్ నుంచి డైరెక్ట్‌గా, ఇన్‌డైరెక్ట్‌గా వచ్చే దిగుమతులపై బ్యాన్ విధిస్తూ భారత్ ఆర్డర్స్ జారీ చేసిన సంగతి తెలిసిందే. దీంతో పాకిస్తాన్ రివర్స్ గేర్ వేసింది. భారత జెండా ఉన్న నౌకలు తమ పోర్టులను ఉపయోగించుకోవడాన్ని బ్యాన్ చేస్తున్నట్లు అనౌన్స్ చేసింది. అంతేకాదు, భారత్ నుంచి దిగుమతి చేసుకునే కొన్ని వస్తువులపై కూడా బ్యాన్ చేస్తున్నట్లు చెప్పింది. పాక్ నౌకలు కూడా ఇండియాలోని పోర్టులకు వెళ్లడానికి వీల్లేదని అక్కడి పెద్ద అధికారులు రూల్స్ పెట్టారు. న్యూఢిల్లీతో కొనసాగుతున్న టెన్షన్ల నేపథ్యంలో ఈ నిర్ణయం తీసుకున్నట్లు పాకిస్తాన్ సముద్ర వ్యవహారాల మంత్రిత్వ శాఖ తెలిపింది.

### పాకిస్తాన్‌పై మరిన్ని ఆంక్షలు

పాకిస్తాన్ నుంచి వచ్చే దిగుమతుల మీద బ్యాన్ విధిస్తున్నట్లు భారత వాణిజ్య మంత్రిత్వ శాఖ శనివారం ఒక నోటిఫికేషన్ రిలీజ్ చేసింది. పాకిస్తాన్ నుంచి మన దేశానికి వచ్చే అన్ని రకాల ప్రోడక్ట్స్‌కు ఈ బ్యాన్ వర్తిస్తుందని స్పష్టం చేసింది. పాకిస్తాన్‌తో సముద్ర రవాణా మార్గాలను భారత్ క్లోజ్ చేసింది. ఆ దేశ జెండాతో ఉన్న షిప్స్ ఇండియన్ పోర్టుల్లోకి రాకుండా సెంట్రల్ గవర్నమెంట్ బ్యాన్ విధించింది. మర్చెంట్ షిప్పింగ్ చట్టం, 1958లోని 411 సెక్షన్ ప్రకారం ఈ నిర్ణయం తీసుకుంది. ఈ రూల్స్ వెంటనే అమల్లోకి వస్తాయని చెప్పింది. అటు ఇండియన్ షిప్స్ కూడా పాకిస్తాన్ పోర్టుల్లోకి వెళ్లకూడదని తేల్చి చెప్పేసింది. ఇదివరకే పాకిస్తాన్ ఫ్లైట్స్‌కు మన ఎయిర్‌స్పేస్‌ను క్లోజ్ చేసిన విషయం తెలిసిందే. మరోవైపు ఆ దేశం నుంచి ఇండియాకు వేర్వేరు మార్గాల్లో వచ్చే అన్ని రకాల లెటర్స్, పార్సిల్స్ రవాణాను కూడా ఆపేస్తున్నట్లు పోస్టల్ డిపార్ట్‌మెంట్ అనౌన్స్ చేసింది. 2019లో పుల్వామా టెర్రరిస్ట్ అటాక్ తర్వాత పాకిస్తాన్ దిగుమతులపై 200శాతం ట్యాక్స్ వేసింది సెంట్రల్ గవర్నమెంట్. దాంతో అవి చాలా వరకు తగ్గిపోయాయి. పహల్గామ్ టెర్రరిస్ట్ అటాక్, బోర్డర్‌లో కవ్వింపు చర్యల నేపథ్యంలో ఇప్పుడు ఇతర దేశాల ద్వారా పాకిస్తాన్ నుంచి వచ్చే దిగుమతులను కూడా ఆపేసింది. దీంతో ఇండియాకు ఎక్స్‌పోర్ట్స్‌పైనే ఆధారపడుతున్న పాకిస్తాన్‌లోని కొన్ని ఇండస్ట్రీలపై బాగా ఎఫెక్ట్ పడే ఛాన్స్ ఉండడంతో ఆ దేశం రివర్స్ యాక్షన్ తీసుకుంటోంది.

# డీజీపీపై తీవ్ర వ్యాఖ్యలు.. ప్రపంచ యాత్రికుడు అన్వేష్ పై కేసు



**హైదరాబాద్ పెన్ పవర్:** కాలం మారింది. ప్రజలు ఎంచుకునే మాధ్యమాలు మారుతున్నాయి. మీడియాను హైజాక్ చేసిన సోషల్ మీడియా ఎంట్రీ తర్వాత.. వెలుగులోకి వస్తున్న సమాచారం రూపురేఖలు పూర్తిగా మారిపోయాయి. మన చుట్టూ జరిగే చాలా అంశాలకు సంబంధించిన వివరాల కంటే వ్యాఖ్యానాలు ఎక్కువ అవుతున్నాయి. వ్యాఖ్యానం తప్పు కాదు. కాకుంటే.. నోటికి వచ్చినట్లుగా చెబుతూ.. చెప్పాల్సిన సమచారానికి భిన్నంగా వివరాలు అందించటంతోనే అసలు చిక్కంతా. ప్రపంచ యాత్రికుడు ట్యాగ్ తో దేశ దేశాలు తిరుగుతూ.. తనదైన విలక్షణ మాడ్యులేషన్ తో స్వల్ప వ్యవధిలోనే పేరు ప్రఖ్యాతుల్ని సొంతం చేసుకున్న యూట్యూబర్ అన్వేష్.ఇటీవల కాలంలో ఇతగాడు చేస్తున్న వ్యాఖ్యలు.. తనకు తెలిసిన సమాచారాన్ని తెలిసినట్లుగా కాకుండా.. నోటికి వచ్చినట్లుగా వివరాలు అందిస్తున్న తీరు విమర్శలకు గురి చేస్తోంది. అదే సమయంలో అతడిపై కేసులు నమోదు చేసేలా చేస్తోంది. తాజాగా అలాంటి ఉదంతమే మరొకటి చోటు చేసుకుంది. అన్వేష్ పై తెలంగాణ సైబర్ క్రైమ్ పోలీస్ స్టేషన్ లో కేసు నమోదైంది. తెలంగాణ డీజీపీ జితేందర్.. మెట్రో ఎండీ ఎన్వీఎస్ రెడ్డి.. ఐఏఎస్ అధికారులు శాంతకుమారి.. దానకిశోర్.. వికాస్ రాజు తదితరులు హైదరాబాద్ మెట్రోలో బెట్టింగ్ యాప్ ల ప్రచారం పేరుతో రూ.300 కోట్లు కొట్టేశారంటూ ఓ వీడియో ద్వారా తప్పుడు ప్రచారం చేసిన వైనంపై సైబర్ పోలీసులు సుమోటోగా ఎఫ్ఐఆర్ నమోదు చేశారు.ప్రజల్లో గందరగోళాన్ని క్రియేట్ చేయాలన్న ఉద్దేశంతో ప్రభుత్వ అధికారుల చట్టబద్ధమైన సంస్థల ప్రతిష్టను దెబ్బ తీయటం.. పరువుకు భంగం వాటిల్లేలా వీడియోలు చేయటాన్ని తీవ్రంగా పరిగణిస్తూ.. కేసు నమోదు చేశారు. తప్పుడు సమాచారానని వ్యాప్తి చేసేలా వీడియో కంటెంట్ క్రియేటర్ మీద చర్యలు తీసుకోవటానికి సైబర్ పోలీసులు సమాయుత్తమవుతున్నారు.

## ‘రిచ్ డాడ్.. పూర్ డాడ్’ రచయిత వైరల్ పోస్టు



**హైదరాబాద్ పెన్ పవర్:** ప్రపంచంలో ఉన్న పుస్తకాల్లో తప్పనిసరిగా చదవాల్సిన పుస్తకాల జాబితాలో ఉండే ఒక పుస్తకం రిచ్ డాడ్ పూర్ డాడ్. ఈ పుస్తకం బోలెడన్ని భాషల్లో లభ్యమవుతంది. నిజానికి పుస్తకం ద్వారా ‘రాబర్ట్ కియోసాకి’ ప్రపంచ వ్యాప్తంగా ఫేమస్ అయ్యారు. ఈ పుస్తకానికి ముందు.. తర్వాత పలు బుక్స్ రాసినప్పటికి ఈ పుస్తకం పొందినంత ఆదరణ మరే పుస్తకం పొందలేదనే చెప్పాలి. తాజా పరిణామాల నేపథ్యంలో ఆయన ఒక సుదీర్ఘ పోస్టు పెట్టారు. సోషల్ మీడియాలో షేర్ చేసుకున్న ఈ పోస్టు చదివినంతనే టెన్షన్ పుట్టేయటం ఖాయం. వైరల్ గా మారిన ఈ పోస్టులో ఆయన పలు కీలక అంశాల్ని ప్రస్తావించారు. భయపెడుతూనే బెదిరిపోవద్దన్న సందేశాన్ని ఇచ్చిన ఆయన పోస్టును చదవాల్సిందే. రానున్న రోజుల్లో చోటు చేసుకునే పరిణామాలు.. వాటి కారణంగా ఎలాంటి పరిస్థితులు ఎదురు కానున్న విషయాన్ని ఆయన ప్రస్తావించారు. ఈ సందర్భంగా వచ్చే అవకాశాల గురించి చర్చించారు. ఇంతకూ ఆయన ఏమన్నారంటే.. “ప్రపంచ ఆర్థిక వ్యవస్థ కుప్పకూలిపోతుంది. మార్కెట్ క్రాష్ అవుతాయి. గుర్తుంచుకోండి. అయితే.. వీటికి భయపడాల్సిన అవసరం లేదు. దేనికైనా సిద్ధంగా ఉండండి. దీన్నో అవకాశంగా తీసుకోండి. మార్కెట్ పతనం అయ్యే వేళ.. చాలా తెలివిగా పెట్టుబడులు పెట్టాలి. ఆ సమయంలోనే నిజమైన ఆస్తులు అమ్మకానికి వస్తాయి. అనేక కారణాలతో మార్కెట్లు అల్లకల్లోలం సంభవిస్తుంది. ఆర్థిక సంక్షోభాన్ని తిప్పి కొట్టేందుకు.. అభ్యాసంగా మార్చుకోవాలి” అని వివరించారు. ఈ సందర్భంగా ఆయనో ఆసక్తికర ప్రశ్నను సంధించారు. బిట్ కాయిన్ విలువ 300 డాలర్లకు పతనమైతే బాధ పడతారా? సంతోషిస్తారా? అని ప్రశ్నిస్తూ.. ‘ఇదే జరిగితే బిట్ కాయిన్ లో పెట్టుబడి పెట్టేందుకు ఒక చక్కటి అవకాశం అవుతుంది. ఆర్థిక మాంద్యం గురించి ప్రజలు సిద్ధంగా ఉండాలి. మార్కెట్లు క్రాష్ అయ్యే వేళలో వారెన్ బఫెట్ మాదిరి ఆలోచించి.. పెట్టుబడులు పెట్టాలి” అంటూ సూచనలు చేశారు. ఈ సందర్భంగా పలువురు ప్రముఖుల కొటేషన్లను తన పోస్టుకు జోడించటం గమనార్హం. సంక్షోభంలో అవకాశాల్ని సొంతం చేసుకోవచ్చన్న విషయాన్ని గుర్తించాలన్న ఆయన మాటలు కొత్త ఉత్సాహాన్ని ఇస్తాయని చెప్పక తప్పదు.

# టెన్షన్ పెంచుతున్న పాక్.. అణుబూచి చూపిస్తూ భారత్‌ను భయపెట్టాలని చూస్తోందా?



**హైదరాబాద్ పెన్ పవర్:** భారత్ పాక్ బెదిరింపులను ఎంతమాత్రం పట్టించుకోవడం లేదు. పైగా పెహల్గాం ఘటనకు నిరసనగా ప్రతీకార చర్యలకు సిద్ధమవుతుండటంతో పాకిస్తాన్‌కు గుండెల్లో గుబులు మొదలైంది. అందుకే కవ్వింపు చర్యలను ఆపకుండా, తాజాగా రష్యాలోని పాకిస్తాన్ రాయబారి మహమ్మద్ ఖలీద్ జమాలీ భారత్‌ను అణ్వాయుధాల పేరుతో బెదిరించే ప్రయత్నం చేశాడు. న్యూఢిల్లీ తమపై దాడి చేస్తే అణ్వాయుధాలతో సహా తమ పూర్తి శక్తిని ఉపయోగిస్తామని హెచ్చరించాడు. రష్యాకు చెందిన ఆర్టీ ఛానల్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూలో ఈ వ్యాఖ్యలు చేశాడు. “భారత్‌కు చెందిన బాధ్యత లేని మీడియాలో వస్తున్న ప్రకటనలు మమ్మల్ని తప్పకుండా స్పందించేలా చేస్తున్నాయి. ఇటీవల లీకైనట్లు చెబుతున్న డాక్యుమెంట్స్‌లో భారత్ కొన్ని ప్రాంతాల్లో కచ్చితంగా దాడులు చేయబోతున్నట్లు తెలిసింది. ఆ దేశంతో యుద్ధం వస్తే మా సైన్యం సంఖ్యను చూసి భయపడమని మేము స్పష్టం చేస్తున్నాం. మా ప్రజల మద్దతుతో పాటు సంప్రదాయ, అణు బలంతో పూర్తి స్థాయిలో ప్రతిస్పందిస్తాం” అని జమాలీ అన్నాడు.పాకిస్తాన్ మద్దతుతో పహల్గామ్‌లోని బైసారన్ లోయలో జరిగిన ఉగ్రదాడిలో 26 మంది అమాయక పర్యాటకులు ప్రాణాలు కోల్పోవడం ప్రపంచవ్యాప్తంగా ఆగ్రహానికి కారణమైంది. ఆ టెర్రరిస్టులు పాకిస్తాన్ జాతీయులని తేలింది. వారిలో ఒకడు పాకిస్తాన్ మాజీ పారా కమాండో అని కూడా గుర్తించారు. ఈ ఉగ్రదాడిపై న్యూఢిల్లీ తీవ్రంగా స్పందిస్తుందని పాకిస్తాన్ బాగా భయపడుతోంది. ఇప్పటికే సింధు జలాల ఒప్పందాన్ని నిలిపివేసి భారత్ ఇస్లామాబాద్‌కు భారీ షాక్ ఇచ్చింది. ఉగ్రవాదులపై, వారికి సహాయం చేసే వారిపై చర్యలు తీసుకోవడానికి భద్రతా దళాలకు ప్రధాని మోదీ పూర్తి స్వేచ్ఛ ఇచ్చారు. ఎక్కడ, ఎప్పుడు ఎలా దెబ్బ కొట్టాలో వారే నిర్ణయిస్తారని తేల్చి చెప్పారు. ఈ పరిస్థితుల్లో సైనిక చర్య కూడా ఉండవచ్చనే భయంతో పాకిస్తాన్ యుద్ధం వస్తే అణ్వాయుధాలు ఉపయోగిస్తామని పదే పదే ప్రకటనలు చేస్తోంది. గత వారం ఆ దేశ రైల్వే శాఖ మంత్రి హనీఫ్ అబ్బాసీ మాట్లాడుతూ తమ వద్ద ఉన్న ఘజన్నవీ, ఘోరీ, షహీన్ క్షిపణులు, 130 అణ్వాయుధాలు భారత్ కోసమే సిద్ధంగా ఉన్నాయని ప్రకటించాడు.

# పహల్గాం తర్వాత పంజాబ్‌లో కలకలం.. పాకిస్తాన్‌తో లింకులున్న ఇద్దరు అరెస్ట్!



**హైదరాబాద్ పెన్ పవర్:** పహల్గాం ఉగ్రదాడితో దేశం ఉలిక్కిపడింది. దీంతో భారత భద్రతా దళాలు మరింత అప్రమత్తంగా వ్యవహరిస్తున్నాయి. ఈ నేపథ్యంలో పంజాబ్ పోలీసులు అమృత్‌సర్‌లో పాకిస్తాన్ గూఢచర్య సంస్థలకు రహస్య సమాచారం లీక్ చేస్తున్న ఇద్దరు వ్యక్తులను అరెస్టు చేయడం సంచలనం సృష్టిస్తోంది. సరిహద్దుల్లో ఉద్రిక్తతలు పెరుగుతున్న నేపథ్యంలో ఈ అరెస్టులు జాతీయ భద్రతకు సంబంధించిన కీలకమైన పరిణామంగా చూడొచ్చు. పంజాబ్ పోలీసులు అమృత్‌సర్ నుండి ఇద్దరు వ్యక్తులను అరెస్టు చేశారు. వారు పాకిస్తాన్ గూఢచర్య సంస్థలకు రహస్య సైనిక సమాచారాన్ని లీక్ చేస్తున్నారని వీరి పై ఆరోపణలు ఉన్నాయి. పహల్గాం ఉగ్రదాడిలో 26 మంది పౌరులు మరణించిన తర్వాత భద్రతా చర్యలు కట్టుదిట్టం చేసిన సమయంలో ఈ అరెస్టులు జరిగాయి. పంజాబ్ డీజీపీ పోలీసులు తమ అధికారిక ఎక్స్ అకౌంట్ ద్వారా ఈ వివరాలను విడుదల చేశారు. ఈ అరెస్టులను గూఢచర్య వ్యతిరేక చర్యగా అభివర్ణించారు. “ముఖ్యమైన గూఢచర్య వ్యతిరేక చర్యలో భాగంగా అమృత్‌సర్ రూరల్ పోలీసులు మే 3, 2025న ఇద్దరు వ్యక్తులను అరెస్టు చేశారు. వారు పాలక్ షేర్ మసీహ్, సూరజ్ మసీహ్. వారు అమృత్‌సర్‌లోని ఆర్మీ కంటోన్మెంట్ ప్రాంతాలు, ఎయిర్ బేస్‌ల రహస్య సమాచారం, ఫోటోలను లీక్ చేయడంలో వారి పాత్ర ఉందని ఆరోపణలు ఉన్నాయి. ప్రాథమిక విచారణలో ప్రస్తుతం అమృత్‌సర్ సెంట్రల్ జైలులో ఉన్న హర్‌ప్రీత్ సింగ్ ద్వారా వారికి పాకిస్తాన్ గూఢచర్య సంస్థలతో సంబంధాలు ఉన్నట్లు తేలింది. అధికారిక రహస్యాల చట్టం కింద కేసు నమోదు చేశారు. దర్యాప్తు కొనసాగుతోంది” అని వారు పేర్కొన్నారు.

దర్యాప్తు లోతుగా సాగుతున్న కొద్దీ మరిన్ని కీలక విషయాలు వెల్లడయ్యే అవకాశం ఉంది. పంజాబ్ పోలీసులు భారత సైన్యానికి అండగా నిలుస్తారని, జాతీయ ప్రయోజనాలను కాపాడడంలో తమ కర్తవ్యానికి కట్టుబడి ఉంటారని వారు స్పష్టం చేశారు. ఈ అరెస్టులు పహల్గాం ఉగ్రదాడి తర్వాత జరిగిన రెండవ క్యాబినెట్ కమిటీ ఆన్ సెక్యూరిటీ సమావేశం జరిగిన మరుసటి రోజు జరిగాయి. ప్రాణాంతకమైన దాడికి పాల్పడిన వారిని మట్టుబెట్టడానికి ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ భారత సైన్యానికి గ్రీన్ సిగ్నల్ ఇచ్చారని వర్గాలు ధృవీకరించాయి. ఈ దాడిలో ఒక ఉగ్రవాది పాకిస్తాన్ స్పెషల్ సర్వీసెస్ గ్రూప్ మాజీ కమాండోగా గుర్తించారు. భారత్, పాకిస్తాన్ మధ్య నియంత్రణ రేఖ కూడా కాల్పుల ఉల్లంఘనలను చూస్తోంది. పాకిస్తాన్ దళాలు వరుసగా పదవ రోజు కూడా జమ్మూకాశ్మీర్‌లోని కుప్వారా, బారాముల్లా,
పూంచ్, రాజౌరి, మెండార్, నౌషేరా, సుందర్‌బని, అఖ్నూర్ సహా అనేక ప్రాంతాలలో రెచ్చగొట్టే కాల్పుల ఉల్లంఘనలకు పాల్పడుతున్నాయి. భారత సైన్యం తగిన రీతిలో స్పందిస్తోంది. ఏప్రిల్ 22న పహల్గాం ఉగ్రదాడిలో 26 మంది మరణించిన కొద్దిసేపటికే, ఏప్రిల్ 24, 2025న ఈ ఉల్లంఘనలు ప్రారంభమయ్యాయి. భారతదేశం సింధు జలాల ఒప్పందాన్ని నిలిపివేయడంతో తీవ్రమయ్యాయి.

# అతడి రక్తం నుంచి పాము విషానికి విరుగుడు.. అదెలా?



**హైదరాబాద్ పెన్ పవర్:** వినేందుకే ఒళ్లు జలదరించే ఉదంతాలు.. వాస్తవాలన్న విషయాన్ని నమ్మేందుకు కాస్త కష్టమవుతుంటుంది. ఇప్పుడు చెప్పే వ్యక్తికి సంబంధించిన వివరాలు కూడా ఆ కోవకే వస్తాయి. వందల సంఖ్యలో పాముకాట్లతోనూ.. పాము విషాన్ని క్రమపద్ధతిలో ఎక్కించుకున్న ఒక వ్యక్తి రక్తం నుంచి అమెరికా వైద్యులు విషానికి విరుగుడును డెవలప్ చేశారు. విన్నంతనే నమ్మశక్యంగా అనిపించని రీతిలో ఉండే ఈ వ్యక్తి పేరు తిమోతీ ఫ్రీడ్. ఇతడు అమెరికాలోని విస్కాన్సిన్ లో ఉంటారు.ఇతడికి విష సర్పాలు అంటే ఆసక్తి ఎక్కువ. తన ఇంట్లో పదుల సంఖ్యలో పాముల్ని పెంచుకుంటూ ఉంటాడు. ఒకవేళ.. పొరపాటున పాములు కాటు వేస్తే.. ఆ విషంతో తనకు ఇబ్బంది కలగకుండా ఉండేందుకు వీలుగా.. తక్కువ మోతాదులో పాము విషాన్ని శరీరంలోకి ఎక్కించుకునేవాడు. నెమ్మది నెమ్మదిగా డోసు పెంచాడు. ఆ తర్వాతి కాలంలో పాముల చేత కాటు వేయించుకునేవాడు.అతనికి ఏమీ అయ్యేది కాదు. మొదట్లో ఇలా చేయటం షురూ చేసినప్పుడు కాస్తంత టెన్షన్ పడిన వాస్తవమేనంటూ అంగీకరిస్తారు తిమోతి. తర్వాతి దశల్లో పాము చేత కాటు వేయించుకోవటం.. విషాన్ని ఒంట్లోకి ఎక్కించుకోవటం పెద్ద విషయంగా అతనికి ఉండేది కాదు. ఈ తరహా పనుల్ని పదుల సంఖ్యలో కాదు వందల సంఖ్యలో చేసుకోవటం మరింత షాకింగ్ అంశం.18 ఏళ్ల వ్యవధిలో ఏకంగా 856 సార్లు పాముకాటు వేయించుకోవటమో.. పాము విషాన్ని ఒంట్లోకి ఎక్కించుకోవటమో చేశాడు. ఇందులో పదహారు రకాల డేంజర్ జాతులకు చెందిన పాముల విషాలు ఉన్నాయి. ఇతనికి ఉన్న ప్రత్యేక అలవాటు కారణంగా ఇతడి శరీరంలో పాము విషాన్ని సమర్థంగా ఎదుర్కొనే యాంటీబాడీలు తయారయ్యాయి. దీంతో.. ఇతగాడి గురించి తెలిసిన పరిశోధకులు.. ఇతడి రక్తాన్ని సేకరించి.. పరిశోధనలు చేశారు.

వీరి పరిశోధనల్లో తేలిందేమంటే.. అనేక రకాల పాముల విషాన్ని ఇతడి బాడీ సమర్థంగా ఎదుర్కొంటుందన్న విషయాన్ని గుర్తించారు. ఇతడు దానం ఇచ్చిన రక్తంతో సెంటీవ్యాక్స్ అనే టీకా తయారీ సంస్థ.. పాము విషానికి విరుగుడైన యాంటీ వెనమ్ ను తయారు చేసింది. దీన్ని పరీక్షించేందుకు శాస్త్రవేత్తలు ఎలుకలపై పరీక్షలు జరిపారు.మాంబాలు.. కోబ్రాలు.. కట్ల పాములతో సహా ప్రపంచంలోని దాదాపు సగం పాము జాతులకు విషాలకు సంబంధించినవి ఎలుకలకు ఎక్కించి.. అనంతరం తిమోతీ రక్తంతో తయారు చేసిన యాంటీ బాడీలను ఎలుకలకు ఇచ్చారు. ఈ క్రమంలో పాము విషాన్ని.. తిమోతీ యాంటీ బాడీలు నిర్వీర్యం చేయటాన్ని గుర్తించారు. ఇలా అన్ని రకాల విషాలను నిర్వీర్యం చేసే యాంటీబాడీల మిశ్రమాన్నిశాస్త్రవేత్తలు డెవలప్ చేశారు. అయితే.. దీన్ని మనుసులపై ప్రయోగించటానికి కొన్నేళ్లు పడుతుందని చెబుతున్నారు. ఎలుకలపై జరిపిన ఈ పరీక్షలు తర్వాతి కాలంలో కుక్కలపై పరీక్షిస్తారు.ఇప్పటివరకు పాము విషానికి విరుగుడు యాంటీ బాడీలను గుర్రాలు.. గొర్రెల నుంచి తయారు చేసేవారు. పాము విషాన్ని వీటిల్లోకి ఎక్కించి.. వాటి బాడీలో తయారయ్యే యాంటీ బాడీలను సేకరించి మందులు తయారు చేసేవారు. ఇప్పటివరకు ఇదే పాము విషానికి విరుగుడుగా భావించేవారు. అయితే.. ఈ తరహా యాంటీ వెనమ్ బాధితులకు కొన్నిసార్లు దుష్ఫలితాలు ఇచ్చే ప్రమాదం ఉంది. తిమోతీ రక్తంతో తయారు చేసిన యాంటీ బాడీలు ఈ సమస్యకు పరిష్కారంగా భావిస్తున్నారు. అయితే.. ఈ పరిశోధనలు తుదిరూపునకు చేరుకోవటానికి కొన్నేళ్లు పడుతుందని చెబుతున్నారు.

# టీమిండియాకు షాక్ ఇచ్చిన శ్రీలంక.. ట్రై సిరీస్ లో భారత మహిళలకు తొలి ఓటమి



**హైదరాబాద్ పెన్ పవర్:** వన్డే ట్రై సిరీస్‌లో భాగంగా భారత మహిళల జట్టుకు తొలి ఓటమి ఎదురైంది. ఆదివారం (మే 4) శ్రీలంక మహిళలతో జరిగిన మ్యాచ్ లో 3 వికెట్ల తేడాతో పరాజయం పాలైంది. కొలంబోలోని ప్రేమ దాస్ స్టేడియంలో ముగిసిన ఈ మ్యాచ్ లో భారీ ఛేజింగ్ లో శ్రీలంక అద్భుతంగా ఆడింది. నీలాక్షి డిసిల్వా (56), హర్షిత్ సమర విక్రమ (53) హాఫ్ సెంచరీలతో శ్రీలంక 3 వికెట్ల తేడాతో టీమిండియాపై గెలిచి షాక్ ఇచ్చింది. మొదట బ్యాటింగ్ చేసిన భారత్ నిర్ణీత 50 ఓవర్లలో 9 వికెట్ల నష్టానికి 275 పరుగులు చేసింది. లక్ష్య ఛేదనలో శ్రీలంక 49.1 ఓవర్లలో 7 వికెట్ల నష్టానికి 278 పరుగులు చేసి గెలిచింది.

276 పరుగుల భారీ లక్ష్య ఛేదనలో శ్రీలంక ఓపెనర్లు తొలి వికెట్ కు 31 పరుగులు జోడించి పర్వాలేదనిపించారు. ఈ దశలో హర్షిత్ సమారా విక్రమే, గుణరత్నే రెండో వికెట్ కు 78 పరుగులు జోడించి పరిస్థితిని చక్కదిద్దారు. 151 పరుగులకు 4 వికెట్లు కోల్పోయి కష్టాల్లో పడినట్టు కనిపించిన లంక ఆ తర్వాత అద్భుతంగా రాణించారు. నీలాక్షి డిసిల్వా (56), హర్షిత్ సమర విక్రమ (53) హాఫ్ సెంచరీలతో జట్టును ముందుండి నడిపించారు. చివర్లో సంజీవని, కుమారి కీలక భాగస్వామ్యం నెలకొల్పి శ్రీలంకకు విజయాన్ని అందించారు. భారత స్పిన్నర్ స్నేహ్ రాణా 45 పరుగులకు 3 వికెట్లు పడగొట్టి మరోసారి రాణించింది.

అంతకముందు మొదట బ్యాటింగ్ చేసిన టీమిండియా 50 ఓవర్లలో 9 వికెట్ల నష్టానికి 275 పరుగులు చేసింది. వికెట్ కీపర్-బ్యాటర్ రిచా ఘోష్ 48 బంతుల్లో 5 బౌండరీలు మరియు మూడు సిక్సర్లతో 58 పరుగులు చేసి భారీ స్కోర్ చేయడంలో కీలక పాత్ర పోషించింది. హర్మన్‌ప్రీత్ కౌర్ (30), ప్రతీకా రావల్ (35), జెమిమా రోడ్రిగ్స్ (37) కూడా మంచి సహకారం అందించారు. శ్రీలంక బౌలర్లలో సుగంధిక కుమారి, కెప్టెన్ చమరి అథపత్తు చెరో మూడు వికెట్లు పడగొట్టారు.

# రియాన్ పరాగ్ పోరాటం వృథా.. ఒక్క పరుగు తేడాతో కోల్‌కతా విజయం



**హైదరాబాద్ పెన్ పవర్:** ఐపీఎల్ 18 సీజన్‌లో కోల్‌కతా నైట్‌రైడర్స్ ఐదో విజయం సాధించింది. సొంతగడ్డపై రాజస్థాన్ రాయల్స్‌తో జరిగిన ఉత్కంఠ పోరులో ఒక్క పరుగు తేడాతో గెలిచింది. తొలుత కోల్‌కతా 4 వికెట్ల నష్టానికి 206 పరుగులు చేసింది. లక్ష్య ఛేదనలో రాజస్థాన్ 8 వికెట్లు కోల్పోయి 205 పరుగులు చేసింది. రాజస్థాన్ బ్యాటర్లలో కెప్టెన్ రియాన్ పరాగ్ (95బీ 45 బంతుల్లో 6 ఫోర్లు, 8 సిక్స్‌లు) పోరాటం వృథా అయింది. యశస్వి జైస్వాల్ (34బీ 21 బంతుల్లో 5 ఫోర్లు, 1 సిక్స్), హెట్‌మయర్ (29బీ 23 బంతుల్లో) రాణించారు. వైభవ్ సూర్యవంశీ (4), కునాల్ సింగ్ రాథోడ్ (0), ధ్రువ్ జురెల్ (0), వానిందు హసరంగ (0) ఇలా వచ్చి అలా వెళ్లిపోయారు. కోల్‌కతా బౌలర్లలో వరుణ్ చక్రవర్తి 2, మొయిన్ అలీ 2, హర్షిత్ రాణా 2, వైభవ్ అరోరా ఒక వికెట్ పడగొట్టారు.

తొలుత కోల్‌కతా టాస్ గెలిచి బ్యాటింగ్ ఎంచుకోగా.. ఆండ్రీ రస్సెల్ (57లిబీ 25 బంతుల్లో 4 ఫోర్లు, 6 సిక్స్‌లు) మెరుపు ఇన్నింగ్స్ ఆడాడు. అంగ్‌క్రిష్ రఘువంశీ (44బీ 31 5 ఫోర్లు), రెహ్మానుల్లా గుర్బాజ్ (35బీ 25 బంతుల్లో 4 ఫోర్లు, 1 సిక్స్‌లు), అజింక్య రహానె (30బీ 24 బంతుల్లో 1 ఫోర్, 2 సిక్స్‌లు) రాణించారు. చివర్లో రింకు సింగ్ (19లిబీ 6 బంతుల్లో) మెరుపులు మెరిపించాడు. రాజస్థాన్ బౌలర్లలో జోఫ్రా ఆర్చర్, యుధ్వీర్ సింగ్, మహీశ్ తీక్షణ, రియాన్ పరాగ్ ఒక్కో వికెట్ పడగొట్టారు.

# పాక్ లీగ్ వదిలి మన దగ్గరకి: మ్యాక్స్ వెల్ స్ధానంలో ఆసీస్ విధ్వంసకర ఆటగాడు



**హైదరాబాద్ పెన్ పవర్:** ఐపీఎల్ 2025 సీజన్ లో గాయపడిన గ్లెన్ మ్యాక్స్ వెల్ స్థానంలో పంజాబ్ కింగ్స్ రీప్లేస్ మెంట్ ప్రకటించింది. మిగిలిన మ్యాచ్‌లకు మ్యాక్స్ వెల్ స్థానంలో పంజాబ్ కింగ్స్ ఆస్ట్రేలియా ఓపెనర్ మిచెల్ ఓవెన్‌ను ఎంపిక చేసుకుంది. ఈ ప్రకటనను ఇండియన్ ప్రీమియర్ లీగ్ తన %శ% (గతంలో ట్విట్టర్) హ్యాండిల్ ద్వారా అధికారికంగా ధృవీకరించింది. ప్రస్తుతం పాకిస్తాన్ సూపర్ లీగ్‌లో పెషావర్ జల్మీ తరపున ఆడుతున్న ఓవెన్ రూ. 3 కోట్లకు పీబీకేఎస్‌లో చేరనున్నాడు. ఐపీఎల్ లో అవకాశం రావడంతో ఓవెన్ పాకిస్థాన్ సూపర్ లీగ్ వదిలేసుకోనున్నాడు.

" చేతి వేలి గాయం కారణంగా ఐపీఎల్ 2025 మిగిలిన మ్యాచ్‌లకు గ్లెన్ మాక్స్‌వెల్ దూరంగా ఉండటంతో, అతనికి బదులుగా పంజాబ్ కింగ్స్ (%ాదీఖూ%).. ఆల్ రౌండర్ మిచ్ ఓవెన్‌ను ఎంపిక చేసింది" అని %xూూ% అధికారిక ప్రకటనలో తెలిపింది. మిచెల్ ఓవెన్ 2024-25లో బిగ్ బాష్ లీగ్ (బీబీఎల్)లో అత్యధిక పరుగులు చేసిన ఆటగాడిగా నిలిచాడు. హెూబర్ట్ హరికేన్స్ తరపున 200 కంటే ఎక్కువ స్ట్రైక్ రేట్‌తో 452 పరుగులు చేశాడు. బిగ్ బాష్ లీగ్ ఫైనల్లో ఓవెన్ కేవలం 42 బంతుల్లో 108 పరుగులు చేసి విధ్వంసకర ఇన్నింగ్స్ ఆడాడు. అతని ఇన్నింగ్స్ లో 11 సిక్సర్లు, 6 ఫోర్లు ఉన్నాయి. బిగ్ బాష్ చరిత్రలో ఫాస్టెస్ట్ సెంచరీ నమోదు చేసి సంచలనం సృష్టించాడు. ఈ సీజన్ లో మ్యాక్స్ వెల్ దారుణమైన ఆటతో నిరాశరపరిచాడు. రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు తరపున గత సీజన్ లో ఒక్క మెరుపు ఇన్నింగ్స్ కూడా లేకపోగా ప్రతి ఇన్నింగ్స్ లో ఘోరంగా విఫలమయ్యాడు. మెగా ఆక్షన్ లో పంజాబ్ అతన్ని నమ్మి రూ. 4.2 కోట్లకు తీసుకుంటే గుజరాత్ టైటాన్స్ తో జరిగిన తొలి మ్యాచ్ లోనే డకౌటయ్యాడు. ఆడిన తొలి బంతికే సాయి కిషోర్ ఫ్యాన్స్ రివర్స్ స్వీప్ ఆడి ఎల్బీడబ్ల్యూ రూపంలో వికెట్ సమర్పించుకున్నాడు. ఓవరాల్ గా 6 ఇన్నింగ్స్‌లలో కేవలం 48 పరుగులు మాత్రమే చేశాడు. బౌలింగ్ లో 4 వికెట్లు పడగొట్టాడు. ఈ సీజన్ లో పంజాబ్ కింగ్స్ ఆడిన 10 మ్యాచ్ ల్లో 13 పాయింట్లతో ప్రస్తుతం నాలుగో స్థానంలో నిలిచింది.

# దేవర2కు ఆ మార్పులు చేయాల్సిందే

RRR వంటి సంచలన పాన్ ఇండియా మూవీతో ఎన్టీఆర్ వరల్డ్ వైడ్‌గా భారీ పాపులారిటీని దక్కించుకున్నాడు. ఈ మూవీలో ఎన్టీఆర్ నటనకు ముగ్ధులైన హాలీవుడ్ డైరెక్టర్స్ కొందరు తనతో సినిమా చేయడానికి ఆసక్తిగా ఉన్నామని కూడా స్టేట్మెంట్‌లు ఇవ్వడం తెలిసిందే. ఇదిలా ఉంటే ఈ మూవీ తరువాత ఎన్టీఆర్ నటించిన భారీ యాక్షన్ డ్రామా - దేవర - . స్టార్ డైరెక్టర్ కొరటాల శివ తెరకెక్కించారు. రెండు భాగాలుగా తెరపైకి రానున్న ఈ మూవీ ఫస్ట్ పార్ట్ గత ఏడాది సెప్టెంబర్‌లో ప్రేక్షకు ముందుకొచ్చింది. అయితే RRRమ్యాజిక్‌ని మాత్రం రీక్రియేట్ చేయలేకపోయింది. ఒక విధంగా చెప్పాలంటే RRRతో ఎన్టీఆర్ దక్కించుకున్న క్రేజ్‌ని - దేవర- తగ్గించిందని చెప్పక తప్పదు. ఎన్టీఆర్ లాంటి పవర్ హౌస్‌ని - దేవర- లో కొరటాల శి కరెక్ట్‌గా వాడుకోలేదని, ఆడియన్స్‌తో పాటు సగటు సినీ లవర్ కోరుకున్న విధంగా ఎన్టీఆర్‌ని ప్రజెంజ్ చేయడంతో దర్శకుడు కొరటాల ఫెయిల్ అయ్యారని కామెంట్‌లు వినిపించాయి. సినిమాలో పవర్ ఫుల్ క్యారెక్టర్‌లో ఎన్టీఆర్‌ని ప్రజెంట్ చేయకపోవడమే దీనికి ప్రధాన కారణంగా నిలచింది. ఇవన్నీ దృష్టిలో పెట్టుకున్న కొరటాల శివ పార్ట్ 2 విషయంలో ఇలాంటి తప్పులకు ఛాన్స్ ఇవ్వకూడదని గట్టిగా ప్లాన్ చేస్తున్నాడట. క్యాస్టింగ్ విషయంలోనూ జాగ్రత్తలు తీసుకుంటున్న కొరటాల కథని మరింత పవర్‌ఫుల్‌గా మార్చి ఏదీ మిస్సవకుండా తెరపైకి తీసుకురావాలనుకుంటున్నాడట. ఇప్పటికే కథలో భారీ మార్పులు చేసినట్టుగా వార్తలు వినిపిస్తున్నాయి. అంతే కాకుండా ఆ మార్పులకు తగ్గట్టుగానే క్రేజీ ఆర్టిస్ట్‌లని కూడా రంగంలోకి దించబోతున్నట్టుగా తెలుస్తోంది. దేవర పార్ట్ 1కు మరింత పవర్ ఫుల్‌గా పార్ట్ 2ని తెరపైకి తీసుకురానున్న కొరటాల శివ రెండవ భాగాన్ని వచ్చే ఏడాది సెట్స్ పైకి తీసుకెళుతున్నారట ఈ విషయాన్ని హీరో కల్యాణ్ రామ్ ఇటీవల వెల్లడించారు. ఈ మూవీని యువ సుధా ఆర్ట్స్, ఎన్టీఆర్ ఆర్ట్స్ బ్యానర్‌లపై సుధాకర్ మిక్కిలినేని, నందమూరి కల్యాణ్‌రామ్ భారీ స్థాయిలో నిర్మించనున్నారు. ఇందుకు సంబంధించిన ఏర్పాట్లు ప్రస్తుతం జరుగుతున్నాయి. అన్ని పక్కా కుదిరిన తరువాత %-%దేవర పార్ట్ 2%-%కు సంబంధించిన అప్ డేట్‌ని మేకర్స్ అధికారికంగా వెల్లడించే అవకాశం ఉందని తెలిసింది.



పోస్ట్ ప్యాక్ అప్ షాట్‌లో కియారా అద్వానీ మెరుస్తోంది





రెడ్ డ్రెస్‌లో పాలక్ తివారీ లిఫ్ట్ సెల్ఫీ వైరల్ అయ్యింది

On behalf of Printed, Published and owned by GANTYADA APPA RAO, H.NO: 38-4-216, Maharani street, Marripalem, Visakhapatnam, Andhrapradesh-530018, Printed by GANTYADA APPARAO, Printed At SRI SAI GANGA PRINTERS AND PUBLISHERS, H.NO: 38-4-216, Maharani street, Marripalem, Visakhapatnam, Andhrapradesh-530018, And Published at Flat No: F5 C/o M.Ramesh kumar,1st Floor, Prasanthi Appt,Sriram Nagar, Station Road, Bhanugudi, Kakinda, East Godavari -533003, Andhra Pradesh, Editor: G.APPARAO, Mobile : 9059465965, RNI : APTEL/2017/73154, e-mail:penpower9@gmail.com